PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక :156 | విజయవాడ, శుక్రవారం 6 జనవరి 2023 | 8 + 8 పేజీలు వెల : 5. 50

Vol No | Vijayawada, Friday 6 January 2023 | Rs

కుప్పంలో చంద్రబాబు పాదయాత్ర

- భారీగా తరలివచ్చిన కార్యకర్తలు
- ప్రజా సమస్యలు తెలుసుకునే హక్కు లేదా?
- తుగ్లక్ పాలనకు చరమగీతం పాడాలి

లోపలి పేజీలో..

భారీ ఛేదనలో తడబడ్డ భారత్

- రెండో టి20లో శ్రీలంక చేతిలో 16 పరుగుల తేడాతో ఓటమి
- భారత బౌలర్ల రికార్డు నోబాల్స్
- త్రిపాఠి అరంగేట్రం

లోపలి పేజీలో..

కమర్షియల్ రైతు కుంగుబాటు

- తుపాను, కల్తీ విత్తనాలు, తెగుళ్ల దాడి
- పడిపోయిన దిగుబడి
- ఆనక ధరల పతనం
- ఆందోళనలో పత్తి, మిర్చి, పొగాకు సాగుదారులు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

ఈ మారు వాణిజ్య పంటలు సాగు చేసిన రైతాంగం తీవ్ర ఆందోళన ఎదుర్కొంటున్నారు. ఒక వైపు మాండూస్ తుపాను నష్టం మరో వైపు కల్తీ, నకిలీ విత్తనాలు, కల్తీ నారు, అంతుబట్టని తెగుళ్ల, ఆనక పంట చేతికొచ్చే సమయానికి మార్కెట్‌లో ధరల పతనం వెరసి పత్తి, మిరప, పొగాకు రైతులకు కంటిపై కునుకు లేకుండా చేస్తున్నాయి. ఈ ఏడాది భారీ నష్టాలు చవి చూడాల్సి వస్తుందని రైతులు నిరాశతో ఉన్నారు. ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూస్తున్నారు. వాణిజ్య పంటలను నమ్ముకొని అధిక కౌలు చెల్లించి, భారీగా పెట్టుబడులు పెట్టిన కౌలు రైతులు మరింత ఆవేదన చెందుతున్నారు.

పత్తి .. కన్నీరు

రాష్ట్రంలో సాగయ్యే కర్షియల్ క్రాప్స్‌లో పత్తి, మిర్చి, పొగాకు పంటలది అగ్రభాగం. ఈ తడవ నైరుతి రుతుపవనాలు ఆశాజనకంగా ఉండటంతో ఖరీఫ్‌లో మొత్తమ్మీద వర్షాలు ఆశాజనకంగా కురిశాయి. పత్తి సాగు కొత్త రికార్డులు బద్దలు కొట్టింది. సాధారణ సాగు విస్తీర్ణం 15.25 లక్షల ఎకరాలు కాగా 9 శాతం అధికంగా 16.62 లక్షల ఎకరాల్లో సాగైంది. నిరుడు 13.05 లక్షల ఎకరాల్లో పడింది. రాయలసీమలో వేరుశనగకు ప్రత్నామ్నాయంగా రైతులు పత్తి సాగు చేశారు. నిరుడు ధర కొంత ఆశాజనకంగా ఉండటంతో మెట్ట ప్రాంతాల్లో పత్తికి మళ్లారు. కాగా అకాల వర్షాలు, డ్రైస్పెల్స్, డిసెంబర్‌లో వచ్చిన మాండూస్ తుపాన్



వలన పత్తి దెబ్బతింది. నకిలీ, కల్తీ, అనుమతుల్లేని గ్లైయిసెల్ విత్తనాల వలన రైతులు నష్టాల పాలయ్యారు. ఒక్కో చోట రెండు మూడు సార్లు విత్తనాలు వేయాల్సి వచ్చింది. గులాబీ, కాండం తొలుచు తెగుళ్ల పంటను దెబ్బతీశాయి. చివరాఖరుకొచ్చేసరికి దిగుబడి పడిపోయింది. ఎకరానికి మామూలుగా 8-12 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా 2-5 క్వింటాళ్లు రావడం కనాకష్టమవుతోంది. ఇప్పుడే మార్కెట్‌లో ధర పతనమైంది. నిరుడు సీజన్ చివరిలో క్వింటా రూ.9 వేలు పలికింది. ఈ సీజన్‌లోనూ తొలుత అదే ధర కొన్ని రోజులు ఉంది. ప్రస్తుతం 6,500 రావడం గగనమవుతోంది. ప్రభుత్వం ప్రకటించన కనీస మద్దతు ధర 6,380. దిగుబడి తగ్గినప్పటికీ ధర వస్తుందనుకున్న రైతులకు ధరల పతనం కుంగదీస్తోంది. సిసిఐ చాలా జిల్లాల్లో కొనుగోలు కేంద్రాలు తెరవకపోడంతో ప్రైవేటు వ్యాపారులు, దళారీల దోపిడీ ఎక్కువైంది.

మిర్చి.. మంట

అంతుబట్టని తెగుళ్లతో నిరుడు మిర్చి రైతులు అపార నష్టాలు చవి చూడగా తిరిగి ఈ ఏడాది సైతం ఆ పంట నిరుడు కంటే అధిక విస్తీర్ణంలో సాగైంది. నార్మల్ 3.62 లక్షల ఎకరాలు కాగా 5.55 లక్షల ఎకరాల్లో, నార్మల్ కంటే 53 శాతం ఎక్కువ సాగు చేశారు. నిరుడు 4.6 లక్షల ఎకరాల్లో వేశారు. గతేడాది బొబ్బర, తామర, ఎర్రనల్లి, దోమ తెగుళ్ల వ్యాపించి మిర్చి పంట ఊడ్చుకుపోయింది. ఈ తడవ కూడా చాలా చోట్ల తెగుళ్ల విజృంభాయి. తుపాను, వర్షాలు, డ్రైస్పెల్స్, కల్తీనారు రైతులను నష్టపర్చాయి. ఇదే సమయంలో మార్కెట్‌లో ధర రూ.10 వేలకు అటూ ఇటూగా ఉంది.ఇంకా కోతలు పూర్తి కాలేదు. దిగుబడి సగానికి సగం తగ్గుతుందంటున్నారు. మార్కెట్‌కు పంట ముమ్మరంగా వస్తే ఇంకా ధర పతనమయ్యే అవకాశం ఉంది. నిరుడు సీజన్ చివరిలో మిర్చి ధర 20 వేలు తాకింది. ఆ ధర రైతులు పంట అమ్ముకున్నాక వచ్చింది.

పొగాకు... ఘాటు

పొగాకు పంటలను సైతం మాండూస్ తుపాన్ దెబ్బ తీసింది. ఈ ఏడాది 1.77 లక్షల ఎకరాల్లో పొగాకు సాగు చేశారు. అత్యధికంగా ప్రకాశంలో 55 వేల ఎకరాల్లో వేశారు. నెల్లూరులో 13 వేల ఎకరాల్లో వేశారు. ఇంకా తూర్పుగోదావరి, కర్నూలు, కడప, చిత్తూరు, గుంటూరు, పల్నాడు, బాపట్లలో వేశారు. వర్షాలతో సగానికిపైన విస్తీర్ణంలో పోయింది. ఎకరానికి లక్షకుపైన పెట్టుబడి పెట్టిన రైతులు, కౌలు రైతులు నష్టపరిహారం కోసం ఆందోళనలు చేస్తున్నారు.

పునరావాసం తరువాతే ఖాళీ చేయించండి

- ఉత్తరాఖండ్ హైకోర్టు తీర్పు నిలిపివేత
- హల్ద్వానీ బాధితుల కేసులో సుప్రీంకోర్టు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పునరావాసం కల్పించే వరకూ ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో నివాస ముంటున్న సుమారు 50 వేల మందిని రాత్రికి రాత్రి ఖాళీ చేయించొద్దని సుప్రీంకోర్టు ఆదేశించింది. రైల్వే స్థలాల్లోని నిర్మాణాలను వారం రోజుల్లో తొలగించాలని, ఆ ప్రక్రియ ఈ నెల 10 నుంచి ప్రారంభించాలని ఉత్తరాఖండ్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను గురువారం నిలిపివేసింది. "ఈ కేసు మానవీయ కోణంతో ముడిపడి ఉంది. 1947 తరువాత కొంతమంది ఈ స్థలాన్ని వేలంలో దక్కించుకుని అక్కడ నివాసం ఏర్పరుచుకున్నారు. 60-70 ఏళ్ల నుంచి అక్కడ ఉంటున్నవారిని ఖాళీ చేయించే పద్ధతి ఇది కాదు. ఇలాంటి ఉత్తర్వులను ప్రోత్సహించబోం. వారికి తప్పని సరిగా పునరావాసం కల్పించాలి. భూమిపై ఎలాంటి హక్కులు లేనివారికి కూడా పునరావాసం కల్పించి ఖాళీ చేయించిన సందర్భాలున్నాయి. బాధితులను దృష్టిలో పెట్టుకుని సమస్యను పరిష్కరించాలి" అని ఆదేశించింది.

ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీ బన్‌భూల్ పురలో 29 ఎకరాల రైల్వే భూముల్లో దాదాపు 4,365 ఇళ్లు, మసీదులు, ఆలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 50 వేల మందికిపైగా నివసిస్తున్నారు. ఈ నిర్మాణాలను తొలగించాలని 2013లో దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై విచారణ జరిపిన ఉత్తరాఖండ్ హైకోర్టు రైల్వే భూములను వారం రోజుల్లో ఖాళీ చేయాలని గత నెలలో తీర్పు చెప్పింది. దీంతో అక్కడ నివసిస్తున్నవారు పెద్ద ఎత్తున

మిగతా 7లో

భారాలు ఆపకపోతే మరో విద్యుత్ ఉద్యమం

వి.శ్రీనివాసరావు, బాబురావుల హెచ్చరిక

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

స్మార్ట్, ప్రీపెయిడ్, ట్రూఅప్ ఛార్జీల పేరుతో ప్రజలపై మోపుతున్న వేల కోట్ల భారాన్ని ఆపకపోతే రాష్ట్రంలో మరో విద్యుత్ ఉద్యమం జరుగుతుందని సిపిఎం . రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు , కార్యదర్శి వర్గ సభ్యులు సి.హెచ్ బాబురావు హెచ్చరించారు. గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ భారాలపై వినియోగదారులు ప్రశ్నించాలని కోరారు. ట్రేడ్‌యూనియన్లు, ప్రజా రెగ్యులేటరీ కమిషన్ అనుమతి లేకుండా మీటర్లు కొనుగోలు చేయరాదని, అయినా ఏకపక్షంగా కొనుగోలు చేశారని అన్నారు. దీనిపై కమిషన్ విచారించాలని కోరారు. శ్రీకాకుళం జిల్లాలో పెట్టిన మీటర్లపై ప్రయాస్ ఎనర్జీగ్రూప్ విచారణ చేసిందని, ఆ నివేదికను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. 200 యూనిట్లు వినియోగించే వారికి స్మార్ట్ మీటర్లు పెడతామంటున్నారని, ఒక్కో మీటరు 13 వేల నుండి 14 వేల వరకూ ఖర్చవుతుందని అంటే సుమారు పదివేల కోట్ల రూపాయలు ఒక్కో వినియోగదారునిపై భారం పడుతుందని తెలిపారు. 1.20 కోట్ల మంది వినియోగదారులకు మీటర్లు పెట్టడం విదేశీ కంపెనీలతో జాయింట్ వెంచర్ నిర్వహిస్తున్న అదానీ, అంబానీలకు మాత్రమే ఉపయోగపడుతుందని వివరించారు. దీని వల్ల వినియోగదారులకుగానీ, డిస్కమ్‌లకుగానీ ఎటువంటి ఉపయోగం లేదన్నారు. ప్రజలపై భారాలు వేసి ఆ మొత్తాన్ని వారికి కట్టబెడుతున్నారని విమర్శించారు.

హరిత ఎనర్జీ పేరుతో ఆదానీకి 75 వేల ఎకరాలు

హరిత ఎనర్జీ పేరుతో 75 వేల ఎకరాలను అదానీకి కట్టబెట్టేందుకు ప్రభుత్వం పూనుకుంటోందన్నారు. మోడీ ఆదేశాల మేరకే రాష్ట్రం ఈ చర్యలు తీసుకుంటోందని చెప్పారు. మన్యం, అల్లూరి జిల్లాల్లో గిరిజనులను రోడ్డున పడేసేందుకు రాష్ట్రం సిద్ధమైందని చెప్పారు. దీనిపై

ప్రభుత్వం పునరాలోచన చేయాలని కోరారు. అదానీకి భూములు ఇవ్వొద్దని డిమాండు చేశారు. ఎవరైనా పరిశ్రమలు పెడతామంటే ఇప్పటికే సేకరించిన భూములున్నాయని వాటిని ఇవ్వొచ్చని అన్నారు.

ట్రూఅప్‌తో వేలకోట్ల భారాలు

ట్రూ అప్ ఛార్జీల పేరుతో ఏడాదికి మూడు వేల నుండి ఐదువేల కోట్లు భారం వేస్తున్నారని తెలిపారు. ట్రూఅప్ ఛార్జీలు అనేవి అసమంజసమైనవని, ఆ పేరుతో వేలకోట్లు వసూలు చేయడం సరికాదని తెలిపారు. ఇదే పద్ధతి కొనసాగితే రాష్ట్రంలో తీవ్రమైన పరిస్థితులు ఏర్పడతాయని, దీనిపై వినియోగదారులు తిరుగుబాటు చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇంకా భారాలు మోపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిందని వివరించారు. పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ జరగకపోయినా హిందూజాకు దొడ్డిదారిన రూ.1200 కోట్లు కట్టబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయ సలహా అడుగుతోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో నెల్లూరు జెన్‌కో ప్రాజెక్టును అదానీకి అప్పగించే ప్రయత్నాలను విరమించుకోవాలని డిమాండు చేశారు. 2000 సంవత్సరంలో జరిగిన విద్యుత్ ఉద్యమం తరువాత విద్యుత్ ఛార్జీలు పెంచేందుకు చంద్రబాబు ఇప్పటికీ భయపడుతున్నారని, జగన్ మోహన్‌రెడ్డి 'కొత్త యాత్రికుడు పొద్దు ఎరగడు' అన్నట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

మూడు నెలలకోసారి ట్రూ అప్

విద్యుత్ ఛార్జీలు పెంచబోమని

మిగతా 7లో

సర్పంచ్‌ల పరిధిలోకి సచివాలయాలు

- రాష్ట్ర సర్పంచ్‌ల సంక్షేమ సంఘం డిమాండ్
- అధ్యక్షునిగా చిలకలపూడి పాపారావు ఎన్నిక

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గ్రామసచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థను గ్రామపంచాయతీ సర్పంచ్‌ల పరిధిలోకి తీసుకురావాలని రాష్ట్ర సర్పంచ్‌ల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. అలాగే కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థికసంఘం నిధులను నేరుగా గ్రామపంచాయతీల ఖాతాల్లోకి జమ చేయాలని కోరింది. గురువారం విజయవాడలోని ఎంబివికెలో రాష్ట్ర సర్పంచ్‌ల సంక్షేమ సంఘం విస్తృతస్థాయి సమావేశం జరిగింది. రాష్ట్ర సర్పంచ్‌ల సంక్షేమ సంఘం నాయకులు తురిమెళ్ల కృష్ణమోహన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర సర్పంచ్‌ల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటి ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికలలో చిలకలపూడి పాపారావు రాష్ట్ర అధ్యక్షుడిగా, అల్లు విజయ్‌కుమార్ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా, కోశాధికారిగా వరి శ్రీదేవి, ఉపాధ్యక్షులుగా కె ధర్మరాజు, అల్లాబకష్, అప్పిరెడ్డి, కార్యదర్శులుగా తురిమెళ్ల కృష్ణమోహన్, నరేంద్ర, చినతుక్కయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అఖిల భారత పంచాయతీపరిషత్ కార్యదర్శి జాస్తి వీరాంజనేయులు, రాష్ట్ర అధ్యక్షులు చిలకలపూడి పాపారావులు మాట్లాడారు. ప్రభుత్వాల వైఖరివల్ల సర్పంచ్‌ల పదవులు నామమాత్రంగా మిగిలిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. . పంచాయతీలలో పనిచేసే గ్రీన్‌అంబాసిడర్‌లకు ప్రభుత్వమే వేతనాలను చెల్లిస్తామని హామి ఇచ్చి కేవలం ఆరునెలలు తర్వాత

మిగతా 7లో

మధ్యాహ్న భోజనంలో రాగిమాల్ట్

- ఫిబ్రవరి 1 నుంచి అమలు
- విద్యాశాఖ సమీక్షలో సిఎం జగన్

సమీక్షలో మాట్లాడుతున్న సిఎం జగన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం(జగనన్న గోరుముద్ద)లో విద్యార్థులకు రాగిమాల్ట్ ఇవ్వాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశించారు. పాఠశాల విద్యాశాఖపై క్యాంపు కార్యాలయంలో గురువారం ఆయన సమీక్ష నిర్వహించారు. వారానికి మూడు రోజుల పాటు ప్రతిరోజు ఒక గ్లాసు రాగిమాల్ట్ ఇవ్వాలని చెప్పారు. ఫిబ్రవరి ఒకటవ తేది నుంచి దీనిని అమలు చేయాలని ఆదేశించారు. ఐరన్,కాల్షియం లోపం నివారణకు ఇది ఉపయోగపడుతుందన్నారు. గోరుముద్ద నాణ్యతను నిరంతరం పరిశీలన చేయాలని చెప్పారు. అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీలకు సార్టెక్స్ ఫోర్టిఫైడ్ బియ్యం మాత్రమే సరఫరా చేయాలని ఆదేశించారు. డిఎస్సి-1998 అభ్యర్థులకు పోస్టింగులు త్వరగా ఇవ్వాలన్నారు. పాఠశాలల్లో సబ్జెక్టుల వారీగా టీచర్లు ఉండేలా చూసుకోవాలన్నారు. టీచర్లు ఉంటేనే బోధనలో నాణ్యత పెరుగుతుందని, విద్యార్థుల అభ్యాసం కూడా మెరుగుపడుతుందన్నారు. ఇటీవల 8వ తరగతి విద్యార్థులకు అందించిన ట్యాబుల్లో ఎలాంటి సమస్య ఉన్నా వారం రోజుల్లో మరమ్మత్తు చేయాలని, లేదంటే కొత్త ట్యాబును విద్యార్థికి అందించాలన్నారు. తరగతి గదుల డిజిటలైజేషన్‌లో భాగంగా ఐఎఫ్‌పి ప్యానెల్స్‌ను వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే నాటికి ఏర్పాటు చేసుకోవాలన్నారు. వీటిని ఉపయోగించుకుని ఎలా బోధన చేయాలో టీచర్లకు అవగాహన, శిక్షణ కల్పించాలని చెప్పారు. పిల్లల వద్ద డిక్షనరీలు లేకపోతే ఇవ్వాలని చెప్పారు. వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి విద్యార్థులకు విద్యాకానుక అందాలని, అందుకు తగ్గ ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. నాడు-నేడు కింద బాగుచేసిన పాఠశాలల్లో సౌకర్యాల నిర్వహణపై నిరంతరం పరిశీలన ఉండాలని చెప్పారు. పాఠశాలల నిర్వహణ నిధి(ఎస్ఎంఎఫ్), మరుగుదొడ్ల నిర్వహణ నిధి(టిఎంఎఫ్) నిధులను వినియోగించుకుని ఏ సమస్య వచ్చినా వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఆ శాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, గృహ నిర్మాణ, గ్రామ వార్డు సచివాలయాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్, ఆర్థిక శాఖ కార్యదర్శి ఎన్ గుల్జార్, ఇంటర్ విద్య కమిషనర్ ఎంవి శేషగిరి బాబు,పాఠశాల మౌలిక వసతులు కల్పన కమిషనర్ కాటమనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

విదేశీ యూనివర్శిటీలు అడ్మిషన్ ప్రక్రియ, ఫీజు నిర్ణయించుకోవచ్చు

- యుజిసి ఛైర్మన్ జగదీష్ కుమార్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలో క్యాంపస్‌లు ఏర్పాటుచేసేందుకు ముందుకొచ్చే విదేశీ యూనివర్శిటీలు అడ్మిషన్ ప్రక్రియ, ఫీజును నిర్ణయించుకోవచ్చని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) ఛైర్‌పర్సన్ ఎం.జగదీష్ కుమార్ తెలిపారు. విదేశీ వర్సిటీల ముసాయిదా నిబంధనలను యుజిసి విడుదల చేసిన సందర్భంగా ఆయన మీడియాతో గురువారం మాట్లాడారు. టాప్ 500లో ఉన్న లేదా ఆ దేశంలో మంచి గుర్తింపు పొందిన విదేశీ వర్సిటీలు దరఖాస్తు చేసుకుంటే తొలుత పదేళ్లకు అనుమతిస్తామన్నారు. దేశంలో రెండేళ్లలో క్యాంపస్‌లు ఏర్పాటు చేయాలన్నారు. మాతృ క్యాంపస్‌తో సమానంగా ఇక్కడ విద్యాప్రమాణాలుండేలా చూసుకోవాలని, ఇక్కడి నిధులు అక్కడికి పంపించుకోవచ్చని తెలిపారు. అడ్మిషన్ ప్రక్రియ, ఫీజు నిర్ణయించుకోవచ్చని, అవి పారదర్శకంగా, సహేతుకంగా ఉండాలని అన్నారు. అధ్యాపకులు, సిబ్బందిగా ఏ దేశం వారినైనా నియమించుకోవచ్చని, ఆఫ్‌లైన్‌లోనే తరగతులు నిర్వహించాలని వివరించారు.

రైతులను ఆదుకోకపోతే రాయలసీమ బంద్

- నకిలీ విత్తన కంపెనీలపై చర్యలు తీసుకోవాలి
- ఎకరాకు రూ.60వేలు పరిహారం ఇవ్వాలి
- మహాధర్నాలో వక్తల డిమాండ్

మహాధర్నాలో మాట్లాడుతున్న మధు

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

నకిలీ పత్తివిత్తనాలు, అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోకపోతే రాయలసీమ బంద్ చేపట్టేందుకు రైతులంతా సిద్ధం కావాలని సిపిఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి పి.మధు, తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల బాధిత రైతులతో కలిసి అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో గురువారం కర్నూలు ధర్నా చౌక్‌లో మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ.. గతేడాది కల్తీ విత్తనాల వల్లే నష్టం జరిగిందని శాస్త్రవేత్తలు చెప్పినా రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని విమర్శించారు. నకిలీ విత్తన కంపెనీలపై చర్యలు తీసుకోవాలని, నష్టపోయిన రైతులకు రూ.60 వేలు పరిహారం అందించాలని, రాష్ట్ర ప్రభుత్వమే విత్తనాలు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. శాస్త్రవేత్తలను కూడా కల్తీ విత్తన కంపెనీలు కొనే పరిస్థితి వచ్చిందన్నారు. వ్యవసాయ అధికారులు ఇప్పటికైనా కళ్లు తెరిచి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు జరిగిన అన్యాయం గురించి బిజెపి నాయకులు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. బిజెపి ఆడుతున్న దొంగ నాటకానికి జగన్ వంతపాడుతున్నారన్నారు. అఖిల పక్ష రైతు సంఘాల ఆందోళనలకు తాము పూర్తిగా మద్దతిస్తామన్నారు. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. రాజకీయ పెద్దల ఒత్తిళ్లతో అధికారులు కూడా సరైన నివేదికలు ఇవ్వడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా రైతాంగాన్ని కాపాడాలని, నకిలీ విత్తన కంపెనీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.రామచంద్రయ్య, ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. కార్పొరేట్లకు వేల కోట్ల రాయితీలు ఇస్తున్న ప్రభుత్వాలు రైతులకు సాయం చేయమంటే ఆర్థిక సంక్షోభం వస్తోందని అంటున్నాయన్నారు. రాజకీయాలు పక్కన పెట్టి రైతు సమస్యల కోసం పోరాడాలన్నారు. టిడిపి, కాంగ్రెస్, జనసేన, బిఎస్‌పి, కర్నూలు బార్ అసోసియేషన్ నాయకులు మద్దతు తెలిపారు. ఎపి రైతు సంఘం కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ, తెలుగు రైతు కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు ఆదిశేషారెడ్డి అధ్యక్షత వహించారు. పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు ఇ.పుల్లారెడ్డి, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గురుశేఖర్, తెలుగు రైతు రాష్ట్ర నాయకులు జీవానందరెడ్డి, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎ.రాజశేఖర్, రైతు కూలీ, కౌలు రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

3.98 కోట్ల మంది ఓటర్ల తుది జాబితా విడుదల చేసిన సిఇఓ

- 2.02 కోట్లకు చేరిన మహిళా ఓటర్లు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఓటర్ల తుది జాబితాను ఎలక్షన్ కమిషన్ ప్రకటించింది. సాధారణ, సర్వీసు ఓటర్లు కలిపి రాష్ట్ర వ్యాప్తంగా 3,99,84,868 మంది ఉన్నారు. వీరిలో పురుషులు 1,97,59,489 మంది ఉండగా మహిళలు 2,02,21,455 మంది ఉన్నారు. థర్డ్ జెండర్ ఓట్లు 3924 ఉన్నాయి. ఈ మేరకు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనా గురువారం ప్రకటన విడుదల చేశారు. మొత్తం సాధారణ ఓట్లకు సంబంధించి డ్రాఫ్ట్ రోల్స్‌లో 1,97,15,614 మంది పురుషులుండగా ఫైనల్ రోల్‌లో 1,96,59,489 మంది ఉన్నారు. మహిళలకు సంబంధించి డ్రాఫ్ట్ పబ్లికేషన్లో 2,01,34,621 మంది ఉండగా ఫైనల్ పబ్లికేషన్లో 2,02,21,455 మందికి చేరింది. మొత్తంగా అన్ని ఓట్లు కలిపి డ్రాఫ్ట్ పబ్లికేషన్లో 3,98,54,093 మంది ఓటర్లు ఉన్నారు. ఫైనల్ పబ్లికేషన్లో ఈ సంఖ్య 3,99,84, 868కి చేరింది. సర్వీసు

మిగతా 2లో

ఐద్వా పతాకాన్ని ఆవిష్కరిస్తున్న పి.కె శ్రీమతి

సమానత్వ సంకల్పం

- తిరువనంతపురంలో హోరెత్తుతున్న మహిళా నినాదాలు
- నేటి నుండి ఐద్వా అఖిల భారత మహాసభ
- తరలి వచ్చిన ప్రతినిధులు

లోపలి పేజీలో..

'భూరక్ష' కాదది..భూముల భక్షణ సర్వే

- రైతు సంఘాల ఆందోళన
- విలువలేని పట్టాదారు పాసు పుస్తకం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

భూరక్ష పేరుతో ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వే పూర్తిగా తప్పుల తడకగా ఉందని, ఈ సర్వే భూములను భక్షించే సర్వేలా ఉందని పలువురు రైతు సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. సర్వే జరిపిన ఎక్కువ గ్రామాల్లో ఉన్న భూమి విస్తీర్ణం కంటే తక్కువ చూపిస్తున్నారని, ఇదంతా ఏమైందో చెప్పాలని ప్రశ్నించారు. అభ్యంతరాలు చెప్పుకునే వీల్లేకుండా, నిరంకుశంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. గురువారం సాయంత్రం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వ్యవసాయశాఖ మాజీమంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, రైతు సంఘం నాయకులు వై.కేశవరావు, మర్రాపు సూర్యనారాయణ, రైతు నాయకులు ఎర్నేని నాగేంద్రనాథ్, రంగారావు, ఎ.వి.జి.కృష్ణ, నరేంద్ర, ఉమావరప్రసాదు తదితరులు పాల్గొన్నారు. మొదటిదశలో సర్వే పూర్తయిన 1845 గ్రామాల్లో పూర్తి తప్పుల తడకగా తయారయ్యాయని వారు పేర్కొన్నారు. సర్వే నెంబరు ఆధారంగా ఒక ల్యాండ్ పార్సిల్లో ఉన్న భూమినంతా కలిపి ఒక పాస్‌బుక్ ఇస్తున్నారని, అందులో ఎవరిది ఎంత ఉందో వివరాలు లేవని పేర్కొన్నారు. దీనివల్ల ఏ రైతుకు ఎంత భూమి ఉందో చెప్పడం లేదన్నారు. గతంలో ఉన్న పాసు పుస్తకం కమతం ఆధారంగా ఉండేదని, దాన్ని ఎక్కడైనా తనఖా పెట్టుకుని రుణం కూడా తెచ్చుకునే వీలుండేదని వివరించారు. కొత్తగా ఇచ్చిన పాసు పుస్తకం ప్రకారం భూమి అమ్ముకోవాలన్నా అందులో ఉన్న సభ్యులందరూ సంతకాలు పెట్టాలని, బ్యాంకు తనఖా పెట్టుకున్నా అందరి సంతకాలు కావాల్సి వస్తుందని తెలిపారు. అదే సమయంలో కొత్త పాసు పుస్తకం బ్యాంకులో తనఖా పెట్టుకునేందుకు విలువలేని విధంగా నిబంధన పెట్టారని పేర్కొన్నారు. ఏడాది క్రితం ప్రయోగాత్మకంగా సర్వే మొదలుపెట్టిన గ్రామాల్లోనే ఇప్పటికీ పూర్తవలేదని, అన్ని గ్రామాల్లో మాత్రం వెంట వెంటనే చేసేయాలని ఆదేశాలు జారీచేస్తున్నారని పేర్కొన్నారు. ఎక్కువ గ్రామాల్లో ఉన్న భూమి విస్తీర్ణం కంటే తక్కువ చూపిస్తున్నారని, ఇదంతా ఏమైందో చెప్పాలని ప్రశ్నించారు. అభ్యంతరాలు చెప్పుకునేందుకు వీలులేని విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. సిసిఎల్‌ఏను సంప్రదిస్తే తప్పులు సరిచేసేందుకు ఎడిట్ ఆప్షన్ ఇస్తామన్నారని, కానీ ఇంతవరకు అటువంటిదేమీ లేదని తెలిపారు. పైగా నిబంధనల్లో ఒకసారి పాసు పుస్తకం ముద్రిస్తే కోర్టు ఆదేశాల మేరకే సవరించాల్సి ఉంటుందని పేర్కొన్నారని మండిపడ్డారు. కొన్ని గ్రామాల్లో రైతులకు పదుల ఎకరాలు తప్పు వచ్చిందని, దాన్ని ఇప్పుడు కోర్టుకు వెళ్లి సవరించుకోవాల్సి ఉందని, అది ఎప్పటికి పూర్తవుతుందో కూడా తెలియదని విమర్శించారు. ఇదే పద్ధతి కొనసాగితే రైతులు ఆత్మహత్యలు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఎస్‌ఓపి ఖచ్చితంగా అమలయ్యేలా చూడాలన్నారు. కృష్ణాజిల్లా రంగన్నగూడెంలో 1615 ఎకరాలు సర్వే చేస్తే 1400 ఎకరాల్లో తప్పులు వచ్చాయని పేర్కొన్నారు. వాటిని సరిచేసే వరకూ సర్వే రాళ్లు వేయనివ్వబోమని వివరించారు.

ఆర్‌టిసిలోని యుటిఎస్ సిస్టమ్‌కు సి-డాక్ ప్రశంసలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రజలకు సులభమైన పద్ధతిలో నగదురహిత సేవలు అందించేందుకు ఎపిఎస్ ఆర్‌టిసి ప్రవేశపెట్టిన యునిఫైడ్ టికెటింగ్ సొల్యూషన్(యుటిఎస్)ను కేంద్రప్రభుత్వంకు చెందిన సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్(సి-డాక్) ప్రశంసించింది. సిడాక్ ప్రతినిధి బృందం ఆర్‌టిసి కేంద్రకార్యాలయంలోని యుటిఎస్ సిస్టమ్‌తోపాటు ఆర్‌టిసిలోని అన్ని ఐటిసేవలను పరిశీలించింది. ఆర్‌టిసిలో అమలవుతున్న సాంకేతిక అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్‌టిసికి సంబంధించి 8000 బస్సులలో యుటిఎస్ సిస్టమ్ అమలవుతోందని ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావు వివరించారు. టికెట్ రిజర్వేషన్ బుకింగ్‌తోపాటు బస్సుల ట్రాకింగ్, కార్గో, పార్శిల్‌బుక్ చేసుకోవడంలాంటి సేవలను అందిస్తున్నామని అన్నారు. అలాగే నగదు రహిత, పేపర్ రహిత టికెట్‌ల కోసం యూపిఐ, డెబిట్‌కార్డు, క్రెడిట్‌కార్డు, వాలెట్‌ల ద్వారా టికెట్‌లను పొందవచ్చన్నారు. క్యూఆర్ కోడ్‌తో కూడా టికెట్‌లను తీసుకునేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఆర్‌టిసిలో విద్యుత్ బస్‌లను పెద్ద సంఖ్యలో ప్రవేశపెడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరక్టర్లు ఎ కోటేశ్వరరావు, కెఎస్ బ్రహ్మానందరెడ్డి, పి కృష్ణమోహన్, చీఫ్ ఇంజనీర్ వాసా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

పోలీసు కుటుంబాలకు మ్యాన్‌కైండ్ ఫార్మా చేయూత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో విధినిర్వహణలో వుంటూ కోవిడ్‌బారిన పడి మరణించిన పోలీసుల కుటుంబాలకు ప్రముఖ ఫార్మా కంపెనీ మ్యాన్‌కైండ్ ఆర్థికసాయం అందించింది. గురువారం మంగళగిరిలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో రాష్ట్ర డిజిపి కెవి రాజేంద్రనాథ్‌రెడ్డి చేతుల మీదుగా ఒక్కొక్క కుటుంబానికి రూ.3 లక్షల చొప్పున 21 మందికి చెక్కులు అందజేశారు. పోలీసు కుటుంబాలకు మానవత్వంతో సాయాన్ని అందించిన మ్యాన్‌కైండ్ ఫార్మా అధినేత రాజీవ్ జునేజాను ఈ సందర్భంగా రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. కోవిడ్ మొదటి వేవ్‌లో మరణించిన 216 మందికి రూ.5.79 కోట్లను మ్యాన్‌కైండ్ ఫార్మా సాయాన్ని అందించిందని, ఇప్పుడు మరో 21 మందికి రూ.63 లక్షలను అందజేస్తోందని డిజిపి తెలిపారు. ఇప్పటిదాకా మొత్తం రూ.6.42 కోట్లను సాయంగా అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐజి పోలీసు వెల్ఫేర్ కాళిదాసు రంగారావు, మ్యాన్‌కైండ్ ఫార్మా జోనల్‌మేనేజర్ మునికృష్ణ, సీనియర్ ఏరియా మేనేజర్ గఫూర్‌బేగ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన విద్యావిధానం అమలులో ఎపినే ముందు

- విద్యాశాఖ మంత్రి బొత్స

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నూతన జాతీయ విద్యావిధానం(ఎన్ఇపి) అమలు చేయడంలో దేశంలోనే రాష్ట్రమే ముందు ఉందని విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్‌తో(ఎన్ఎస్ఇ)తో విద్యాశాఖ అవగాహన ఒప్పందాన్ని గురువారం విజయవాడలో ఓ ప్రైవేట్ హోటల్‌లో కుదుర్చుకుంది. లైఫ్ స్కిల్స్, స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులకు సంబంధించిన పాఠ్యపుస్తకాలను మంత్రి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థులందరూ ప్రభుత్వ విధానాలను, సంస్కరణలను వినియోగించుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. ఉన్నత విద్య ముఖ్యకార్యదర్శి జె శ్యామల రావు ప్రతి విద్యార్థి చదువు పూర్తికాగానే ఉద్యోగం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రణాళికలు అమలు చేస్తోందన్నారు. అందుకు అనుగుణంగా కరిక్యులమ్‌లో 30శాతం స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులను ప్రవేశపెట్టామన్నారు. ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కె హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ యువ ఆంధ్రప్రదేశ్‌లో యువతకు పెద్ద పీట వేయాలనే నినాదంతో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అతి తక్కువ సమయంలో 2లక్షల మందికి ఇంటర్న్‌షిప్ సాధించడం గర్వకారణమని తెలిపారు. కళాశాల విద్య కమిషనర్ పోలా భాస్కర్ మాట్లాడుతూ ఎన్ఇపి ప్రకారం కొత్తగా 17 రకాల స్కిల్ డెవలప్‌మెంట్, లైఫ్ స్కిల్స్ అంశాలను పాఠ్యపుస్తకాలుగా ముద్రించామన్నారు.

చిత్తూరు ఎస్పి, పలమనేరు డిఎస్పిలపై చర్యలు తీసుకోవాలి

- డిజిపికి చంద్రబాబు లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కుప్పంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన చిత్తూరు జిల్లా ఎస్పి, పలమనేరు డిఎస్పిలపై చర్యలు తీసుకోవాలని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు కోరారు. ఈ మేరకు డిజిపికి గురువారం లేఖ రాశారు. తన నియోజకవర్గం కుప్పం ప్రజల కష్టసుఖాలు తెలుసుకునేందుకు మూడు రోజులు పర్యటన కోసం సంబంధిత అధికారులకు ముందుగానే సమాచారం ఇచ్చామని పేర్కొన్నారు. జివో 1 ప్రకారం అనుమతులు నిరాకరిస్తున్నట్లు పలమనేరు డిఎస్పి తనకు సమచారం ఇచ్చారని తెలిపారు. ప్రత్యామ్నాయ ప్రదేశం చూపడంలో విఫలమయ్యారని విమర్శించారు. చిత్తూరు ఎస్పి, పలమనేరు డిఎస్పి ఆదేశాలతో తన ప్రచార రథాన్ని, మైక్ సిస్టం ఉన్న మరో వాహనాన్ని అక్రమంగా తీసుకెళ్లి గుడుపల్లి పోలీస్ స్టేషన్‌లో ఉంచారని తెలిపారు. గ్రామాల్లో సభలు నిర్వహించుకుంటామన్న విన్నపాన్ని తోసిపుచ్చారని పేర్కొన్నారు. డిఎస్పి సభలకు అనుమతులు ఇవ్వకపోగా తన పిఎకు నోటీసులు జారీ చేశారని పేర్కొన్నారు. మార్గం మధ్యలో తనను అడ్డుకున్నారని, మూడు గంటలపాటు నడ్డిరోడ్డుపై నిలబెట్టారని పేర్కొన్నారు. డిఎస్పి వ్యవహారశైలి తన ప్రాథమిక హక్కులకు భంగం కలిగించేలా ఉందన్నారు. తమ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించారని తెలిపారు. తమ విధులు సరిగా నిర్వర్తించని చిత్తూరు ఎస్పిపై చట్టవ్యతిరేకంగా అనేక తప్పులకు పాల్పడ్డ పలమనేరు డిఎస్పిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కుప్పం ప్రజలతో సమావేశమయ్యేందుకు తగిన అనుమతులు ఇచ్చేలా జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని ఆదేశించాలని తెలిపారు.

పోలీసుల వలయంలో టిడిపి కార్యాలయం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రధాన ప్రతిపక్ష పార్టీ టిడిపి కార్యాలయం గురువారం పోలీసుల వలయంలో ఉంది. పార్టీ కార్యాలయం వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలీసులు భారీ స్థాయిలో మోహరించారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటనలో బుధవారం ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పోలీసులు భారీగా మోహరించారు. గుంటూరు జిల్లా ఆత్మకూరు జాతీయ రహదారి పక్కన పార్టీ కార్యాలయం వైపు పోలీసులు ఎలాంటి వాహనాలను, ఏవరినీ అనుమతించలేదు. కార్యాలయానికి రెండువైపులా బారికేడ్లు, వాహనాలను అడ్డుగా పెట్టారు. జాతీయ రహదారి, సర్వీసు రోడ్డు మధ్య ముళ్లకంచె వేసి పోలీసులు పహరా కాశారు.

నందిగామలో వైసిపి భారీ ర్యాలీ

ప్రజాశక్తి - నందిగామ, అమరావతి బ్యూరో

రహదారులపై రోడ్డుషోలు, ర్యాలీలు నిర్వహించవద్దని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జిఒ నంబర్ ఒకటిని వైసిపి నాయకులు విస్మరించారు. కృష్ణా జిల్లా నందిగామ పట్టణంలో గురువారం భారీ ప్రదర్శన నిర్వహించారు. నందిగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా మహమ్మద్ మస్తాన్ ప్రమాణ స్వీకారం సందర్భంగా నందిగామలోని వైసిపి కార్యాలయం నుంచి ఎన్‌టిఆర్ రోడ్డు, ప్రభుత్వాస్పత్రి రోడ్డు, మెయిన్ బజార్, 65వ నెంబరు జాతీయ రహదారి మీదుగా వ్యవసాయ మార్కెట్ యార్డు వరకు ప్రదర్శన చేశారు. బాణా సంచా కాలుస్తూ నానా హంగామా సృష్టించారు. వైసిపి నేతలు ఇంత చేస్తున్నా పోలీసులు అడ్డుకోకుండా ప్రేక్షకపాత్ర వహించారు. జిఒ నంబర్ ఒకటి ప్రతిపక్షాలకే వర్తిస్తాయా? వైసిపి నాయకులు వర్తించవా అని టిడిపి నాయకులు ప్రశ్నించారు.

అధికార పక్షానికి జిఒ 1 వర్తించదా ? : టిడిపి

రాష్ట్రప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జిఒ వర్తించేది ప్రతిపక్షాలకేనా అని టిడిపి ఎమ్మెల్సీ పి అశోక్ బాబు, మాజీ ఎమ్మెల్సీ ఎఎస్ రామకృష్ణ విమర్శించారు. టిడిపి సభలు సమావేశాలు రోడ్లపై పెట్టకూడదనే ప్రభుత్వం వైసిపి నేతల సభలు, సమావేశాలు, ర్యాలీలు ఎక్కడ జరుగుతున్నాయో చెప్పాలని ప్రశ్నించారు. టిడిపి కార్యాలయంలో గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. నందిగామ ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ గురువారం ర్యాలీ ఎక్కడ చేశారో డిజిపి చెప్పాలని ప్రశ్నించారు. ప్రైవేట్ రోడ్లపై తిరిగాడా? అతని ర్యాలీ, ఊరేగింపును ఎలా జరగనిచ్చారని నిలదీశారు. డిజిపి వైసిపికి బానిసలా కాకుండా ఐపిఎస్‌లా ప్రవర్తిస్తే మంచిదన్నారు.

జిఒ1 వైసిపికి వర్తిస్తుందని సజ్జల అంటున్నాడని, వైసిపి ఎమ్మెల్సీ విచ్చలవిడిగా రోడ్లపై ఎలా తిరిగాడో ఆయనే చెప్పాలని ప్రశ్నించారు. 40 లక్షల మంది టిడిపి కార్యకర్తలు రోడ్లపైకి వస్తే ఈ పోలీసులు ఏం చేస్తారని ప్రశ్నించారు. చట్టాన్ని గౌరవించినంత కాలమే తాము పోలీసుల్ని గౌరవిస్తామన్నారు. కుప్పంలో చంద్రబాబు పర్యటిస్తుంటే రాష్ట్రంలో మిగిలిన చోట్ల టిడిపి నేతల్ని ఎందుకు గృహ నిర్బంధాలు చేశారని ప్రశ్నించారు. ఏ అధికారంతో పోలీసులు తమ పార్టీ కేంద్ర కార్యాలయం ముందు ముళ్లతీగలు వేసి, బారికేడ్లు, వాహనాలు అడ్డుపెట్టారని ప్రశ్నించారు. చట్టాన్ని గౌరవించినంతకాలమే తాము పోలీసుల్ని గౌరవిస్తామని, ఇలాంటి చర్యలతో తనపని అయిపోయిందని జగనే ఒప్పుకున్నాడని విమర్శించారు.

ఆరోగ్యవంతమైన సమాజానికి కృషి

- బాలాజీ మెడికల్ కాలేజీ, ఆస్పత్రి రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ప్రారంభోత్సవంలో గవర్నర్

ప్రజాశక్తి - రేణిగుంట (తిరుపతి)

'మానవసేవే మాధవసేవ' అన్న స్ఫూర్తితో వైద్య విద్యార్థులు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు. తిరుపతిలో శ్రీ బాలాజీ మెడికల్ కాలేజీ, ఆస్పత్రి అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ప్రారంభోత్సవం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గురువారం ఉదయం రేణిగుంట విమానాశ్రయం వద్ద శిలాఫలకాన్ని ప్రారంభించి, ప్రసంగించారు. ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలను అందించడానికి, ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి కంచి కామకోటి ట్రస్టు, సాయిరాం ఫౌండేషన్, విజ్ఞాన భారతి ఛారిటబుల్ ట్రస్టు సంయుక్తంగా కలిసి వచ్చినందుకు అభినందనలు తెలిపారు. మంత్రి ఆర్‌కె రోజా మాట్లాడుతూ.. తాను డాక్టర్ కావాలని తిరుపతి పద్మావతి కళాశాలలో బైపిసి తీసుకున్నానని, కానీ యాక్టర్ అయ్యి, పొలిటీషియన్‌గా మారానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి కె.నారాయణస్వామి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి రజని, ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, కలెక్టర్ వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

కేంద్ర ప్రకటనలకు బెదరం

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖ ఉక్కు కర్మాగారాన్ని అమ్మేస్తామని కేంద్రం పదేపదే ప్రకటించడం దారుణమని, అలాంటి ప్రకటనలకు బెదిరేది లేదని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ స్పష్టం చేసింది. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు గురువారానికి 693వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో స్టీల్ టిపిపి, ఆర్ఇడి, పిఇఎం, స్టోర్స్, ఎస్ఇడి విభాగాలకు చెందిన ఉద్యోగులు కూర్చున్నారు. వారినుద్దేశించి పోరాట కమిటీ నాయకులు కెఎస్ఎన్ రావు, జె రామకృష్ణ, యు రామస్వామి, జి బోసుబాబు, గుమ్మడి నరేంద్ర, డి శ్రీనివాస్ మాట్లాడారు. వంద శాతం విశాఖ ఉక్కు కర్మాగారం అమ్మకపు ప్రతిపాదనను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని ప్రజలు, కార్మికులు, ఉక్కు నిర్వాసితులు గట్టి పట్టుదలతో ఉన్నారన్నారు. కార్మికవర్గం హక్కులను, కర్మాగారాన్ని నాశనం చేసే కుట్రలను పోరాటాల ద్వారా ఎదుర్కొంటామని తెలిపారు. ఈ నెల 30న తలపెట్టిన ఉక్కు ప్రజా గర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు బిఎం నాయుడు, కె అవతారం, బి మహేష్, మంత్రి గోపి, కె జగ్గారావు, ఎ ఆంజనేయులు, బివి సత్యనారాయణ, సన్యాసిరావు పాల్గొన్నారు.

దారి మళ్లించిన పంచాయతీ నిధులు చెల్లించాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించిన రు.8,660 కోట్లు పంచాయితీ నిధులు వెంటనే పంచాయితీలకు తిరిగి ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండు చేశారు. రాష్ట్రంలోని సర్పంచులు, ఎంపిటిసిలకు రు.15,000 గౌరవ వేతనం ఇవ్వాలని, విద్యుత్ బిల్లులు సర్పంచుల చేత కట్టించడం కాకుండా గతంలో లాగే రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించేలా ప్రభుత్వాన్ని డిమాండు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ సర్పంచ్‌ల సంఘం, ఆంధ్రప్రదేశ్ పంచాయితీ ఛాంబర్ ప్రతినిధులు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావును కలిసి వినతిపత్రం అందజేశారు. కలిసిన వారిలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై.వి.బి.రాజేంద్రప్రసాద్, బిర్రు ప్రతాపరెడ్డి, ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రమేష్, ఆఫీస్ బేరర్లు రావిళ్ల సుధాకర్, వేల్పుల జయపాల్, ఎం.సన్యాసినాయుడు, గల్లా తిమ్మతి, కాగిత గోపాల్‌రావ్, ముప్పనేని రవి ప్రసాద్ ఉన్నారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

వాల్తేరు డివిజన్ నందు క్యాటరింగ్ యూనిట్ కొరకు ఇ-వేలం

నెం. WCF/1/Catg/GMU/WAT/23, తేదీ: 03.01.2023

వరుస నెం.	ఇ-టెండరు ప్రకటన & తేదీ	వివరణ
1	ET-SRDCM-CATG-DVD-1-2022, Dt. 29.12.2022	**దువ్వాడ** రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం నెం. 1 వద్ద జనరల్ మైనరు యూనిట్/పేరు CS-1 క్యాటరింగ్ సర్వీసులు ఏర్పాటు
2	ET-SRDCM-CATG-DVD-2-2022, Dt. 29.12.2022	**దువ్వాడ** రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం నెం. 4 వద్ద జనరల్ మైనరు యూనిట్ **(మహిళలు)**/పేరు CS-2 క్యాటరింగ్ సర్వీసులు ఏర్పాటు
3	ET-SRDCM-CATG-SCM-CS-3-2022, Dt. 29.12.2022	**సింహాచలం** రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం నెం. 2 వద్ద జనరల్ మైనరు యూనిట్ **(మహిళలు)**/పేరు CS-3 క్యాటరింగ్ సర్వీసులు ఏర్పాటు
4	ET-SRDCM-CATG-RGDA-4-2022	**రాయగడ** రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం నెం. 2/3 వద్ద మిల్క్ స్టాల్ యూనిట్/పేరు M-1 క్యాటరింగ్ సర్వీసులు ఏర్పాటు

టెండరు విలువ (ఒక సంవత్సరం కొరకు): ₹ **10,40,888/-** (వ.నెం. 1 కొరకు), ₹ **2,30,200/-** (వ.నెం. 2 కొరకు), ₹ **4,38,888/-** (వ.నెం. 3 కొరకు) మరియు ₹ **2,73,750/-** (వ.నెం. 4 కొరకు), **బయానా:** ₹ **52,100/-** (వ.నెం. 1 కొరకు), ₹ **11,600/-** (వ.నెం. 2 కొరకు), ₹ **22,000/-** (వ.నెం. 3 కొరకు) మరియు ₹ **14,000/-** (వ.నెం. 4 కొరకు). **టెండరు కాలం:** 5 సంవత్సరాలు (అన్ని టెండర్లు కొరకు), **టెండరు తెరచు తేదీ మరియు సమయం: 23.01.2023**న **1100** గంటలకు (అన్ని టెండర్లు కొరకు),
సూచన: పూర్తి సమాచారం లభించు వెబ్‌సైట్: **https://www.ireps.gov.in**

PR-878/N/22-23 — సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్/వాల్తేరు

సదస్సులో మాట్లాడుతున్న వి. శ్రీనివాసరావు

గొర్రెలు, మేకల పెంపకందారుల సంక్షేమానికి రూ.10 వేల కోట్లు కేటాయించాలి

రాష్ట్ర సదస్సులో డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గొర్రెలు, మేకల పెంపకందారుల సంక్షేమానికి ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.10 వేల కోట్లు కేటాయించాలని రాష్ట్ర సదస్సులో పలువురు డిమాండ్ చేశారు. గురువారం విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం అధ్యక్షులు గంటా శ్రీరామ్ అధ్యక్షతన రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపకులు, ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధానకార్యదర్శి కిలారి పెద్దబ్బాయి తదితరులు ప్రసంగించారు. గ్రామీణ ప్రాంతాల్లోని బీడు భూములన్నీ కబ్జాలకు గురవడంతో జీవాల మేతకు, నీటికి పెంపకందార్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సకాలంలో వ్యాక్సినేషన్ ప్రక్రియను చేపట్టకపోవడంతో జీవాలు మరణించడం, వాటికి బీమా కూడా అందించకపోవడంతో పెంపకందారులు నష్టపోతున్నారని తెలిపారు.

ఈ నేపథ్యంలో గొర్రెల మేకల పెంపకందారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.10 వేల కోట్లు కేటాయించి ఆదుకోవాలని కోరారు. తెలంగాణా తరహాలో ఒక్కొక్క గొర్రెల కాపరికి 70 శాతం సబ్సిడీతో రూ.5 లక్షలతో గొర్రెల యూనిట్‌ను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఏడాదికి నాలుగు పర్యాయాలు నట్టల నివారణ మందులు ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. 50 ఏళ్లు నిండిన ప్రతి పెంపకందారునికి పింఛన్‌ను మంజూరు చేయాలని అన్నారు. అలాగే 20 ఎకరాలను మేకలు, గొర్రెల మేపుకోసం కొనుగోలు చేసి కేటాయించాలని డిమాండ్ చేశారు. అటవీ భూములను మేపు కోసం కేటాయించాలన్నారు. పెంపకందారులు ప్రమాదవశాత్తు మృతిచెందితే రూ.5 లక్షల ఎక్స్‌గ్రేసియాను, జీవక్రాంతి, ఆర్‌కెవివై, బేడ్వాలక్ భీమా యోజన, నాబార్డు సబ్సిడీ పథకాలను అందించాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో గొర్రెల మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర నాయకులు ఎంవి కష్ణారావు, పివి అంజనేయులు, తోట తిరుపతిరావు, పి గోవిందు, జి రామకష్ణ, వత్తి దారులు సమన్వయకర్త భాస్కరయ్య, నాయకులు పినిబోయిన అప్పారావు యాదవ్, పి సాంబమూర్తి, జి దేముడు నాయుడు పాల్గొన్నారు.

3.98 కోట్ల మంది ఓటర్ల తుది జాబితా విడుదల చేసిన సిఇఓ

మొదటి పేజీ తరువాయి

ఓటర్లు 65,811 మంది పురుషులు, 2351 మంది పురుషులు ఉన్నారు. సర్వీసు ఓటర్ల పెరుగుదలలో పెద్దగా మార్పులేకపోయినప్పటికీ సాధారణ ఓటర్లలో మాత్రం అనూహ్య పెరుగుదల కనిపించింది. పురుషుల ఓట్లతో పోలిస్తే మహిళల ఓట్లు 5,61,966 అదనంగా ఉన్నాయి. 2019 ఎన్నికల్లో 3,94,05,967 మంది ఓటర్లుఉన్నారు. 2020 సవరణలో ఈ సంఖ్య 40002782కు, 2021 నాటికి 40508222కు 2023 నాటికి 3,98,54,093కు చేరుకుంది. తుది ప్రకటనలో పలు ఆసక్తి కర అంశాలను ఎన్నికల కమిషన్ ప్రస్తావించింది. 18 నుండి 19 సంవత్సరాల మధ్య వయస్సున్న ఓటర్లు 3,03,225 మంది చేరారు. కొత్త లిస్టులు మొత్తంగా 5,97,701 అదనంగా చేర్పులు వచ్చాయని పేర్కొన్నారు. అయితే 4,66,973 మంది ఓటర్లను వేర్వేరు కారణాలతో తొలగించారు. వీరిలో 3,71,636 మంద చనిపోగా, 80,420 మంది వేరే ప్రాంతానికి వెళ్లిపోయారు. 14,917 ఓట్లు రెండుచోట్ల ఉన్నట్లు గుర్తించి తొలగించారు. జనాభా రేషియో ప్రకారం 721 మంది ఉండగా, స్త్రీ, పురుష నిష్పత్తిలో 1027 మంది ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 45,951 పోలింగు స్టేషన్లు ఉన్నట్లు ప్రకటించారు.

జిల్లాల వారీగా ఓటర్ల వివరాలు

		పురుషులు	మహిళలు	థర్డ్ జెండర్	మొత్తం
1	2	3	4	5	6
1	శ్రీకాకుళం	925185	916793	202	1842180
2	విజయనగరం	752941	764546	102	1517589
3	పార్వతీపురం,మన్యం	381176	395477	63	776716
4	అల్లూరి సీతారామరాజు	353324	375728	33	729085
5	విశాఖపట్నం	951563	948023	125	1899711
6	అనకాపల్లి	632576	655840	62	1288478
7	కాకినాడ	791290	808177	240	1599707
8	కోనసీమ	740572	744691	25	1485288
9	తూర్పుగోదావరి	761678	791180	114	1552972
10	పశ్చిమ గోదావరి	708254	734989	101	1443344
11	ఏలూరు	779500	807139	113	1586752
12	కృష్ణా	712443	749716	87	1462246
13	ఎన్‌టిఆర్	801127	830991	155	1632273
14	గుంటూరు	828632	882220	230	1711082
15	బాపట్ల	613948	638405	79	1252432
16	పల్నాడు	829117	858501	213	1687831
17	ప్రకాశం	898692	894854	120	1793666
18	నెల్లూరు	939844	973830	246	1913920
19	కర్నూలు	967249	974690	294	1942233
20	నంద్యాల	669877	683762	284	1353923
21	అనంతపురం	969915	971138	224	1941277
22	సత్యసాయి	675290	669330	63	1344683
23	వైఎస్‌ఆర్ కడప	784837	806609	254	1591700
24	అన్నమయ్య	672980	686935	141	1360056
25	చిత్తూరు	769272	777873	113	1547258
26	తిరుపతి	848207	880018	241	1728466
మొత్తం		19759489	20221455	3924	39984868

రాష్ట్రంలో ఎమర్జెన్సీ తలపిస్తోంది : లోకేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో దుస్థితి ఎమర్జెన్సీని తలపిస్తోందని టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన నియంత పాలనకు చరమగీతం పాడేందుకు జనం సిద్ధంగా ఉన్నారని గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఎన్నుకున్న ప్రజలంటే భయం, ప్రశ్నించే ప్రతిపక్షం అంటే వణుకు అని పేర్కొన్నారు. సైకో పాలన పోవాలని ఉద్యమిస్తున్న టిడిపికి ప్రజామద్దతు వెల్లువెత్తుతోందని, చంద్రబాబు సభలు జనసంద్రాన్ని తలపిస్తున్నాయని తెలిపారు. ఈ ప్రభంజనం చూసి ఓర్వలేకపోయారని విమర్శించారు. కోడికత్తి గాటు, బాబాయి గుండెపోటు డ్రామాల అనుభవంతో తొక్కిసలాట స్కెచ్ వేశారని ఆరోపించారు. ఏం నేరం చేశారని కందుకూరు టిడిపి ఇన్‌చార్జ్ ఇంటూరు నాగేశ్వరరావు, టిడిపి నేత రాజేష్‌లను అక్రమ అరెస్టు చేయించారో సమాధానం చెప్పాలని మరో ప్రకటనలో లోకేష్ డిమాండ్ చేశారు. ప్రతిపక్ష పార్టీ నేతలను వేధించడంలో పోలీసులు, ప్రభుత్వం నిమగ్నమయిన్నట్లు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు విమర్శించారు. ఇంటూరి నాగేశ్వరరావును అరెస్టును మరో ప్రకటనలో ఖండించారు.

రేఖా నెం.2045/2022, G1 dt.09.12.2022 ది. — కలక్టరు వారి కార్యాలయం, శ్రీకాకుళం

ఫారం - VI(ఎ)

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 19, సబ్‌రూల్ (1)ననుసరించి)

ప్రాథమిక ప్రకటన

ఈదిగువ నుదహరించిన షెడ్యూలు భూములు ప్రజా ప్రయోజనమునకై అనగా శ్రీకాకుళం జిల్లా, సారవకోట మండలం, నౌతల గ్రామము వద్ద **శ్రీకాకుళం జిల్లా ఉద్దానం ప్రాంత ప్రజలకు త్రాగు నీటి సరఫరా నిమిత్తం పైప్ లైన్ వేయుట కొరకు (వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్) భూసేకరణ గాను** భూమి కావలయునని జిల్లా కలక్టరు, శ్రీకాకుళం వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013వ సంవత్సరము 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలలో న్యాయ పరమైన నష్టపరిహారం పొందేహక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) నిబంధనలననుసరించి ఇందుకు సంబంధించిన యావన్మందికి ఇందుమూలంగా నోటీసు జారీచేయబిడినది.

పైన పేర్కొనిన చట్టంలో సెక్షన్ 12 క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించి ప్రత్యేక ఉపకలెక్టరు, యూనిట్ బి.ఆర్.ఆర్ (వంశధార) ప్రాజక్టు, శ్రీకాకుళం. వారికి, వారి సిబ్బందికి మరియు పరివారలకు ఆ భూముల భూసేకరణకై పై సెక్షన్ క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించుటకు అధికారము ఇవ్వబడినది.

పైచట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేది నుండి కలెక్టరు/ భూసేకరణ అధి వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏవిధమైన అమ్మకం/కొనుగోలు (క్రయవిక్రయములు) లేదా ఏవిధమైన లావేదేవీలు జరుపరాదని తెలియజేయడమైనది.

పై చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి భూసేకరణపై ఏవైనా అభ్యంతరములు/ ఆక్షేపనులు వున్నయెడల సంబంధించిన వ్యక్తి/ వ్యక్తులు ఈప్రకటనలు ప్రచురించబడిన తేది న ుండి 60 (అరువది) దినములలోగా కలెక్టరు/ భూసేకరణ అధికారి వారి ఎదుట అభ్యంతరములు దాఖలు చేసుకొనవచుఅనులావేదేవీలు జరుపరాదని తెలియజేయడమైనది.

షెడ్యూలు

జిల్లా : శ్రీకాకుళం — మండలం: సారవకోట — గ్రామము - నౌతల

క్రమ సంఖ్యా	సర్వే నెం./ సబ్.డి.నెం.	వర్గీకరణ	మొత్తం విస్తీర్ణం ఎకరాలలో	భూసేకరణ కొరకుతీసు కొన్న విస్తీర్ణం ఎకరాలలో	అనుభవదారుని పేరు	సరిహద్దులు ఉత్తరం	దక్షిణ	తూర్పు	పడమర	చెట్లు మరియు ఇతరములు
1	2	2A	3	4	5	6	7	8	9	10
1	44-13బి	పల్లం	0.17	0.02	పల్లి ఆనందరావు తండ్రి సత్యన్నారాయణ	12	45	13C	13C	
2	45-6బి	పల్లం	0.08	0.01	పల్లి ఆనందరావు తండ్రి సత్యన్నారాయణ	44	7B	6C	6A	
3	45-7బి	పల్లం	0.40	0.04	పల్లి అన్నపూర్ణ భర్త ఆనందరావు	6B	9B	7C, 50	7A	
4	45-9బి	పల్లం	0.15	0.02	పల్లి అప్పలస్వామి తండ్రి సిమ్మన్న	7B	50	50	9A	
మొత్తం విస్తీర్ణం				0.09						

సం/- శ్రీకేష్ లత్కర్,
జిల్లా కలక్టరు, శ్రీకాకుళం.

అప్పులబాధతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి-మాచర్ల (పల్నాడు జిల్లా)

అప్పులబాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండాది గ్రామానికి చెందిన రైతు సుంకర వెంకట్రామయ్య (43) తనకున్న రెండు ఎకరాల్లో పత్తి, మిర్చి పంటలు సాగుచేసేవారు. పంటల సాగు నిమిత్తం సుమారు రూ.5 లక్షల వరకు అప్పులు చేశారు. మూడేళ్లుగా అకాల వర్షాల వల్ల పండిన పంటలు చేతికి రాకపోవడంతో తీవ్రంగా నష్టపోయారు. పంటల సాగు నిమిత్తం చేసిన అప్పులు పెరగడంతో ఆందోళనకు గురయ్యారు. రుణ దాతల నుంచి ఒత్తిడి పెరగడంతో అప్పులు తీర్చే మార్గంలేక ఆత్మహత్య చేసుకున్నారు. గమనించిన కుటుంబ సభ్యులు మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గ మధ్యలో చనిపోయారు. మృతుడు వెంకట్రామయ్యకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'సమ్మెద్ శిఖర్జీ'ని పర్యాటక కేంద్రంగా మార్చొద్దు

- జైనుల నిరసనలు

ప్రజాశక్తి -యంత్రాంగం

జార్ఖండ్ రాష్ట్రంలోని సమ్మెద్ శిఖర్జీ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా మార్చొదని డిమాండ్ చేస్తూ పలు జిల్లాల్లో జైనులు నిరసనలు, ర్యాలీలు చేపట్టారు. శ్రీ షీతల్‌నాథ్ జైన్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో జైనులు భారీగా పాల్గొన్నారు. కాకినాడ జిల్లా పిఠాపురంలోని గోల్డ్ మార్కెట్ సెంటర్ వద్ద ఉన్న జైన్ దేవాలయం నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ పి.త్రినాథరావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు జైనులు మాట్లాడుతూ.. జార్ఖండ్‌లోని సమ్మెద్ శిఖర్జీ ప్రాంతాన్ని తాము అత్యంత పవిత్రమైన ప్రాంతంగా భావిస్తామని తెలిపారు. అటువంటి ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా ప్రకటించడం బాధాకరమని అన్నారు. వెంటనే జార్ఖండ్ ప్రభుత్వం స్పందించాలని, పర్యాటక కేంద్రంగా మార్చేందుకు తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. పెద్దాపురంలో ఆర్‌డిఒ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. విజయనగరం జిల్లాలో భారీ ర్యాలీ నిర్వహించి, కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. తక్షణం జార్ఖండ్ ప్రభుత్వం విడుదల చేసిన జిఒను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఎన్‌టిఆర్ జిల్లాలో విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ ఢిల్లీరావుకు వినతి పత్రం అందజేశారు. కృష్ణా జిల్లా గుడివాడలో నిరసన ప్రదర్శన చేశారు.

కుప్పంలో చంద్రబాబు పాదయాత్ర

- భారీగా తరలివచ్చిన కార్యకర్తలు
- ప్రజా సమస్యలు తెలుసుకునే హక్కు లేదా?
- తుగ్లక్ పాలనకు చరమగీతం పాడాలి

ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్ నుంచి పాదయాత్ర చేపట్టిన చంద్రబాబు,తరలివచ్చిన కార్యకర్తలు

ప్రజాశక్తి - గుడిపల్లి (చిత్తూరు జిల్లా)

చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం శాంతిపురంలో బుధవారం జరిగిన లాఠీఛార్జిని నిరసిస్తూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గురువారం పాదయాత్ర చేపట్టారు. ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్ నుంచి ఎంఎం మహల్ వరకు నిరసన పాదయాత్ర జరిగింది. పెద్దసంఖ్యలో కార్యకర్తలు ఆయన వెంట నడిచారు. తుగ్లక్ పాలనకు చరమగీతం పాడాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ఎప్పుడో బ్రిటీష్ పరిపాలనలో ఉన్నటువంటి చట్టాన్ని తీసుకొచ్చి రోడ్డుషోలు, బహిరంగసభలు నిర్వహించకూడదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తన నియోజకవర్గంలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకునే హక్కు ఎమ్మెల్యేగా తనకు లేదా? అని ప్రశ్నించారు. ఎన్ని కుప్పిగంతలు వేసినా కుప్పం నియోజకవర్గంలో వైఎస్‌ఆర్‌సిపి నాయకులు గెలవలేరని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా తాను ఉన్నానని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన నాయకుడిగా ప్రజల మధ్య తిరిగే అర్హత తనకు మాత్రమే ఉందని చెప్పారు. మూడున్నరేళ్ల కాలంలో వైసిపి నాయకులు కుప్పం నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏంటని ప్రశ్నించారు. బటన్లు నొక్కడం తప్ప చేసిన ఘనత ఏంటన్నారు. ఉద్యోగులకు జీతాలివ్వని దుస్థితిలో మన రాష్ట్రం ఉందన్నారు. పింఛన్ వారోత్సవాలు అనే పేరుతో పింఛన్లు పెంచామని నాయకులు ప్రగల్భాలు పలుకుతున్నారని, కేవలం రెండున్నర సంవత్సరాల్లో రూ.750 రూపాయలు మాత్రమే ఇస్తూ అవ్వాతాతలను ఏ మారుస్తున్నారని వివరించారు. ఇకనైనా జగన్మోహన్‌రెడ్డి కుతంత్రాలను గమనించి అప్రమత్తంగా ఉండాలని కుప్పం ప్రజలకు సందేశమిచ్చారు.

ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలి

గుడిపల్లి మండలంలోని యూనిట్, సెక్షన్ ఇన్‌ఛార్జిల సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దిశానిర్దేశం చేశారు. రాబోయే కాలం ఎలక్షన్ కాలమని, జనం మధ్యలో ఉంటూ సమస్యలను ఎప్పటికప్పుడు లేవనెత్తుతూ వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. తుగ్లక్ పాలన పోవాలంటే ప్రతి కార్యకర్త గ్రామాల్లో పనిచేయాలని, ప్రజల మధ్యలో ఉంటూ ప్రజలకు సందేశం ఇవ్వాలని తెలిపారు. నాయకులకు, కార్యకర్తలకు మధ్య ఉన్న వ్యక్తిగత గొడవలను ప్రజల మధ్యలో రుద్దకూడదని, అలాంటి నాయకులు, కార్యకర్తల లిస్టు తన వద్ద ఉందని చెప్పారు. కష్టపడి పనిచేసే వ్యక్తులకు టిడిపిలో ప్రాధాన్యత ఉంటుందని, ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. ఎవరు ఎలా పనిచేస్తున్నారో నిత్యం తనకు సమాచారం అందుతోందని, ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.

అనంతపురం జెన్‌టియులో విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అనంతపురం జెఎన్‌టియులో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నెల్లూరు జిల్లా ఉదయగిరికి చెందిన చాణక్యనందరెడ్డి (19) అనంతపురం జెఎన్‌టియులో ఇసిఇలో ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. గురువారం తెల్లవారుజామున 5.45 గంటల సమయంలో యల్లోరా హాస్టల్ భవనంపై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కళాశాల ప్రిన్సిపల్ ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు హాస్టల్‌కు చేరకుని విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ప్రాంతాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనంతపురం సర్వజన ఆసుపత్రికి తరలించారు. చదువుల్లో బాగా రాణిస్తున్న చాణక్య మొదటి సంవత్సరం బిటెక్ ఫలితాల్లో 9.8 గ్రేడ్‌ను సాధించాడు. చనిపోయే ముందు తన స్నేహితులకు గుడ్‌బై అని మెసేజ్ పెట్టాడు. వ్యక్తిగత కారణాలతో చనిపోతున్నట్టు తల్లిదండ్రుల ఫోన్‌కు సమాచారం పంపించాడు. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపడతామని సిఐ రవిశంకర్‌రెడ్డి తెలిపారు. మృతుడి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

నంద్యాల వైసిపిలో విభేదాలు

పింఛన్ల పంపిణీలో ఆర్ధర్, బైరెడ్డి వర్గాల మధ్య ఘర్షణ

దాడిలో స్పృహ కోల్పోయిన జయరామిరెడ్డిని తీసుకెళ్తున్న పోలీసులు

ప్రజాశక్తి - పగిడ్యాల

నంద్యాల జిల్లా నందికొట్కూరు అధికార పార్టీలో వైసిపిలో వర్గ విభేదాలు బయటపడ్డాయి. పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే ఆర్థర్, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి వర్గీయులు ఘర్షణ పడ్డారు. పగిడ్యాల ఎంపిడిఒ కార్యాలయం ఆవరణలో నూతనంగా మంజూరైన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆర్థర్ గురువారం హాజరయ్యారు. ప్రోటోకాల్ ప్రకారం వేదికపైకి ఆహ్వానించాలని ఎమ్మెల్యే వర్గానికి చెందిన జయరామిరెడ్డి చెప్పడంతో, నీకేమి ప్రోటోకాల్ తెలుసు అని బైరెడ్డి సిద్ధార్థరెడ్డి వర్గానికి చెందిన పుల్యాల నాగిరెడ్డి చెప్పడంతో గొడవ మొదలైంది. ఇరువర్గాల మధ్య వివాదం ముదరడంతో దాడులు చేసుకునేందుకు అవకాశం ఉండడంతో ముచ్చుమర్రి ఎస్ఐ.. ఎమ్మెల్యే వర్గీయులను పోలీసు స్టేషన్‌కు పిలిపించారు. పోలీస్ స్టేషన్లో మాట్లాడి తిరిగి వెళుతున్న జయరామిరెడ్డి, ఉదయ్ కిరణ్‌రెడ్డిపై బైరెడ్డి సిద్ధార్థరెడ్డి వర్గీయులు దాడి చేశారు. ఉదయ్ కిరణ్‌రెడ్డి కారును ధ్వంసం చేశారు. జయరాంరెడ్డికి తీవ్ర గాయాలు కావడంతో పోలీసులు నందికొట్కూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఉదయ్‌కిరణ్ రెడ్డికి స్వల్ప గాయాలయ్యాయి.

అమెజాన్‌లో 18వేల మంది ఉద్యోగులపై వేటు

- ఆర్థిక మాంద్యం భయాలు



వాషింగ్టన్ : ప్రముఖ టెక్ దిగ్గజం అమెజాన్ 18వేల మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఇంతక్రితం నవంబర్‌లోని అంచనాల కంటే 80 శాతం మందికి అదనంగా ఉద్వాసన పలుకుతుందని తెలుస్తోంది. అంతర్జాతీయంగా ఆర్థిక మాంద్యం భయాలకు తోడు నష్టాలను తగ్గించుకోవడంలో భాగంగా ఈ చర్యకు దిగుతున్నామని ఆ కంపెనీ సిఇఒ ఆండీ జాస్సీ బుధవారం ఉద్యోగులకు రాసిన లేఖలో తెలిపారు. ఇప్పటికే చాలా కంపెనీలు వ్యయాలు తగ్గించుకునే చర్యల్లో భాగంగా తొలగింపులను ప్రకటించిన విషయం తెలిసిందే. 'ఉద్యోగుల తొలగింపులు ఉంటాయని గడిచిన నవంబర్‌లోనే ప్రకటించాము. ప్రస్తుతం 18,000 సిబ్బందిని ఇంటికి పంపించాలని ప్రణాళికలు రూపొందించాము. ఈ ఉద్యోగాల తొలగింపు చాలా మందిని ప్రభావితం చేస్తాయని మాకు తెలుసు. కానీ కంపెనీ భవిష్యత్తును దష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది." అని ఆండీ జాస్సీ తెలిపారు. "తొలగింపబడిన వారికి ఆర్థిక ప్యాకేజీ సహా ఆరోగ్య బీమా ప్రయోజనాలు, వేరే కంపెనీలో ఉద్యోగం కోసం కావాల్సిన మద్దతు వంటి ప్యాకేజీలను అందిస్తాము. ఎవరిని తొలగించారనేది జనవరి 18 నుంచి తెలుస్తుంది." అని ఆండీ జాస్సీ పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అమెజాన్‌లో మూడు లక్షల మంది ఉద్యోగులుండగా.. తాజా నిర్ణయాలతో 6 శాతం మంది ఉద్యోగులు రోడ్డున పడనున్నారు. 2022 నవంబర్ లోనే ఉద్యోగుల తొలగింపును ప్రకటించినప్పటికీ కొంత మందికి ఉద్వాసన పలకగా.. పండగ సీజన్ నేపథ్యంలో మరికొంత మంది విషయమై వేచి చూసే దోరణి అవలభించినట్లు తెలిపింది. దీంతో పండగ సీజన్ ముగియడంతో కంపెనీ అవసరాలు తీరడంతో తాజా చర్యకు పాల్పడినట్లయ్యింది. బిజినెస్ సాఫ్ట్‌వేర్ సంస్థ సేల్స్‌ఫోర్స్ సైతం 8,000 మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు బుధవారం ప్రకటించింది. ఇది ఈ కంపెనీ మొత్తం సిబ్బందిలో 10 శాతానికి సమానం. కంపెనీ చరిత్రలో ఇదే అతిపెద్ద తొలగింపు ప్రక్రియ. గూగుల్ మాతృసంస్థలో అల్ఫాబెట్‌లో మొత్తంగా 1.86 లక్షల మంది పని చేస్తుండగా.. ఇటీవల వారిలో 5.35 శాతం మందిని తొలగించింది. ఇదే బాటలో మెటాలో 13 శాతం మంది, ట్విట్టర్‌లో 50 శాతం మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికిన విషయం తెలిసిందే.

2024లో బిఎస్‌ఎన్‌ఎల్ 5జి సేవలు

మంత్రి అశ్వనీ వైష్ణవ్ వెల్లడి

భువనేశ్వర్ : ప్రభుత్వ రంగంలోని బిఎస్‌ఎన్‌ఎల్ వచ్చే ఏడాది 2024లో తన 5జి సేవలను అందుబాటులోకి తేనుందని కేంద్ర టెలికం శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ తెలిపారు. గురువారం ఆయన ఒడిస్సాలో కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో కలిసి ప్రయివేటు టెల్కోల 5జి సేవలను లాంచనంగా ప్రారంభించారు. బిఎస్‌ఎన్‌ఎల్ తన 4జి నెట్‌వర్క్‌ను 5జికి ఆధునీకరించేందుకు ఇప్పటికే టిసిఎస్, సి-డాట్‌తో ఒప్పందానికి సిద్ధమయ్యిందన్నారు. ఈ ఒప్పందం ప్రకారం ఏడాదిలో దేశ వ్యాప్తంగా 5జి సేవలు అందుబాటులోకి రానున్నాయన్నారు.

వృద్ధి 5.5 శాతమే : హెచ్‌ఎస్‌బిసి

ముంబయి : వచ్చే ఆర్థిక సంవత్సరం 2023-24లో భారత వృద్ధి రేటు 5.5 శాతానికి పడిపోనుందని హెచ్‌ఎస్‌బిసి సెక్యూరిటీస్ అండ్ కాపిటల్ మార్కెట్స్ (ఇండియా) చీఫ్ ఎకనమిస్ట్ ప్రంజుల్ భండారి అంచనా వేశారు.

దేశ ఆర్థిక వ్యవస్థ క్రమంగా మందగిస్తుందన్నారు. 2022 మార్చితో ముగిసిన ఏడాదిలో భారత జిడిపి 8.7 శాతం పెరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 6.8 శాతానికి పరిమితం కావొచ్చని అంచనాలు వెలుపడుతున్నాయి. కాగా 2023-24లో 6 శాతం వృద్ధి ఉండొచ్చని ఆర్‌బిఐ అంచనా వేసింది. దీంతో పోల్చితే లేదా గత ఆర్థికసంవత్సరంతో పోల్చిన జిడిపి భారీగానే తగ్గనుందని హెచ్‌ఎస్‌బిసి ఎకనామిస్ట్ అంచనా వేశారు.

గెలాక్సీ ఎఫ్04 ఆవిష్కరణ

న్యూఢిల్లీ : ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ కొత్తగా ఎఫ్ సీరిస్ స్మార్ట్‌ఫోన్లలో గెలాక్సీ ఎఫ్04ను విడుదల చేసింది. భారత్‌లో దీని ప్రారంభ ధరను రూ.9,499గా నిర్ణయించింది. రెండు రంగుల్లో లభించే ఈ ఫోన్ జనవరి 12 నుంచి ఆన్‌లైన్‌లో లభ్యమవుతుందని తెలిపింది. 13 ఎంపి, 2ఎంపి వెనుక కెమెరాతో పాటు 5ఎంపి సెల్ఫీ కెమెరాను అమర్చింది.

దక్కన్ హెల్త్‌కేర్ నుంచి ఆయుర్వేదిక్ జెల్ క్విట్‌పెయిన్

హైదరాబాద్ : న్యూట్రాస్యూటికల్, కాస్మెస్యూటికల్ ఉత్పత్తుల కంపెనీ దక్కన్ హెల్త్‌కేర్ తక్షణమే నొప్పి నుంచి ఉపశమనం కలిగించే ఆయుర్వేదిక్ జెల్, క్విట్ పెయిన్‌ను విడుదల చేసింది. ఈ జెల్‌తో నొప్పుల నుంచి ఉపశమనం పొందడం సులభమని ఆ కంపెనీ పేర్కొంది. క్విట్ పెయిన్‌లో అత్యున్నత సామర్థ్యం కలిగిన జెల్ ఉందని..ఇది తొమ్మిది రకాల నొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తుందని పేర్కొంది. కండరాల నొప్పులు, వెన్నునొప్పి, కీళ్ల నొప్పులు, బెణకడం వంటి సమస్యల నుంచి కూడా ఇది ఉపశమనం కలిగిస్తుందని దక్కన్ హెల్త్‌కేర్ సిఎండి డాక్టర్ మింటో పురుషోత్తం గుప్తా తెలిపారు. సహజసిద్ధమైన పదార్థాలతో ఇది తయారుచేయబడటం వల్ల, నొప్పులు, వాపు నుంచి దీర్ఘకాలిక ఉపశమనం కలిగిస్తుందని పేర్కొన్నారు. పురాతన భారతీ ఆయుర్వేద విజ్ఞానం, సమకాలీన శాస్త్రీయ పరిశోధనలను అత్యుత్తమంగా మిళితం చేసిన ఒక శక్తివంతమైన ప్యాక్డ్ జెల్‌గా దీనిని అందిస్తున్నామన్నారు.

CanFin Homes Ltd
(Sponsor: CANARA BANK)
HOME LOANS ♦ DEPOSITS
Translating Dreams into Reality
CIN No.L85110KA1987TLC008699

కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
బ్రాంచ్ కార్యాలయం, డి.నెం.40-5-9/17, 1వ అంతస్తు, సిద్ధార్థ కాలేజ్ బస్టాప్ ఎదురుగా, మొగల్రాజపురం, విజయవాడ-520010
టెలిఫోన్ నెం.0866-2474781,2481731, 7625079119
ఈ-మెయిల్ : vijaywada@canfinhomes.com

స్వాధీనత ప్రకటన (రూల్ 8(1)) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని క్రింద **కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారునకు సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొనబడిన బకాయి **రూ.29,84,846/-** మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర అయిన ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసిన **ఋణగ్రహీతలు : శ్రీమతి తలమల బేబి జ్ఞానరత్నం మరియు శ్రీ గుంటూరు శ్రీనివాసులు** గార్లను కోరుతూ **తేది.02.05.2022 న డిమాండ్ నోటీసు** జారీచేశారు.
ఋణగ్రహీతలు సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8తో కలిపి చదువుకొనవలసిన సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు **తేది.04.01.2023** న దిగువ వివరించిన ఆస్తిని **స్వాధీనత** తీసుకొన్నారు.
ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవలెను.
సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైన **రూ.29,84,846/-** మరియు వడ్డీ **కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారి ఛార్జికి లోబడి ఉంటాయి.

స్థిరాస్తుల వివరములు
షెడ్యూలు : కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్ మండలం, ప్రసాదంపాడు, ఆర్ ఎస్ నెం. 77/3 లో మొత్తము 191.27 చ॥గ॥లలో 27 చ॥గ॥ల విస్తీర్ణం గల అవిభాజ్యపు వాటాతో కె వి హోమ్స్ నందలి గ్రౌండ్ ఫ్లోర్‌లో గల నివాస భూమి నందు గల నివాస ఫ్లాట్ నెం.జిఎఫ్-2, ప్లింత్ ఏరియా 750 చ॥అ॥లు, ఉమ్మడి ఏరియా 120 చ॥అ॥లు మరియు కార్ పార్కింగ్ ఏరియా 80 చ॥అ॥లు, అందుగల అన్ని ఈజుమెంటరీ హక్కులతో సహా యావత్తు ఆస్తినకు
హద్దులు : స్థలం హద్దులు : **తూర్పు** : గొట్టిపాటి కొషోర్‌బాబు గారి ఆస్తి, **దక్షిణం** : గోలి రామలత గారి ఆస్తి, **పడమర** : 33 అ॥ల వెడల్పు బజార్, **ఉత్తరం** : పోలవరపు విజయలక్ష్మి గారి ఆస్తి
ఫ్లాట్ హద్దులు : ఎస్.వి.హోమ్స్ నందలి గ్రౌండ్ ఫ్లోర్‌లో గల ఫ్లాట్ నెం.జిఎఫ్-2
తూర్పు : ఓపెన్ టు స్కై, **పడమర** : ఉమ్మడి వరండా, మెట్లు మరియు లిఫ్టు, **దక్షిణం** : ఓపెన్ టు స్కై, **ఉత్తరం** : ఓపెన్ టు స్కై
తేది : 05.01.2023
ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి
కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM
Ground & 1st Floor, Door No. 31-31-21, Sri Sai Baba Street, Narayana Bhavan, Dabagardens, Visakhapatnam-530020

Case No. O.A. 438 / 2021

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993

Union Bank of India, Guntur Main Branch, Guntur - 522001
VS
M/s. Abburi Infratech, S/o. Sri Chinna Venkata Subbaiah, R/o. D.No. 9/169, Kamathinenivari Palem Village, Narasaraopet District - 522611
TO,
Defendant No.3 : Sri Abburi Siva Prasad, S/o. Sri A. Hanumaiah, Flat No. F-3B, Friendly Residency, Vikas Nagar, 1st Lane, Guntur - 522006.

PAPER PUBLICATION

Whereas, OA 438/2021 was listed before Hon'ble presiding Officer / Registrar on 27/01/2023
Whereas this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said application under section 19 (4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs. 2,89,74,019/-** (application along with copies of documents etc annexed)
In accordance with sub-section (4) of section 19 of the Act, the defendants are directed as under :-
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted.
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application.
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties.
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal.
(v) You shall be liable to account for the sale proceeds realised by sale of secured assets or other assets, and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before **Presiding Officer / Registrar on 27/01/2023 at 10.30 A.M.**
failing the application shall be heard and decided in your absence.
Given under my hand and the seal of this Tribunal on this date : 26/12/2022
Signature of the Officer
Authorised to issue PAPER PUBLICATION

DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM
Ground & 1st Floor, Door No. 31-31-21, Sri Sai Baba Street, Narayana Bhavan, Dabagardens, Visakhapatnam-530020

Case No. O.A. 125 / 2022

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993

Union Bank of India, Behind Hindu College, Guntur
VS
Smt. Thirupada Sarada & Others
TO,
Defendants 1 : Smt. Thirupada Sarada, W/o. Subba Reddy, D.No. 134-69/45 A, Srinivasa Nagar, Narasaraopet, Guntur District - 522601
Defendants 2 : Sri Pallaki Shanmukha Reddy, S/o.Subba Reddy, 4-69/45 A, Srinivasa Nagar, Shanmukha Nilayam, Narasaraopet, Guntur District - 522601
Defendants 3 : Shaik Shameena Akthar, W/o. SK Mohiddin, Nehru Nagar, Guntur District - 522001

PAPER PUBLICATION

Whereas, OA 125/2022 was listed before Hon'ble presiding Officer / Registrar on 27/01/2023
Whereas this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said application under section 19 (4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs. 24,32,236/-** (application along with copies of documents etc annexed)
In accordance with sub-section (4) of section 19 of the Act, the defendants are directed as under :-
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted.
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application.
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties.
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal.
(v) You shall be liable to account for the sale proceeds realised by sale of secured assets or other assets, and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before **Presiding Officer / Registrar on 27/01/2023 at 10.30 A.M.**
failing the application shall be heard and decided in your absence.
Given under my hand and the seal of this Tribunal on this date : 26/12/2022
Signature of the Officer
Authorised to issue PAPER PUBLICATION

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేటెడ్)
IDFC FIRST Bank
సిఐఎన్: L65110TN2014PLC097792
రిజిస్టర్డు ఆఫీసు: కెఆర్‌ఎం టవర్స్, 8వ అంతస్తు, హారింగ్టన్ రోడ్, చెట్పెట్, చెన్నై-600031.
టెలి: +91 44 4564 4000, ఫ్యాక్స్: +91 44 4564 4022.

అనుబంధం- IV (రూల్ 8(1)
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేటెడ్) యొక్క ఆథీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి 20.08.2022న డిమాండ్ నోటీసు జారీచేయడం జరిగింది. పిలువబడుతున్న రుణగ్రహీత, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు 1. ధనలక్ష్మిరావు చెన్నూరి, 2. దుర్గారావు చెన్నూరి, 3. రాఘవేంద్ర సెక్యూరిటీస్, లను నోటీసులో పేర్కొనబడిన 20.08.2022 నాటికి ఉన్న మొత్తాలు రూ.22,74,054.45/- (ఇరవై రెండు లక్షల డెబ్బై నాలుగు వేల యాభై నాలుగు రూపాయల నలభై ఐదు పైసలు మాత్రమే) లను సదరు డిమాండ్ నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.
రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలమయ్యారు, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని 04 జనవరి, 2023న లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకున్నారు.
ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్& ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో అమాల్గమేటెడ్)కు మొత్తాలు రూ. 22,74,054.45/- (ఇరవై రెండు లక్షల డెబ్బై నాలుగు వేల యాభై నాలుగు రూపాయల నలభై ఐదు పైసలు మాత్రమే) మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా కోరబడుచున్నది.
రుణగ్రహీత సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

స్థిరాస్తుల వివరణ
ఎపి, కృష్ణాజిల్లా యొక్క పటమట ఎస్‌ఆర్‌ఓ పరిధి మరియు పెనమలూరు మండలం, యనమలకుదురు గ్రామం మరియు గ్రామ పంచాయతీలో ఉన్న మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ 1వ అంతస్తు పై ఫ్లాట్ నం.2 తో ప్లింత్ ఏరియా యొక్క 750.00 చ.అడుగులు. స్కూటర్ పార్కింగ్ కోసం 50.00 చ.అడుగులు.తో పాటు అన్నీ ఉమ్మడి సౌలభ్య హక్కులు మరియు సౌకర్యాలతో వాటర్ ట్యాప్ కనెక్షన్, మెట్లకేస్, ఎలక్ట్రిసిటీ సర్వీస్ నం.6521425010771, మొదలైనవి. ఆర్.ఎస్.నం.2/3లో "నాగ సాయి రెసిడెన్సీ" ఫ్లాట్ నం.6, డో.నం.19-222, మూల్యాంకనం నం.9062 మరియు హద్దులు: తూర్పు: 2 అడుగుల వెడల్పు పంచాయతీ బజార్, పడమర: ఫ్లాట్ నం.3 (తిరుమలశెట్టి వెంకటేశ్వరరావు), ఉత్తరం: ఫ్లాట్ నం.7 (దరావత్తు వెంకటేశ్వరరావు), దక్షిణం: ఫ్లాట్ నం.5.
సదరు ఫ్లాట్ నం.2 యొక్క సరిహద్దులు: తూర్పు: మెట్లకేస్ మరియు ఫ్లాట్ నం.1, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై.
సం/- ఆథీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ & ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేటెడ్)
తేది: 04.01.2023,
ప్రదేశం: విజయవాడ.
రుణ ఖాతా నం: 22102348.

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్
మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా
అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచి, ఫస్ట్ ఫ్లోర్, ప్లాట్ నెం.50, శ్రీనగర్ కాలనీ, రోడ్డు నెం.3, బంజారాహిల్స్, హైదరాబాద్-500073.
ఫోన్ : 040-23755686/23745686
ఇ-మెయిల్ : hyd.arm@ktkbank.com
వెబ్‌సైట్ : www.karnatakabank.com
CIN : L85110KA1924PLC001128

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్** వారి అధీకృత అధికారి తేది: **23.09.2021**న జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం **రుణగ్రహీతలు/తనఖాదారు/ కో-ఆబ్లిగెంట్స్/హామీదారులైన: (1) M/s. శ్యామ్ కాటన్ ట్రేడింగ్ కార్పొరేషన్,** డి.నెం.6-35, బిసి కాలనీ, కాకుమాను, గుంటూరు-522112, **(2) శ్రీ శ్యామ్ ప్రసాద్ పెదపూడి, తండ్రి: శ్రీ పెదపూడి అక్కయ్య, యజమాని: మెస్సర్స్ శ్యామ్ కాటన్ ట్రేడింగ్ కార్పొరేషన్, (3) శ్రీమతి నవజ్యోతి పెదపూడి, భర్త: శ్రీ శ్యామ్ ప్రసాద్ పెదపూడి. నెం.2) & నెం.3) యొక్క చిరునామా:** డి.నెం. 6-149, కాకుమాను, గుంటూరు-522112 మరియు **(4) శ్రీ శ్యామ్ రాజు నీలం, తండ్రి: శ్రీ బెంజమిన్, చిరునామా:** నెం.26-20-25, టీచర్స్ ఎన్‌క్లేవ్, ఎ బ్లాక్, శాంతినగర్, 4వ లైను, నగరంపాలెం, గుంటూరు-522004 ఆంధ్రప్రదేశ్ వారిని నోటీసులో తెలిపిన రుణబకాయి మొత్తము కలుపుకొని **రూ.1,08,70,339.96 (అక్షరాల ఒక కోటి ఎనిమిది లక్షల డెబ్బై వేల మూడు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మరియు తొంభై ఆరు పైసలు మాత్రమే)** ఈ క్రింది విధముగా తెలుపబడిన వివరముల

స్వభావం & అకౌంట్ నెం.	బకాయిసొమ్ము	వడ్డీరేట (నెలవారీ చక్ర వడ్డీ)	వడ్డీ తేదీ నుండి
PSOD/A/c No. 257000600474601	రూ. 91,72,696.20	9.90%	01.09.2021
PSTL/A/c No. 257001801150801	రూ. 16,97,643.76	8.88%	01.09.2021
మొత్తం	రూ. 1,08,70,339.96		

కు సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
కాని రుణగ్రహీత, తనఖాదారులు మరియు కో-ఆబ్లిగెంట్స్/హామీదారులు రుణబకాయి తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్ యొక్క రూల్-8 & 9తో చదవబడే సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచు ఈ క్రింది సంతకందారు క్రింద తెలిపిన ఆస్తిని **4 జనవరి, 2023**న స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతకు, తనఖాదారుకు, కో-ఆబ్లిగెంట్స్‌కు/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను, తనఖాదారులను మరియు కో-ఆబ్లిగెంట్స్‌ను/హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియూ, ఒకవేళ జరిపినట్లయితే **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్, గుంటూరు బ్రాంచి** వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం ఈ క్రింది విధముగా

స్వభావం & అకౌంట్ నెం.	బకాయిసొమ్ము	వడ్డీ తేదీ నుండి
PSOD/A/c No. 257000600474601	రూ. 1,13,00,794.20	01.01.2023
PSTL/A/c No. 257001801150801	రూ. 19,64,504.76	01.11.2021
మొత్తం	రూ. 1,32,65,298.96	

రూ.1,32,65,298.96 (అక్షరాల ఒక కోటి ముప్పై రెండు లక్షల అరవై ఐదు వేల రెండు వందల తొంభై ఎనిమిది రూపాయలు మరియు తొంభై ఆరు పైసలు మాత్రమే) ప్లస్ వ్యయాలు బ్యాంకు యొక్క ఛార్జీకి లోబడి ఉండునని తెలియజేయడమైనది. (సదరు చట్టములోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8) సదుపాయములను వినియోగించుకొనుచూ మీ సెక్యూర్డ్ ఆస్తిని విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీతల అప్రమత్తతను ఆహ్వానిస్తున్నాము).

స్థిరాస్తుల వివరములు
ఐటమ్ నెం.1: గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, జడ్‌పి స్కూల్ రోడ్డు, అంబేద్కర్ సెంటర్ దగ్గర, నంబూరు గ్రామము, సమీప డోర్ నెం.18-221, డి.నెం. 427/B1, 427/B1B నందు **శ్రీ శ్యామ్ ప్రసాద్ పెదపూడి పేరునగల** 629.20 చ॥గ॥ విస్తీర్ణముగల రెసిడెన్షియల్ ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** లేటు భీమవరపు సీతారత్తమ్మ యొక్క స్థలము; **దక్షిణం:** తియ్యగూర అంజిరెడ్డి యొక్క స్థలము; **పడమర:** షేక్ మీరాన షేక్ బాజి యొక్క స్థలము మొ॥; **ఉత్తరం:** డి.నెం.428 లోని సర్కారు డొంక.
ఐటమ్ నెం.2: గుంటూరు జిల్లా, శాంతినగర్ ఎక్స్‌టెన్షన్, 4వ లైను, నగరంపాలెం, అగ్రహారం, డోర్ నెం. 26-20-65 నందు టీచర్స్ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్, మొదటి అంతస్తులో **శ్రీ శ్యామ్ రాజు నీలం పేరునగల** రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.FF1 మరియు మొత్తం 400 చ॥గ॥ విస్తీర్ణముగల స్థలములో అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగమైన 32 చ॥గ॥లతో సహా యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** ఉమ్మడి వరండా; **దక్షిణం:** శూన్యాకాశము; **పడమర:** శూన్యాకాశము; **ఉత్తరం:** ఫ్లాట్ నెం. FF3. **మొత్తం ఆస్తికి హద్దులు: తూర్పు:** ఐ.సత్యనారాయణ యొక్క ఆస్తి; **దక్షిణం:** జె.నిల్సన్ & డాన్ భూషణం యొక్క ఆస్తి; **పడమర:** 30' వెడల్పుగల మునిసిపల్ రోడ్డు; **ఉత్తరం:** సుబ్బారావు యొక్క ఆస్తి.
ప్రదేశం : గుంటూరు
తేది : 04-01-2023
సం/- ఛీఫ్ మేనేజర్/అధీకృత అధికారి
కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

సంపాదకీయం

స్ఫూర్తిదాయకం

విద్యుత్ పంపిణీ వ్యవస్థను ప్రైవేటీకరించవద్దని కోరుతూ మహారాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ కార్మికులు, ఇంజనీర్లు చేపట్టిన 72 గంటల సమ్మె విజయవంతం కావడం హర్షణీయం. దాదాపు గడచిన ఏడాది కాలంగా ఆందోళనలు, నిరసనలు చేపడుతున్నా వాటిని లెక్క చేయకుండా ప్రభుత్వం మొండిగా ప్రైవేటీకరణపై వెనక్కు తగ్గనందున విద్యుత్ ఉద్యోగ సంఘాలు సమ్మెకు పిలుపునిచ్చాయి. ప్రభుత్వం పరిష్కరించే దిశగా కాకుండా కక్ష సాధింపు వైఖరితో నిరంకుశ ఎస్మా చట్టాన్ని అమలు చేసినా ఉద్యోగులు, కార్మికులు దాన్ని లెక్క చేయకుండా సమ్మెలో పాల్గొనడం వారి పట్టుదలకు నిదర్శనం. మహారాష్ట్ర ప్రభుత్వానికి చెందిన విద్యుత్ ఉత్పత్తి, ప్రసార, పంపిణీ సంస్థలకు చెందిన సిబ్బంది అందరూ సమ్మె బాట పట్టారు. రాష్ట్ర ప్రభుత్వ విద్యుత్ కంపెనీలకు చెందిన 86వేల మంది కార్మికులు, ఇంజనీర్లు, 42 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు. కార్మిక పోరాటానికి ఎట్టకేలకు ప్రభుత్వం దిగొచ్చి విద్యుత్ పంపిణీ సంస్థలను ప్రయివేటీకరణ చేయబోమని, ఉద్యోగుల, కార్మికుల సంక్షేమానికి హాని చేసే ఏ చర్యలూ తీసుకోబోమని మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ప్రకటించారు. దాంతో ఉద్యోగులు, కార్మికులు సమ్మెను విరమించి విధుల్లోకి వెళ్లారు. ఈ సమ్మె డిమాండ్లలో ఏదీ ఆర్థిక పరమైనది కాదు. కేవలం ప్రయివేటీకరణను ప్రతిఘటించడమే! మహారాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల ఐక్య పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకం.

డిస్కాములను ప్రయివేటీకరించాలంటే ముందు వాటిని నష్టాల బాట పట్టించాలన్నది విద్యుత్ సంస్కరణల సమర్థకుల పథకం. దాని ప్రకారమే నవీ ముంబయిలోని భాండూప్ సర్కిల్‌లో ప్రభుత్వరంగ విద్యుత్ పంపిణీ సంస్థ సేవలందిస్తుండగా అక్కడ సమాంతరంగా అదానీ గ్రూపునకు చెందిన డిస్కాముకు పంపిణీ లైసెన్సు ఇవ్వాలని ప్రభుత్వం ప్రయత్నించింది. ఈ కుట్రకు వ్యతిరేకంగా ఉద్యోగ సంఘాలు ఈ సమ్మెకు పిలుపిచ్చాయి. ఆ కంపెనీకి విద్యుత్ పంపిణీ సేవల్లో ఎలాంటి అనుభవం లేదని వారు వివరించారు. ప్రజలు, కార్మికులు వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలను రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. అదానీ కోరల నుండి మహారాష్ట్ర విద్యుత్ సంస్థను కాపాడుకోవడానికి సమ్మెకు దిగడం తప్ప మరో మార్గం లేదని కార్మికులు, ఉద్యోగులూ ఇంజనీర్లు ఏకగ్రీవంగా నిర్ణయించారు. 32 సంఘాలు ఏకతాటిపైకి రావడం బహుదా అభినందనీయం. సమ్మె చేస్తున్న విద్యుత్ ఉద్యోగులకు సంఘీభావంగా మహారాష్ట్రలో అనేక రంగాలకు చెందిన కార్మికులు, ప్రజలు వివిధ కార్యాచరణల్లో పాల్గొన్నారు. భారత పెట్రోలియం, గ్యాస్ కార్మికుల సమాఖ్య సమ్మె చేస్తున్న మహారాష్ట్ర విద్యుత్ సిబ్బందిని అభినందించింది. పెట్రోలియం, గ్యాస్ రంగం కూడా ఇదే రీతిన ప్రైవేటీకరణ దాడులను ఎదుర్కొంటోందని, ఈ నేపథ్యంలో విద్యుత్ సిబ్బంది ఇబ్బందులను తాము అర్థం చేసుకున్నామని వారు పేర్కొన్నారు. ఇలా ఎన్నో ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగ సంఘాలు సంఘీభావం తెలిపాయి. దేశవ్యాప్తంగా విద్యుత్ ఉద్యోగులు ప్రదర్శనలు, సభలు జరిపి మహారాష్ట్ర ప్రభుత్వ తీరును ఎండగట్టడం కూడా ఆ సర్కారు వెనక్కు తగ్గడానికి దోహదపడింది.

గతంలో హర్యానా సర్కారు కూడా డిస్కాముల ప్రయివేటీకరణకు పూనుకోగా విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు వివిధ రూపాల్లో ఆందోళనలు సాగించడం, చివరికి సమ్మె చేశాకనే ప్రభుత్వం వెనక్కు తగ్గడం చూశాం. అలాగే ఉత్తర ప్రదేశ్‌వంటి రాష్ట్రాల్లోనూ విద్యుత్ ఉద్యోగుల పోరాటాలు విజయవంతమయ్యాయి. విద్యుత్ రంగంలో సంస్కరణల పేరుతో ప్రభుత్వరంగ విధ్వంసం జరుగుతోంది. గతంలో విద్యుదుత్పత్తి (జనరేషన్)లో ప్రయివేటు వాటా అధికంగా వుంది. పంపిణీని ప్రయివేటు చేయాలంటూ కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలనూ ఒత్తిడి చేస్తోంది. ఆర్‌డిఎస్‌ఎస్ వంటి పథకాల మాటున ఆశ కూడా చూపిస్తోంది. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ప్రయివేటు డిస్కాములకు లైసెన్సుల మంజూరు, స్మార్ట్ ప్రిపెయిడ్ మీటర్ల ఏర్పాటువంటి చర్యలకు పాల్పడుతోంది. చైతన్యవంతమైన కార్మికవర్గం మహారాష్ట్రలో మాదిరిగా ఉద్యమించాలి. విద్యుత్ వినియోగదారులగా యావత్ ప్రజానీకం కూడా ఆయా ఉద్యమాల్లో పాల్గొని సర్కారు కుట్రల్ని తిప్పికొట్టాలి.

మహనీయుల మాట

జీవితం ఒక పాఠశాల
ఇక్కడ ప్రతి బాధ, ప్రతి హృదయ
విదారకత
మనకు అమూల్యమైన పాఠాల్ని
నేర్పుతాయి

-స్వామి వివేకానంద

అసైన్డ్ భూములను కొల్లగొట్టడానికే 'ధర్మాన' కమిటీ

సమస్య

వి వెంకటేశ్వర్లు

అసైన్డ్ భూములపై ప్రక్క రాష్ట్రాల్లో ఎటువంటి విధానాలు అమలవుతున్నాయో అధ్యయనం చేయడానికి మంత్రి ధర్మాన ప్రసాదరావు నేతృత్వంలో ఏడుగురు ఎస్సీ, ఎస్టీ శాసనసభ్యులతో రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేసింది. ఈ కమిటీ వేసిన తీరు ఎలా ఉందంటే " తాటి చెట్టు ఎందుకు ఎక్కావురా అంటే దూడ మేత కోసం అన్నాడట వెనకటికి ఎవడో" అలా ఉంది. స్వాతంత్ర్యం అనంతరం ఉమ్మడి రాష్ట్రంలో సుమారు 57 లక్షల ఎకరాల అసైన్డ్ భూములు పేదలకిచ్చినట్లు ప్రభుత్వ లెక్కలు తెలియజేస్తున్నాయి. పేదలకిచ్చిన భూముల్లో అందులో దళితుల భూములు ఎక్కువ శాతం అనర్హుల చేతుల్లోకి వెళుతున్నట్లు గమనించిన ఆనాటి సాంఘిక సంక్షేమ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, స్వర్గీయ ఎస్.ఆర్ శంకరన్ ఎలాగైనా పేదలకిచ్చిన భూముల్ని రక్షించాలనే ఉద్దేశ్యంతో 1977లో ఆనాడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి అసైన్డ్ భూముల రక్షణ కోసం 9/77 చట్టాన్ని తీసుకువచ్చారు. (పిఓటి యాక్ట్ అంటే ప్రొహిబిషన్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్ట్) భూ బదలాయింపు నిషేధ చట్టం. ఈ చట్టం ప్రకారం ఏ ప్రభుత్వమైనా.. పేదలకు భూములు ఇస్తే ఆ భూములు అమ్మకూడదు, ఇతరులు కొనకూడదు. ఒకవేళ తెలిసో, తెలియకో లేదా అప్పుల జమ కోసం ఒక పేదవాడు ఆ భూమిని అమ్మినా లేదా పెత్తందార్లు ఆ భూమిని బలవంతంగా గానీ డబ్బు ఆశ చూపి గానీ లేదా రాజకీయ పలుకుబడి కల్గిన వారు బినామీ పేర్లతో ఉదా: దళిత రామయ్య పేరుతో భూమికి పట్టా తీసుకొని ఆ భూమిని అక్రమంగా అనుభవిస్తున్నా ఆ భూమి కల్గిన దళితుడు తిరిగి నా భూమిని నాకే కావాలని అర్జీ పెడితే అసైన్డ్ చట్టం ప్రకారం తిరిగి ఆ భూమి ఆ దళితుడికి ఇవ్వాలి. ఒకవేళ అక్రమంగా, దౌర్జన్యంగా అనర్హులు ఆ భూమిని అనుభవిస్తే అసైన్డ్ చట్టం సెక్షన్ 6 ప్రకారం ఆరు నెలలు జైలు శిక్ష, రెండు వేలు జరిమానా విధించాలని అసైన్డ్ చట్టం చెబుతోంది. అంతేకాకుండా ఈ భూములు రిజిస్ట్రేషన్ చేయరాదు. ఐదు ఎకరాలు మెట్ట, రెండున్నర ఎకరాల మాగాణి పైబడిన వారు, ప్రభుత్వ ఉద్యోగులు అసైన్డ్ భూములు పొందడానికి అనర్హులని చట్టం స్పష్టంగా పేర్కొన్నది.

చట్టం ఇంత పకడ్బందీగా ఉన్నా అనర్హులు, పలుకుబడి కల్గిన వారు, రాజకీయ నాయకులు, పారిశ్రామికవేత్తలు పెద్ద ఎత్తున అసైన్డ్ భూములను అనుభవిస్తున్నట్లు తేలింది. ఈ అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములను, పేదలకు భూ పంపిణీ కోసం ఉమ్మడి రాష్ట్రంలో భూమి అందుబాటులో ఉందా? లేదా? అని అధ్యయనం చేయడానికే 2005లో వామపక్ష పార్టీల ఒత్తిడితో ఆనాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం ఉప ముఖ్యమంత్రిగా ఉన్న కోనేరు రంగారావు నేతృత్వంలో ఐఎఎస్ అధికారులు, మేధావులతో భూ కమిటీ వేసింది. ఈ కమిటీ రాష్ట్రమంతా పర్యటించి 104 సిఫార్సులు చేసింది. ఈ సిఫార్సుల్లో 92 సిఫార్సులను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది.

పల్నాడు జిల్లా యడవల్లిలో దున్నుతున్న దళితులు (ఫైల్)

పేదలు సంపన్నుల భూముల జోలికి వెళ్లకుండా, ప్రజా ఉద్యమాలు రాకుండా ఉండడానికే ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను ముందుకు తెచ్చి పేదలను మభ్యపెట్టి తమ పబ్బం గడుపుకుంటున్నాయి. ఎప్పుడైనా, ఎక్కడైనా పేదలు భూమి కోసం తిరగబడితే తాత్కాలికంగా పేదలకు భూపంపిణీ చేస్తామని చెప్పి ఉద్యమాలను పక్క దారి పట్టిస్తాయి. గతంలో 2007 -08 ఉవ్వెత్తున భూపోరాటాలు జరిగిన సమయంలో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయంలో జరిగింది అదే. నేడు ధర్మాన నాయకత్వంలో వేసిన అసైన్డ్ భూముల కమిటీ కూడా పేదల్ని పక్కదారి పట్టించి పెత్తందార్లు భూములను కొల్లగొట్టడానికే తప్ప మరొకటి కాదు.

అందులో ఉమ్మడి రాష్ట్రంలో సుమారు 25లక్షల ఎకరాల భూమి అన్యాక్రాంతమైనట్లు కమిటీ చెప్పింది. ఆ అసైన్డ్‌మెంట్ భూములు తిరిగి ఆ పేదలకే ఇవ్వాలని సిఫార్సు చేస్తే 2006లో అసెంబ్లీ ఏకగ్రీవంగా ఈ తీర్మానాన్ని ఆమోదించింది. ఆ సందర్భంలోనే వైఎస్ రాజశేఖర్ రెడ్డి 'మా నాన్న తెలిసో, తెలియకో 300 ఎకరాల అసైన్డ్ భూములను ఇడుపులపాయలో కొన్నారు. కాబట్టి ఈ భూమిని వెంటనే పేదలకే తిరిగి ఇస్తానని' నిండు సభలో చెప్పారు. అంతేగాకుండా రానున్న ఆరు నెలల లోపు ఈ రాష్ట్రంలో తెలిసో, తెలియకో ఎవరైనా అక్రమంగా అనుభవిస్తుంటే తిరిగి పేదలకిస్తే ఎవ్వరిపైనా ఎటువంటి కేసులు గాని, చర్యలు గాని ఉండవని హామీ ఇచ్చారు. ఈ స్ఫూర్తితో కొంతమంది అక్కడక్కడ తిరిగి పేదలకు ఇచ్చినట్లు కూడా ఆ నాడు వార్తలు వచ్చాయి. అదే అసైన్డ్ చట్టం నేటికీ అమలు జరుగుతుంది. ఈ స్ఫూర్తితోనా? లేదా రాజకీయ కక్ష సాధింపుతోనా? ఏమో తెలియదు గాని అమరావతి రాజధాని ప్రాంతంలో సుమారుగా రెండు వేల ఎకరాలు అసైన్డ్ భూమి అన్యాక్రాంతమైంది. తిరిగి ఆ భూమిని ఆ దళితులకు ఇస్తామని 2020లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ హామీ ఇచ్చారు. ఆ హామీ ఏమైందో? తెలియదు. అసైన్డ్‌మెంట్ చట్టం ఇంత పకడ్బందీగా ఉన్నా పేదల చేతుల్లో సారెడు భూమి లేకుండా పోతుంది. అయినా రాష్ట్రంలో పెద్దఎత్తున నేటికి అసైన్డ్ భూములు అనర్హుల చేతుల్లో ఉన్నాయి. ఆ భూములకు పెద్దఎత్తున విలువ పెరిగిన తర్వాత ఆ భూములను ఎలాగైనా కాజేయాలని చూస్తున్నారు. దీనికి అసైన్డ్ చట్టం అడ్డు వస్తుంది. కాబట్టి దీని అడ్డు తొలగించడానికి దీనిని పీక నొక్కడానికే ధర్మాన నాయకత్వంలో కమిటీ వేశారు. ఈ కమిటీ వల్ల అనర్హులకు భూములు కట్టబెట్టడానికి తప్ప దళితులకు ఒనగూడే ప్రయోజనం ఏమి లేదు.

స్వాతంత్ర్యం ముందు, తర్వాత వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, సామాజిక ఉద్యమకారులు "దున్నే వానికే భూమి" అనే నినాదంతో అనేక భూ పోరాటాలు చేశాయి. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, బెంగాల్‌లో తెబాగ పోరాటం, కేరళలో ఉన్న ప్రావాయులర్ పోరాటం, మహారాష్ట్రలో వర్లీ ఆదివాసులు భూమి కోసం చేసిన పోరాటాలు చెప్పుకోదగ్గవి. వేలాది మంది రక్త తర్పణంతో దేశంలో పాలిస్తున్న ప్రభుత్వాలకు ఇష్టం ఉన్నా లేకపోయినా పేదలకు భూపంపిణీ కోసం కొన్ని చట్టాలు చేశారు. అందులో 1950, 56 కౌల్దారి హక్కుల చట్టం, 1973 భూ సీలింగ్ చట్టం, 1977లో అసైన్డ్ చట్టాలు వచ్చాయి. ఈ చట్టాలన్నీ నేటికి అమలులోనే ఉన్నాయి. చట్టాలు ఉన్న వారికి చుట్టాలన్నట్లు.. ప్రభుత్వాలు ఎన్ని మారినా పేదలకు సంపూర్ణ భూ పంపిణీ నేటికి జరగలేదు. కాబట్టే 40శాతం భూమి కేవలం 5% మంది సంపన్నుల చేతుల్లో ఉన్నట్లు ప్రభుత్వ లెక్కలు తెలియజేస్తున్నాయి. ఏ చట్టమూ భూస్వాముల జోలికి వెళ్లలేకపోయింది. ప్రభుత్వాలు ఎన్ని మారినా నేటికి భూసమస్య పరిష్కారం కాలేదు. రాష్ట్రంలో 60% మంది చేతిలో సారెడు భూమి లేక రెక్కలనమ్ముకొని జీవిస్తున్నారు.

స్వాతంత్ర్యం సిద్ధించి 8 దశాబ్ధాలు కావస్తున్నా...పొట్ట కూటికోసం పేదలు వెంపర్లాడక తప్పడం లేదు. అందుకే ప్రసిద్ధ ఆర్థికవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత అమర్త్యసేన్ చెప్పినట్లు ఎక్కడ భూ సమస్య పరిష్కారం కాదో అక్కడంతా పేదరికం, దారిద్ర్యం, ఆకలి చావులు కొనసాగుతూనే ఉంటాయి. వ్యవసాయ రంగమే ప్రధాన వనరుగా ఉన్న మనలాంటి దేశంలో భూసమస్య పరిష్కారం కానిదే పేదల కొనుగోలు శక్తి పెరగదు. అంతిమంగా పారిశ్రామిక అభివృద్ధి జరగక నిరుద్యోగ సమస్య కొనసాగుతూనే ఉంటుందని చెప్పారు. నేటికి ఇది అక్షర సత్యంగానే ఉంది.

పేదలు సంపన్నుల భూముల జోలికి వెళ్లకుండా, ప్రజా ఉద్యమాలు రాకుండా ఉండడానికే ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను ముందుకు తెచ్చి పేదలను మభ్యపెట్టి తమ పబ్బం గడుపుకుంటున్నాయి. ఎప్పుడైనా, ఎక్కడైనా పేదలు భూమి కోసం తిరగబడితే తాత్కాలికంగా పేదలకు భూపంపిణీ చేస్తామని చెప్పి ఉద్యమాలను పక్క దారి పట్టిస్తాయి. గతంలో 2007 -08 ఉవ్వెత్తున భూపోరాటాలు జరిగిన సమయంలో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయంలో జరిగింది అదే. నేడు ధర్మాన నాయకత్వంలో వేసిన అసైన్డ్ భూముల కమిటీ కూడా పేదల్ని పక్కదారి పట్టించి పెత్తందార్లు భూములను కొల్లగొట్టడానికే తప్ప మరొకటి కాదు. ఎందుకంటే గడిచిన 7 దశాబ్ధాలుగా ఉమ్మడి రాష్ట్రంలో సుమారు 25లక్షల ఎకరాల భూమి అనర్హుల చేతుల్లోకి వెళ్ళినట్లు కోనేరు రంగారావు భూ కమిటీ చెప్పింది. ఇది కాక రాష్ట్రంలో సాగునీటి సౌకర్యం వచ్చిన తర్వాత 1973 భూసీలింగ్ చట్టాన్ని అమలు చేస్తే మరో 12 లక్షల ఎకరాలు మిగులుగా తేలుతుంది ..ఇది కాక మరో 40లక్షల ఎకరాలు వివిధ రకాల ప్రభుత్వ భూములున్నట్లు కమిటీ తేల్చింది. వీటిన్నింటిని సమీకరించి ఈ రాష్ట్రంలో భూమిలేని ప్రతి కుటుంబానికి భూ పంపిణీ చేయొచ్చని కోనేరు రంగారావు భూ కమిటీ నివేదిక ఇచ్చింది. ఈ సిఫార్సులను అమలు చేస్తామని ఆనాటి ప్రభుత్వం అంగీకరించింది. అందులో భాగంగానే ఆరు విడతల్లో సుమారు 8 లక్షల ఎకరాలు భూపంపిణీ చేసినట్లు చెప్పారు. కానీ కోనేరు రంగారావుతో పాటు సిఫార్సులు కూడా కోనేటిలో కలిసిపోయాయి.

నేటి ప్రభుత్వం కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సులను బూజు దులిపి బయటికి తీసి అమలు చేయాల్సింది పోయి ధర్మాన కమిటీని ముందుకు తెచ్చారు. ఈ కమిటీ అన్ని భూములను పక్కకు పెట్టి కేవలం అసైన్డ్ భూములనే అధ్యయనం చేయాలని ప్రభుత్వం చెప్పడం వెనుక ఉన్న రహస్యమేమిటి? ఇతర రాష్ట్రాలు తమిళనాడు, కర్నాటక, కేరళ రాష్ట్రాలకు వెళ్లి ఏమి అధ్యయనం చేస్తుంది. వీటన్నింటికీ సవాలక్ష అనుమానాలు ఉన్నాయి. వీటన్నిటికి సమాధానం ఒక్కటే. ఈ రాష్ట్రంలో నీటి వనరులు పెరగడం, వివిధ రకాల ప్రాజెక్టులు వచ్చి భూముల విలువ పెరిగిన తర్వాత దళితులు, గిరిజనులు, బలహీన వర్గాల చేతిలో ఉన్న అసైన్డ్ భూములలో ఎక్కువ శాతం పెద్దల చేతుల్లోకి వెళ్లి పోయాయి. పేదలను అదిరించి, బెదిరించి వంద, రెండు వందలు ఇచ్చి పేదల భూములను పెద్దలు అక్రమంగా, దౌర్జన్యంగా అనుభవిస్తున్నారు. నేడు రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో యంత్రాలు ప్రవేశించడం, ఆహార పంటల స్థానంలో వాణిజ్య పంటలు రావడం, చదువుకున్న యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు తగ్గిపోవడంతో గత్యంతరం లేని పేదలు ముఖ్యంగా యువతలో మా భూములు మాకు కావాలన్న కాంక్ష పెరిగింది. వీరి కోరిక ప్రకారం 1977 అసైన్డ్ చట్టం ప్రకారం పెద్దల చేతుల్లో ఉన్న అసైన్డ్ భూములు తిరిగి పేదలకు ఇవ్వాలి. అంతే కాదు అక్రమంగా అనుభవిస్తున్న వారి పై కేసులు బనాయించి, ఆరు నెలలు జైలు శిక్ష విధించాలని అసైన్డ్ చట్టం చెబుతుంది. అందుకే యధాప్రకారంగా అసైన్డ్ చట్టం అమలు చేస్తే అక్రమంగా అనుభవిస్తున్న వారి భూములన్నీ వెనక్కి వెళ్లి పోతాయని, ఎలాగైనా పేదల భూములను పెద్దలకు కట్టబెట్టడానికి, అసైన్డ్ చట్టం పీక నొక్కడానికే ధర్మాన నాయకత్వంలో కమిటీ తప్ప మరొకటి కాదు. దీనికి పై ఎత్తులు వేసిన వైసిపి ప్రభుత్వం ముల్లును ముల్లుతోనే తీయాలనే చందంగా దళితులు, గిరిజనుల పేరుతో గెలిచిన దళిత, గిరిజన శాసనసభ్యులను కమిటీలో పెట్టి వారితోనే ఆ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి పూనుకున్నది.

ఈ రాష్ట్రంలో పెద్ద ఎత్తున అసైన్డ్ భూములు అనర్హులు, రాజకీయ నాయకుల చేతుల్లోకి వెళ్లి పోయాయి. కమిటీలో నాయకత్వం వహిస్తున్న ధర్మాన ప్రసాదరావే వందలాది ఎకరాలు ఆక్రమించుకున్నట్లు ప్రభుత్వం నియమించిన సిట్ కమిటీయే చెప్పింది. అదే విధంగా పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం యడవల్లి, మురికిపాడు గ్రామాల్లో సుమారు 500 ఎకరాలు ముఖ్య మంత్రి బంధువులు అక్రమంగా కొనుగోలు చేసి మైనింగ్ తవ్వుతున్నారు. ఈ భూములపై గౌరవ హైకోర్టు కూడా అధికారులకు నోటీసులిచ్చింది. ఏలూరు జిల్లా దోశపాడు లో సుమారు 224 ఎకరాల అసైన్డ్ భూమిని ప్రధాన పార్టీల నాయకులు ఆక్రమించి చేపల చెరువులు తవ్వుకొని అక్రమంగా అనుభవిస్తున్నారు. ఈ రకంగా రాష్ట్రంలో లక్షలాది ఎకరాల అసైన్డ్ భూమిని పెద్దలు, అక్రమంగా కొనుగోలు చేయడం, ఆక్రమించుకోవడం జరిగింది. ఈ భూములన్నీ సొమ్ము చేసుకోవాలంటే 9/77 చట్టం ఆటంకంగా ఉంది. కాబట్టి పేదల పేరు చెప్పి వారికి మేలు జరిగేలా ఈ చట్టంలో మార్పులు తేవాలని చెప్పడం పచ్చి అబద్ధం, మోసం. పేదలకు మేలు జరగాలంటే కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సుల మేరకు అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములను తిరిగి పేదలకు ఇవ్వాలి. 1973 భూ సీలింగ్ చట్టం ప్రకారం భూ వర్గీకరణ చేసి మిగులు భూములను పేదలకు పంచాలి. అప్పుడే ధర్మాన ప్రసాదరావు చెప్పినట్లు ప్రజలకు మేలు జరిగి, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది.

-రచయిత - వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఫోన్: 94900 98980

కామన్ సెన్స్

సంత్ కబీర్ మానవతావాద కవితలు

డాక్టర్ దేవరాజు మహారాజు

సాధారణ శకం పదిహేనవ శతాబ్దానికి చెందిన సంత్ కబీర్‌దాస్ బహుజన తాత్వికుడు, కవి. ఆనాటి సామాజిక స్థితిగతులపై తన దృఢమైన అభిప్రాయాన్ని వెలిబుచ్చినవాడు. విచారించవల్సిన విషయమేమంటే ఆరు శతాబ్దాల తర్వాత, నేటి సమాజంలో జన బాహుళ్యం, ఆయన ఆలోచనలతో పోలిస్తే ఇంకా వెనకబడే ఉన్నారు. ఇంకా మూఢ నమ్మకాల్లో మునిగితేలుతున్నారు. ఇంకా బ్రాహ్మణవాద కుట్రల్లోంచి బయటపడలేక పోతున్నారు. సంత్ కబీర్ దాస్ తన భావాల్ని ఆనాటి హిందీ భాషలో నాటి స్థితిగతుల్ని 'దోహే' అనే కవితా ప్రక్రియలో ప్రకటించాడు. అందులో కొన్ని నేనిక్కడ పొందుపరుస్తున్నాను. హిందీ తెలిసిన వారికి అర్థం చేసుకోవడం సులభమే. చేసుకోని వారి కోసం నేను ఇక్కడ తెలుగు సారాంశం ఇస్తున్నాను. చేయవల్సిందల్లా ఎవరికి వారు ఆత్మవిమర్శ చేసుకోవడమే. వైజ్ఞానిక ప్రగతి సాధించుకున్న 21వ శతాబ్దంలో జీవిస్తూ, అత్యాధునికులై ఉండి - ఈ కాలానికి తగినట్టు ఆలోచిస్తున్నారా? లేక ఆరువందల ఏండ్లకు పూర్వం జీవించిన సంత్ కబీర్ స్థాయిని కూడా అందుకోలేకపోతున్నారా? అన్నది ఎవరికి వారు ఆలోచించుకోవాల్సిందే!

మాటీక ఎక్ నాగ్ బనాకె పూజేలోగ్ లుగాయా॥
జిందా నాగ్ జబ్ ఘర్ మె నికలే లేలారీ ధమ్ కాయా॥

మట్టితో నాగుపాము బొమ్మ చేసుకుని ఇంట్లో పూజించే జనం - నిజంగానే పాము ఇంట్లో కొస్తే ఏం చేస్తారూ? పూజిస్తారా? కర్ర తీసుకుని బయటికి తరిమేస్తారు. లేదా చితక్కొట్టి చంపేస్తారు. తమ క్షేమం తాము చూసుకుంటారు. ప్రేమ, సమర్పణ భావం లేకుండా ఊరికే భయపడి దైవాన్ని పూజించడం మూర్ఖత్వం కదా? అన్నది కబీర్ భావన!

ఐసీ బాణీ బోలియే మనక ఆపా ఖోయ్।
ఔరన్ కొ శీతల్ కరే ఆపహు శీతన్ హెూయ్॥

ఎదుటివాడు ఏ జాతివాడు, ఏ మతం వాడు, ఏ ప్రాంతం వాడు అనేది చూడకుండా మనిషిని మనిషిగా గుర్తించి ప్రేమతో, గౌరవంగా మాట్లాడితే - మీ ఇద్దరి మధ్య సంబంధం చల్లగా ఉంటుంది. అనవసరంగా ఎదుటి వాణ్ణి అగౌరవ పరుస్తూ కోపం వెళ్ళగక్కితే - ఎదుటివాడు కూడా అదే పని చెయ్యొచ్చు కదా? అప్పుడు మీ పరిస్థితి ఏమిటీ? మీ విలువ మీ గౌరవం ఎక్కడ ఉంటుంది? ఈ చిన్న విషయం పాటించకనే కదా మన సమాజంలో మనువాదులు మనుషుల మధ్య అగాధాలు పెంచిందీ?

తిన్ క కబహు న నీందియె జో పావన్ తర్ హేయ్।
కబహూ ఉడీ ఆంఖిన్ పడే తొఫిర్ ఘనేరి హెూయ్॥

దేని విలువ దానికి ఉన్నట్టే, ఎవరి విలువ వారికి ఉంటుంది. ఎదుటివారిని హీనంగా చూస్తే, అది మనల్నే దెబ్బతీయొచ్చు. కాలికింద అణిగి ఉండే ఎండుగడ్డి ముక్క ఎగిరివచ్చి కంట్లో పడితే అది ఎంత బాధాకరంగా ఉంటుంది? ఇక్కడ కవి కబీర్‌దాస్ ఎండుగడ్డి గురించి మాత్రమే చెప్పడం లేదు. మనుషుల్ని బానిసలుగా మార్చిన అగ్రవర్ణం గురించి చెపుతున్నాడు. నిమ్నవర్గాలు బలహీనులే కావొచ్చు. వారు తిరగబడితే అగ్రవర్ణ భూస్వాములు తట్టుకోగలరా? ప్రపంచంలో జరిగిన అణచివేతలు, తిరుగుబాట్లను కబీర్ చిన్న గడ్డిపరకతో జ్ఞప్తికి తెచ్చాడు. ప్రపంచ చరిత్రను ఒక వాక్యంలో వర్ణించడం కేవలం ఒక్క కవికి మాత్రమే చేతనవుతుంది.

బ్రాహ్మణవాదం ప్రచారం చేసిన వర్ణ వివక్షను, మూర్ఖపు ఆచారాలను అలాగే కొన్ని జీవన సత్యాలను కబీర్ తన దోహాలలో స్పష్టం చేశాడు. అప్పటికి, నాస్తిక వాదం, హేతువాదం, మానవవాదం లాంటి పదాలే పుట్టలేదు. అయినా, క్రాంతి దర్శి, దార్శనికుడు అయిన బహుజన మేధావి సంత్ కబీర్ అవన్నీ అయ్యాడు. తన సమకాలీన ప్రజానీకాన్ని ఆలోచించమని కోరాడు. ఇన్నేళ్ళ తర్వాత, ఇప్పటికీ ఆదర్శంగానే నిలబడి 'ఇకనైనా మేల్కొనండి. మీరేమిటో మీరు గుర్తించుకోండి' అని మనల్ని హెచ్చరిస్తున్నాడు. 'మనుషులంతా ఒక్కటే అని గ్రహించండి. భేద భావం విడనాడండి. మనుషుల మధ్య ప్రేమ, ఆప్యాయతలు నిలుపుకోండి' అని ఎలుగెత్తి చాటుతున్నట్టుగా అనిపిస్తుంది. ఈ కాలానికి కూడా ఆయన స్ఫూర్తి ప్రధాతే నన్నది మనం గుర్తించుకోవాలి!

మల్ మల్ ధోయే శరీర్ కొ ధోయే న మన్ క మైల్।
నహాయే గంగా, గోమతి, రహే బైల్ క బైల్॥

మనసులోని మైలను శుభ్రం చేసుకోకుండా గంగా, గోమతి వంటి నదులలో స్నానం చేస్తే పుణ్యం వస్తుందని, మోక్షం లభిస్తుందని జనాన్ని ఊదరగొట్టిన వైదిక మత ఆచారాలను ఎద్దేవా చేశాడు కబీర్ దాస్. మనసులోని కల్మషాన్ని పోగొట్టుకోకుండా, మనసు నిర్మలం చేసుకోకుండా వరుస బెట్టి నదీ స్నానాలు చేసినంత మాత్రాన ఏం లాభం? ఖరీదైన మల్ మల్ గుడ్డను ఉతికినట్టు సున్నితంగా, సుతారంగా ఈ శరీరాన్ని పైపైన ఉతికితే ఏం లాభం? ఎన్ని పవిత్ర స్నానాలు ఆచరించినా ఎద్దు ఎద్దు లాగే ఉంటుందని ఎద్దేవా చేశాడు. ఎద్దు బలమైందే. బ్రాహ్మణవాదమూ బలమైందే... కానీ, వాటికి మనిషిలా ఆలోచించే మెదడు లేదు కదా?

ధీరే ధీరే రే మనా, ధీరే సబ్ కుచ్ హెూయ్।
మాలీ సీంచే సౌ ఘడా, రుత్ ఆయే ఫల్ హెూయ్॥

చెట్లకు తోటమాలి రోజుకు వందకుండల నీళ్ళు పోసినా, రుతువు రాకముందే ఫలాలు రావుకదా? అని చెప్పడం దేనికంటే... ఏదైనా క్రమ క్రమంగా జరుగుతుందని చెప్పడం కొరకే - మన తొందరకు ఏవీ ఉన్నఫళంగా అయిపోవు. వర్గపోరాటాలైనా, ఉద్యమాలైనా, ఏదైనా - దేనికి పట్టే సమయం దానికి పడుతుంది. లక్షల సంవత్సరాలుగా జీవపరిణామం కొనసాగుతూ వస్తేగానీ, ఆధునిక మానవుడికి ఈ రూపం రాలేదు. లక్ష్యసాధన కూడా అంతే! అయితే అది నిరంతరం చేస్తూ ఉండాల్సిందే!

హిందూ కహే మొహీ రామ్ ప్యార్, తుర్క్ కహే ర హమాన్।
ఆపస్ మె దోవు లడీ ముయే, మరమ్ న కోవు జాన్॥

హిందువులు తమకు రాముడు ఇష్టం - అని అంటారు. ముస్లింలు రెహమాన్ అని అంటారు. ఈ అభిప్రాయ భేదాలతో ఇరువర్గాలు తన్నుకు ఛస్తారు. పరిష్కార మార్గం వారికి తెలియడం లేదు. శతాబ్దాలుగా ఇది చూస్తూనే ఉన్నాం. మతాల పేరుతో ఘర్షణలు మాని, మతాలకు అతీతంగా, మానవ వాదులుగా మారడం ఒక్కటే పరిష్కారం!

కబీరా కహే యె జగ్ అంధా, ఆంధీ జైసీ గాయ్।
బచ్ డా థా సొ మర్ గయా, ఝూటీ చామ్ చటాయె॥

సమకాలీన ప్రపంచంలో, ముఖ్యంగా మన దేశంలో ప్రభుత్వాల పనితీరుకు దీన్ని అన్వయించుకోవచ్చు. ఆవు దూడ చనిపోతే, గడ్డితో ఆవుదూడ బొమ్మను తయారుచేసి... ఆవును మోసం చేసి, పాలు పితుక్కుంటారు... కదా? అలాగే, ప్రజలకు అందివ్వాల్సింది అందివ్వకుండా, వారి నుండి లాక్కునేది లాక్కోవడం నేటి రాజకీయ వ్యవస్థ చేస్తున్న పని. దేశ ప్రజల ముందు గడ్డిబొమ్మలు పెట్టి, వారి నుండి అన్ని రకాల పన్నులు వసూలు చేసే మోడీ ప్రభుత్వం ఒకటి వస్తుందని ఆరువందల ఏండ్లకు ముందే సంత్ కబీర్‌దాస్ ఊహించినట్టున్నాడు. కవి దార్శనికుడు కావడం అంటే ఇదే...

కబీర్ దాస్ కవితల్లో ఏ ఒక్కటీ తీసుకున్నా అది ఆనాటి సమాజ రుగ్మతల్ని చీల్చి చెండాడటం కనిపిస్తుంది. వందల ఏండ్లు గడిచినా ఆ రుగ్మతలు రుగ్మతలుగానే కొనసాగుతున్నందుకు మనమంతా సిగ్గుపడాలి. ఆయన కవితా చరణాల వెంట నడుస్తూ, అందులో భావం, భావుకత, అంతకు మించి సమాజ శ్రేయస్సుకు ఆయన ఎంత తపించారో అర్థం చేసుకోవాల్సి ఉంది. వారణాసికి చెందిన ఈ కవి ఆలోచనలు హిందువులని, ముస్లింలని, సిక్కులని బాగా ప్రభావితం చేశాయి. ఆయన జీవించిన కాలంలో ఆయనపై దాడులకు దిగిన హిందువులున్నారు, ముస్లింలూ ఉన్నారు. కానీ, ఆయన మరణానంతరం ఆయన తమ వాడేనని ఈ ఇరువర్గాలూ సిగ్గు వదిలేసి ప్రకటించుకున్నాయి. ఆయన మాత్రం తన రచనల్లో అన్ని మతాల మత పిచ్చిని తీవ్రంగా దూషించాడు. కబీర్ ఆలోచనలకు సిక్కు మత గురువు గురునానక్ ప్రభావితుడయ్యాడని చెపుతారు. అందుకే కాబోలు, వారి మత గ్రంథంలో ఆయన ఆలోచనలకు చోటు దొరికింది. విశ్వకవి రవీంద్రుడు కూడా కబీర్ భావాలకు ముగ్ధుడై కొన్నింటిని అనువదించాడు. 'నిజాన్ని బతికించుకుంటేనే మనిషి ప్రశాంతంగా బతకగలడు' అన్నది కబీర్ బోధనల సారాంశం!

వ్యాసకర్త: కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు గ్రహీత, జీవశాస్త్రవేత్త.

★

కవిత్వం

అయ్యా దొరా..!!

ఒకతూరి ఇట్లా సూడండి
తిట్లను పుట్లు పుట్లు పోగేసి
మైకులకు మూతులానిస్తిరి
ఎకసెక్కాల ఇసుర్లను
ఒకరిపైనొకరు సల్లుకుంటా
ఏలుబడిని ఏమార్చితిరి
పెద్ద పెద్ద అచ్చురాలకు రంగులేసి
లక్షణంగా భుజాలెగరేస్తిరి
గచ్చునగాయాటలన్నీ
గుచ్చి గుచ్చి సూపెడ్తా
బుల్లితెరకు దండలేసి సూస్తిరి
అయ్యా దొరా
ఈడ ఈడ్చలేని భారంతో
రాష్ట్ర శరీరం సాగిలపడినాది
కాయింత సూపు సారించండి
కుదింపులు మదింపులంటూ
అదిలింపులకు దారేస్తిరి
అక్కడ ఇక్కడ చేయి సాపి
గాలాన్కి బతుకుల్ని తగిలిస్తిరి
యాడనో యాలాడే ద్రాక్షకు
చేతులు సాపి తినమంటిరి
ఈడ దేకనీకి నయాపైసా లేదు
కదల్దానికి ఇసుమంత ఊపిర్లేదు
గద్దెనెక్కినకాడనుంచి
గెద్దెలు ఇనడాన్కే సాలాయే
నేల బతుకులు మారకపాయే
అయ్యా దొరా
ఇంగైనా మట్టి మనిషి వైపు
కన్నెత్తి నేరుగా సూడండి
అలసిన బతుకులకింత
గంజి పోసే యత్నం సేయండి

- నరెద్దుల రాజారెడ్డి
ఫోన్: 9666016636

'నాడు - నేడు'తో మౌలిక వసతులు : మేరుగ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

నాడు - నేడు పథకం ద్వారా పాఠశాలలు, రెసిడెన్సియల్ పాఠశాలలు, కాలేజీలకు నూతన భవనాలతోపాటు మౌలిక వసతులు అందుబాటులోకి వచ్చాయని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. విశాఖలోని ప్రభుత్వ అతిథి గృహంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇప్పటికే సాంఘిక సంక్షేమ హాస్టళ్ళు, ఎస్‌సి కార్పొరేషన్, రెసిడెన్సియల్ పాఠశాలలు, కళాశాలల్లో విద్య, వసతి, మధ్యాహ్న భోజనం తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించామని తెలిపారు.

బువ్వకు కష్టమే..!

- ఆహారం, ఎరువుల సబ్సిడీలకు రూ.1.40 లక్షల కోట్ల కోత
- గతేడాదితో పోలిస్తే 26 శాతం తగ్గింపు,
- రూ. 3.7 లక్షల కోట్లకు కుదిస్తూ బడ్జెట్ అంచనా
- ప్రభుత్వ అధికారిక వర్గాల నుంచి సమాచారం

న్యూఢిల్లీ : కేంద్రంలోని మోడీ పాలనలో దేశంలోని ఎందరో పేదలు ఇప్పటికీ సరైన తిండి దొరకక ఆకలితో అలమటిస్తున్నారు. ఇటు రైతన్నలకు కావాల్సిన ఎరువులూ లభించడం కష్టంగా మారింది. ఇలాంటి తరుణంలో ఆహార రాయితీలు, ఎరువుల సబ్సిడీలపై కోతకు మోడీ ప్రభుత్వం సిద్ధమవుతున్నట్టుగా తెలుస్తున్నది. గతేడాదితో పోలిస్తే రాబోయే ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్‌ను కుదించడానికి చర్యలు తీసుకుంటున్నట్టు సమాచారం. కరోనా సమయంలో పెరిగిన ఆర్థిక లోటును ఈ కోతలతో భర్తీ చేసుకోవడానికి మోడీ సర్కారు చర్యలు తీసుకుంటున్నట్టుగా వార్తలు అందుతున్నాయి. ఆహారం, ఎరువుల సబ్సిడీలపై వ్యయాన్ని ఏప్రిల్ నుంచి ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరంలో రూ.3.7 లక్షల కోట్లకు తగ్గించాలని భారత్ లక్ష్యంగా పెట్టుకున్నది. ఈ విషయాన్ని ఇద్దరు ప్రభుత్వాధికారులు వెల్లడించడం గమనార్హం.

ఈ ఆర్థిక సంవత్సరంలో భారత మొత్తం బడ్జెట్ వ్యయంలో (రూ.39.45 లక్షల కోట్లు) ఎనిమిదో వంతు ఆహారం, ఎరువుల సబ్సిడీలు మాత్రమే ఉన్నాయి. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఆహార సబ్సిడీల కోసం సుమారు రూ.2.3 లక్షల కోట్ల బడ్జెట్‌ను ప్రభుత్వం అంచనా వేస్తున్నదనీ, ప్రస్తుత సంవత్సరం మార్చి 31 వరకు ఇది రూ.2.7 లక్షల కోట్లుగా ఉన్నదని ఆ ఇద్దరు అధికారులు తెలిపారు. ఈ ఏడాది దాదాపు రూ.2.3 లక్షల కోట్లతో పోల్చితే ఎరువుల సబ్సిడీలపై ఖర్చు దాదాపు రూ.1.4 లక్షల కోట్లకు తగ్గుతుందని చెప్పారు.

ఉచిత ఆహార పథకానికి దెబ్బ

కేంద్ర ఆహారం, ఎరువుల మంత్రిత్వ శాఖలు దీనిపై వెంటనే స్పందించలేదు. ఆర్థిక మంత్రిత్వ శాఖ అయితే, వ్యాఖ్యానించడానికి నిరాకరించింది. పొదుపులో భాగంగా కోవిడ్-19 నాటి ఉచిత ఆహార పథకం ముగింపునకు వస్తుందనీ, ఇది తక్కువ ఖర్చుతో కూడి ప్రోగ్రామ్‌తో భర్తీ చేయబడుతుందని సదరు అధికారులు వెల్లడించడం గమనార్హం. 2024లో సార్వత్రిక ఎన్నికలు జరగనుండగా, వరుస రాష్ట్రాల ఎన్నికలతో పేదలకు అందుబాటులో ఉండే ఉచిత రేషన్‌లను కేంద్రం సగానికి తగ్గిస్తుందని చెప్పారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి జిడిపిలో 6.4 శాతం లక్ష్యంగా పెట్టుకున్న ఆర్థిక లోటును కట్టడి చేసేందుకు ప్రభుత్వం ఆసక్తిగా ఉన్నదని తెలుస్తున్నది. ఇది గత దశాబ్దంలో సగటున 4 శాతం నుంచి 4.5 శాతం కంటే ఎక్కువగా ఉన్నది.

ముడి చమురు ధరలు తగ్గాయన్న అంచనాలు, ఎరువుల కంపెనీల కోసం ప్రభుత్వం సవరించిన గ్యాస్ సేకరణ విధానం ఈనెల ప్రారంభంలో అమల్లోకి వచ్చినందున ఎరువుల సబ్సిడీ తగ్గింపునకూ కారణమని అధికారులు చెప్పారు. ఈ విషయాలు వెలుగు చూడటంతో, రాబోయే బడ్జెట్ సమావేశాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేయబోయే ప్రకటనకు ప్రాధాన్యత సంతరించుకున్నదని నిపుణులు చెప్పారు.

'సబ్సిడీలలో కోత పెట్టొద్దు'

మోడీ సర్కారు తన ఆర్థిక లోటు భర్తీ చేసుకోవడానికి పేద, మధ్య తరగతి ప్రజలు, రైతులపై భారం మోపడానికి సిద్ధమవుతున్నదని సామాజిక కార్యకర్తలు, రాజకీయ విశ్లేషకులు విమర్శించారు. కార్పొరేట్లు, బడా వ్యాపారవేత్తలకు రుణ మాఫీలు ప్రకటించే కేంద్రం.. ఆహార, ఎరువుల సబ్సిడీలలో కోతలకు దిగొద్దని కోరారు. కరోనా సంక్షోభ కాలంలో మోడీ సర్కారుకు ముందు చూపు లోపించిన కారణంగానే ఈ పరిస్థితులు వచ్చాయని చెప్పారు.

ముగిసిన తులసీరావు అంత్యక్రియలు

- రైతు బాంధవుడిని కోల్పోయాం : సిఎం

ప్రజాశక్తి - యలమంచిలి (అనకాపల్లి జిల్లా)

తులసీరావు పార్థివదేహం వద్ద నివాళులర్పిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి

విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి తులసీరావు అంత్యక్రియలు గురువారం అనకాపల్లి జిల్లా యలమంచిలిలో ముగిశాయి. అంతకుముందు గురువారం మధ్యాహ్నం హెలీకాప్టర్‌లో యలమంచిలికి చేరుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తులసీరావు పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఒక మంచి రైతు బాంధవుడిని కోల్పోయామని విచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సిఎం వెంట మంత్రులు బొత్స సత్యనారాయణ, గుడివాడ అమరనాథ్, ముఖ్య నేతలు వైవి.సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి, ముత్తంశెట్టి శ్రీనివాసరావు, దాడి వీరభద్రరావు, కన్నబాబురాజు, అదీప్‌రాజ్, కరణం ధర్మశ్రీ, బాబూరావు, పంచకర్ల రమేష్‌బాబు తదితరులు ఉన్నారు. టిడిపి నేతలు పప్పల చలపతిరావు, బుద్ధ నాగజగదీష్, ప్రగడ నాగేశ్వరరావు నివాళులర్పించిన వారిలో ఉన్నారు. తులసీరావు మృతికి సంతాపంగా యలమంచిలి మెయిన్‌రోడ్డులోని షాపులన్నింటినీ వ్యాపారులు స్వచ్ఛందంగా మూసివేశారు.

ఎమ్మెల్యే మేకపాటికి నిరసన సెగ

- విద్యార్థులతో పూలు చల్లించుకోవడంపై విమర్శలు

ప్రజాశక్తి - మర్రిపాడు

నెల్లూరు జిల్లా ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డికి నిరసన సెగ తగిలింది. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం మర్రిపాడు మండలం చాబోలులో పర్యటించారు. తన పాదాల ముందు ప్రాథమిక పాఠశాల విద్యార్థులచే పూలు చల్లించుకోవడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. సంక్షేమ పథకాలు అందకనే, అందినట్టు కరపత్రాలు పంపిణీ చేయడంతో ఎమ్మెల్యే పై మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒక్క పనీ చేయలేదంటూ నిలదీశారు.

వైస్సార్ రైతు భరోసా రాకున్నను అందినట్లు కరపత్రాల్లో చూపించడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. గృహ నిర్మాణ బిల్లులు ఇప్పటికి రాకపోవడంతో ఇంటి నిర్మాణం మధ్యలోనే ఆగిపోయిందని ఎమ్మెల్యే ముందు పలువురు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. వారందరికీ సమాధానాలు చెప్పలేక అక్కడి నుంచి ఎమ్మెల్యే జారుకున్నారు. ప్రశ్నించిన మహిళలు, మీడియా వారిపై ఎమ్మెల్యే అనుచరులు దౌర్జన్యానికి దిగారు.

ఎర్ర చందనం అమ్మకాలకు కేంద్రం అనుమతి

పిసిసిఎఫ్ మధుసూదనరెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎర్ర చందనం అమ్మకాల ద్వారా ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో ఆదాయం తీసుకొచ్చేందుకు అన్ని చర్యలూ తీసుకుంటున్నామని అటవీశాఖ ప్రధాన సంరక్షణాధికారి మధుసూదనరెడ్డి అన్నారు. గురువారం అటవీశాఖ ప్రధాన కార్యాలయంలో ఎర్రచందనం కొనుగోలుదార్లతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం వద్ద ఉన్న చందనం అమ్మకానికి ముందే బయ్యర్లతో సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయన ఎలిపారు. ఆంధ్రప్రదేశ్ అభ్యర్థన మేరకు కేంద్రం 6300 టన్నుల ఎర్రచందనం అమ్మకానికి అనుమతి ఇచ్చిందని వివరించారు.

ఈ మేరకు అటవీశాఖను ఏజెంట్ ఫర్ సేల్ అండ్ ఎక్స్‌పోర్ట్‌గా ఏపి ప్రభుత్వం అపాయింట్ చేసిందని పేర్కొన్నారు. మొత్తం అమ్మకాలు ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చేస్తుందని వివరించారు. దీనికోసం గ్లోబల్ టెండర్లు ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి నెలాఖరులో అమ్మకాలు నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. పూర్తిస్థాయి పారదర్శకంగా ఈ అమ్మకాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఇండియా, హాంకాంగ్ దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. అధికారులు ఖజారియా, సిజిఎం రేవతి, జనరల్ మేనేజర్ గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పోలవరం నిర్వాసితుల ధర్నా

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం (ఏలూరు జిల్లా)

ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నిర్వాసితులు

పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సర్వం త్యాగం చేసిన నిర్వాసితులను గాలికి వదిలేయడం దుర్మార్గమని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.రవి అన్నారు. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట గురువారం పోలవరం నిర్వాసితులు ధర్నా చేపట్టారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సంఘం, ఎపి గిరిజన సంఘం, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని తెలిపారు. 15 ఏళ్లుగా పోలవరం ప్రాజెక్టు నిర్మిస్తున్నారని, అధికారంలోకి వచ్చిన ప్రతిఒక్కరూ ప్రాజెక్టును పూర్తి చేస్తామంటూ చెబుతున్నారే తప్ప నిర్వాసితులకు పునరావాసం, పరిహారం కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. నిర్వాసితుల త్యాగాల పునాదులపై పోలవరం ప్రాజెక్టు నిర్మిస్తున్నామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పదేపదే చెబుతూ వారిని గాలికి వదిలేశారని విమర్శించారు. 2022లో గోదావరి వరదలను ప్రామాణికంగా తీసుకుని ఆ గ్రామాలకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిర్వాసితులను తరలించే నాటికి పరిహారం పూర్తి చేసి తరలించాలని 2013 భూ సేకరణ చట్టం స్పష్టంగా చెబుతుందన్నారు. అధికారుల, పాలకుల మెప్పు కోసం గ్రామాల నుంచి నిర్వాసితులను ఖాళీ చేయిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను, వరదల సమయంలో ఇచ్చిన హామీని జగన్ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.జీవరత్నం అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాసితులు, నాయకులు పాల్గొన్నారు.

ఇక గుజరాత్‌లో నిరసనలపై ఉక్కుపాదం!

- గుజరాత్ పోలీసులకు మరిన్ని అధికారాలిచ్చే బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ : నిరసనకారులు, ఆందోళనకారులపై పోలీసులు మరిన్ని కఠిన చర్యలు తీసుకునేందుకు వీలుగా గత ఏడాది మార్చిలో గుజరాత్ అసెంబ్లీ ఆమోదించిన బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. స్థానిక న్యాయస్థానాల నుంచి రాతపూర్వక హామీ పొందకుండా నిరసన తెలిపే వారిపై కేసులు నమోదు చేసే అధికారాన్ని పోలీసులకు కొత్త చట్టం కల్పిస్తుంది. గతేడాది మార్చిలో గుజరాత్ అసెంబ్లీ ఈ బిల్లుని ఆమోదించింది. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (గుజరాత్ సవరణ) బిల్లు 2021 సెక్షన్ 144 ప్రకారం.. నిషేధిత ఉత్తర్వులను ఉల్లంఘించడం అనేది ఐపిసిలోని సెక్షన్ 188 కింద గుర్తించదగిన నేరంగా పరిగణించబడుతుంది. గుజరాత్ ప్రభుత్వం, పోలీస్ కమిషనర్లు, జిల్లా మెజిస్ట్రేట్‌లు సెక్షన్ 144 ప్రకారం నిషేధిత ఉత్తర్వులు జారీ చేసే అధికారాలను కలిగి ఉంటారు. అరెస్ట్ వారెంట్ లేకుండా ఆందోళనకారులను అరెస్ట్ చేయడంతోపాటు కేసు నమోదు చేయవచ్చు. నిందితులకు గరిష్ఠంగా ఆరు నెలల జైలుశిక్ష విధించే అవకాశం ఉంటుంది. గుజరాత్ ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లు ప్రజాసమస్యలపై పోరాడే గొంతులను నొక్కేందుకు ఉద్దేశించినదని పలు పార్టీలు, ప్రజాసంఘాలు విమర్శించాయి. ఈ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం లభించడం దురదృష్టకరమని వ్యాఖ్యానించాయి. ఇటువంటి నిరంకుశ చట్టాలను తిప్పికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చాయి.

ఢిల్లీని వణికిస్తున్న చలి

- 3 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీని చలి వణికిస్తోంది. గురువారం ఉదయం ఢిల్లీలో కనిష్ట ఉష్ణోగ్రత సీజన్‌లో అత్యల్పంగా మూడు డిగ్రీలకు పడిపోయింది. గత రెండేళ్లలో జనవరిలో ఢిల్లీలో నమోదైన అత్యంత కనిష్ట ఉష్ణోగ్రత ఇదేనని అధికారులు తెలిపారు. ఢిల్లీలో బుధవారం కనిష్ట ఉష్ణోగ్రత 4.4 డిగ్రీలుగా ఉండగా, మంగళవారం 8.5 డిగ్రీలుగా ఉంది. తీవ్రమైన చలిగాలులకు ఢిల్లీ ప్రజలు నివాసాలకే పరిమితమయ్యారు. దట్టమైన పొగమంచు కమ్మేయడంతో గురువారం ఉదయం 5.30 గంటలకు విజిబిలిటీ 50 మీటర్లుగా నమోదైందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) తెలిపింది.

అమ్మఒడి, విద్యా కానుకపైనే ఫోకస్

- బడ్జెట్‌పై పాఠశాల విద్యా శాఖ కసరత్తు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అమ్మఒడి, విద్యా కానుక పథకాలపైనే ప్రధానంగా దృష్టి సారించి ఈ ఏడాది బడ్జెట్‌లో కేటాయింపులు జరిగిలే పాఠశాల విద్యా శాఖ కసరత్తు చేస్తోంది. మార్చిలో జరగనున్న బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగంలో పాఠశాల విద్యకు సంబంధించి దృష్టిసారించాల్సిన అంశాలకు తుదిరూపునిస్తోంది. ఇందుకు సంబంధించిన క్షేత్రస్థాయి గణాంకాలను పాఠశాల విద్యాశాఖ సేకరిస్తోంది. అందుబాటులో ఉన్న ప్రభుత్వ గణాంకాల ప్రకారం.. 2022-23లో 71,74,520 మంది పాఠశాల విద్యార్థులున్నారు. పాఠశాల విద్యాశాఖ పరిధిలో మొత్తం 58,952 పాఠశాలలు ఉండగా, వీటిలో 44,703 ప్రభుత్వ అధీనంలో ఉన్నాయి. ఎయిడెడ్ పాఠశాలలు 910, ప్రైవేట్ పాఠశాలలు 13,339 ఉన్నాయి.

జగనన్న అమ్మఒడి ద్వారా రూ.15 వేలు చొప్పున 2019-20లో 42,33,098 మంది తల్లులకు రూ.6349.6 కోట్లు, 2020-21లో 44,48,865 మంది తల్లులకు రూ.6,673.4 కోట్లు, 2021-22లో 42,62,419 మంది తల్లులకు రూ.6393.6 కోట్లు చొప్పున ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. 'నాడు-నేడు' మొదటి దశలో 15,715 పాఠశాలలకు రూ.3,669 కోట్లు ఖర్చు చేయగా, రెండో దశలో 22,344 పాఠశాల లకు రూ.8 వేల కోట్లు ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. జగనన్న విద్యా కానుక ద్వారా మూడు జతల యూనిఫాం, జత బూట్లు, రెండు జతల సాక్సులు, టెక్స్, నోట్ పుస్తకాలు, స్కూల్ బెల్ట్, మూడు మాస్కులను ప్రభుత్వం అందిస్తున్న సంగతి తెలిసిందే. ఇందుకోసం 2020-21లో 42,34,322 మంది విద్యార్థులకు రూ.648.10 కోట్లు, 2021-22లో 47,32,064 మంది విద్యార్థుల కోసం రూ.789.21 కోట్లు, 2022-23లో 45,14,687 మందికి రూ.886.69 కోట్లు నిధులు వెచ్చించారు. జగనన్న అమ్మఒడి కింద ఇస్తున్న రూ.15 వేలల్లో మరుగుదొడ్ల నిర్వహణ కోసం ఒక్కో విద్యార్థి నుంచి రూ.వెయ్యి చొప్పున రెండేళ్లల్లో రూ.871.13 కోట్లు ప్రభుత్వం తిరిగి వసూలు చేసింది. 2022-23లో పాఠశాలల నిర్వహణ నిధి పేరుతో అమ్మఒడి నుంచి మరో రూ.వెయ్యి అదనంగా వసూలు చేయడంతో రూ.349.76 కోట్లు వసూలు చేసింది. గతేడాది ఆగస్టులో నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)కు 4,07,329 మంది దరఖాస్తు చేసుకోగా 2,01,702 మంది అర్హత సాధించారు. పాఠశాల విద్యలో ప్రవేశపెట్టిన ఆరు రకాల పాఠశాలలను కూడా ఈ దఫా బడ్జెట్ ప్రసంగంలో కీలకంగా ప్రస్తావించనున్నట్లు తెలిసింది. పాఠశాలల విలీనం ద్వారా 4,421 మంది ఎస్జిటిలకు, 998 మంది స్కూల్ అసిస్టెంట్ టీచర్లకు పదోన్నతి కల్పించారు. ఈ వివరాలన్నీ బడ్జెట్ ప్రసంగంలో పేర్కొనే వీలుంది.

దక్షిణమధ్య రైల్వే

మమ్మల్ని @SCRailwayindia ద్వారా అనుసరించవచ్చు. ద.మ రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చు.

బహిరంగ ఇ-టెండరు ప్రకటన నం. డిఆర్ఎం/వర్క్స్/బిజడ్ఎ/01/2023 తేది: 05.01.2023 PUB/0012

భారత రాష్ట్రపతి తరపున, క్రింది సంతకందారు దిగువ పనుల కొరకు ప్రతి పనికి ఎదురుగా పేర్కొన్న తేదీన మరియు 15-00గం.ల వరకు ఇ-టెండర్లు కోరబడుచున్నవి.

క్ర.సం.: 1, టెండరు నం.: ఇ-02-నార్త్-బిజడ్ఎ-2023, **పని వివరాలు: పని పేరు:** విజయవాడ డివిజన్: బిజడ్ఎ-వివిఎస్‌కెపి సెక్షన్: సీనియర్ డిఇఎన్/నార్త్/బిజడ్ఎ వారి ఎడిఇఎన్/ఆర్‌జెవై సబ్-డివిజన్ లో ప్రతిపాదిత సెఫ్టీ సంబంధిత ట్రాక్ నిర్వహణ పనులు మరియు ఇతర చిన్నపాటి పనులు., **పూర్తిచేయు కాలవ్యవధి:** 12 (పన్నెండు) నెలలు, **టెండరు విలువ:** రూ.4,28,17,239/-, **ధరావత్తు:** రూ.3,64,100/-, **ముగింపు తేది:** 20.01.2023.

క్ర.సం.: 2, టెండరు నం.: ఇ-03-నార్త్-బిజడ్ఎ-2023, **పని వివరాలు: పని పేరు:** విజయవాడ డివిజన్: బిజడ్ఎ-వివిఎస్‌కెపి సెక్షన్: సీనియర్ డిఇఎన్/నార్త్/బిజడ్ఎ వారి ఎడిఇఎన్/ఎస్ఎల్ఒ సబ్-డివిజన్ లో ప్రతిపాదిత సెఫ్టీ సంబంధిత ట్రాక్ నిర్వహణ పనులు మరియు ఇతర చిన్నపాటి పనులు., **పూర్తిచేయు కాలవ్యవధి:** 12 (పన్నెండు) నెలలు, **టెండరు విలువ:** రూ.6,27,84,329/-, **ధరావత్తు:** రూ.4,63,900/-, **ముగింపు తేది:** 20.01.2023.

క్ర.సం.: 3, టెండరు నం.: ఇ-01-సౌత్-బిజడ్ఎ-2023, **పని వివరాలు: పని పేరు:** విజయవాడ డివిజన్: బిజడ్ఎ-జిడిఆర్ సెక్షన్: సీనియర్ డిఇఎన్/సౌత్/బిజడ్ఎ వారి ఎడిఇఎన్/ఎన్ఎల్ఆర్ సబ్-డివిజన్ లో ఎస్ఎస్ఇ/పి.వే/జిడిఆర్, ఎన్ఎల్ఆర్, బిటిటిఆర్ సెక్షన్లలో ప్రతిపాదిత సెఫ్టీ సంబంధిత ట్రాక్ నిర్వహణ పనులు., **పూర్తిచేయు కాలవ్యవధి:** 12 (పన్నెండు) నెలలు, **టెండరు విలువ:** రూ.4,75,72,506/-, **ధరావత్తు:** రూ.3,87,900/-, **ముగింపు తేది:** 20.01.2023.

క్ర.సం.: 4, టెండరు నం.: ఇ-02-సౌత్-బిజడ్ఎ-2023, **పని వివరాలు: పని పేరు:** విజయవాడ డివిజన్: బిజడ్ఎ-జిడిఆర్ సెక్షన్: సీనియర్ డిఇఎన్/సౌత్/బిజడ్ఎ వారి ఎడిఇఎన్/ఒజిఎల్ సబ్-డివిజన్ లో ఎస్ఎస్ఇ/పి.వే/కెవిజడ్, ఎస్‌కెఎం, ఒజిఎల్ సెక్షన్లలో ప్రతిపాదిత సెఫ్టీ సంబంధిత ట్రాక్ నిర్వహణ పనులు., **పూర్తిచేయు కాలవ్యవధి:** 12 (పన్నెండు) నెలలు, **టెండరు విలువ:** రూ.5,05,75,701/-, **ధరావత్తు:** రూ.4,02,900/-, **ముగింపు తేది:** 20.01.2023.

క్ర.సం.: 5, టెండరు నం.: ఇ-01-సెంట్రల్-బిజడ్ఎ-2023, **పని వివరాలు: పని పేరు:** విజయవాడ డివిజన్: బిజడ్ఎ-వివిఎస్‌కెపి సెక్షన్: ఎడిఇఎన్/ఇఇ సబ్-డివిజన్ లో ఎస్ఎస్ఇ/పి.వే/ఎన్‌జడ్‌డి& ఇఇ సెక్షన్లలో ప్రతిపాదిత సెఫ్టీ సంబంధిత ట్రాక్ నిర్వహణ పనులు., **పూర్తిచేయు కాలవ్యవధి:** 12 (పన్నెండు) నెలలు, **టెండరు విలువ:** రూ.3,20,11,876/-, **ధరావత్తు:** రూ.3,10,100/-, **ముగింపు తేది:** 20.01.2023.

క్ర.సం.: 6, టెండరు నం.: ఇ-02-సెంట్రల్-బిజడ్ఎ-2023, **పని వివరాలు: పని పేరు:** విజయవాడ డివిజన్: బిజడ్ఎ-జిడిఆర్ సెక్షన్: ఎడిఇఎన్/బిపిపి సబ్-డివిజన్ లో ఎస్ఎస్ఇ/పి.వే/బిపిపి, ఎన్‌డిఒ& టిఇఎల్ సెక్షన్లలో ప్రతిపాదిత సెఫ్టీ సంబంధిత ట్రాక్ నిర్వహణ పనులు., **పూర్తిచేయు కాలవ్యవధి:** 12 (పన్నెండు) నెలలు, **టెండరు విలువ:** రూ.6,01,24,336/-, **ధరావత్తు:** రూ.4,50,600/-, **ముగింపు తేది:** 20.01.2023.

క్ర.సం.: 7, టెండరు నం.: ఇ-01-ఈస్ట్-బిజడ్ఎ-2023, **పని వివరాలు: పని పేరు:** విజయవాడ డివిజన్: డిఇఎన్/ఈస్ట్/బిజడ్ఎ పరిధి యొక్క ఎడిఇఎన్/లైన్స్/బిజడ్ఎ సబ్-డివిజన్ పరిధిలో ఎస్ఎస్ఇ/పి.వే/నార్త్, సౌత్/బిజడ్ఎ & ఎస్ఎస్ఇ/పి.వే/జిడివి సెక్షన్లలో ప్రతిపాదిత సెఫ్టీ సంబంధిత ట్రాక్ నిర్వహణ పనులు మరియు ఇతర చిన్నపాటి పనులు., **పూర్తిచేయు కాలవ్యవధి:** 12 (పన్నెండు) నెలలు, **టెండరు విలువ:** రూ.4,98,20,296/-, **ధరావత్తు:** రూ.3,99,100/-, **ముగింపు తేది:** 20.01.2023.

క్ర.సం.: 8, టెండరు నం.: ఇ-02-ఈస్ట్-బిజడ్ఎ-2023, **పని వివరాలు: పని పేరు:** విజయవాడ డివిజన్: డిఇఎన్/ఈస్ట్/బిజడ్ఎ పరిధి యొక్క ఎడిఇఎన్/బివిఆర్ఎం సబ్-డివిజన్ పరిధిలో ఎస్ఎస్ఇ/పి.వే/కెకెఎల్ఆర్, బివిఆర్ఎం, టివిఎన్‌కెయు& ఎంటిఎం సెక్షన్లలో ప్రతిపాదిత సెఫ్టీ సంబంధిత ట్రాక్ నిర్వహణ పనులు మరియు ఇతర చిన్నపాటి పనులు., **పూర్తిచేయు కాలవ్యవధి:** 12 (పన్నెండు) నెలలు, **టెండరు విలువ:** రూ.4,83,10,396/-, **ధరావత్తు:** రూ.3,91,600/-, **ముగింపు తేది:** 20.01.2023.

క్ర.సం.: 9, టెండరు నం.: ఇ-03-ఈస్ట్-బిజడ్ఎ-2023, **పని వివరాలు: పని పేరు:** నిడదవోలు బలాస్ట్ డిపో వద్ద 50మి.మీ.ల గేజ్ హార్డ్ & డ్యూరబుల్ మిషన్ క్రష్డ్ స్టోన్ బలాస్ట్ సరఫరాచేయుట మరియు నిలువచేయుట మరియు దానిని మెకానికల్ పద్ధతిన రైల్వే హొపర్స్/ట్రాఫిక్ బలాస్ట్ వ్యాగన్లలోకి లోడ్‌చేయుట., **పూర్తిచేయు కాలవ్యవధి:** 36 (ముప్పై ఆరు) నెలలు, **టెండరు విలువ:** రూ.17,34,33,961/-, **ధరావత్తు:** రూ.10,17,200/-, **ముగింపు తేది:** 31.01.2023.

క్ర.సం.: 10, టెండరు నం.: ఇ-04-ఈస్ట్-బిజడ్ఎ-2023, **పని వివరాలు: పని పేరు:** రాయనపాడు: డబ్ల్యుడబ్ల్యుఎస్/ఆర్‌వైపిఎస్ లో దెబ్బతిన్న వ్యాలే గట్టర్స్, రూఫింగ్ షీట్స్, రెయిన్ వాటర్ డౌన్ పైపులకు మరమ్మత్తులు. **పూర్తిచేయు కాలవ్యవధి:** 9 (తొమ్మిది) నెలలు, **టెండరు విలువ:** రూ.1,55,61,425/-, **ధరావత్తు:** రూ.2,27,800/-, **ముగింపు తేది:** 23.01.2023.

1) ఆసక్తిగల టెండరుదారులు ఏదేని టెండరులో ఏవేని మార్పులు/సవరణలను గమనించుటకు టెండరు ముగింపు తేదీకి ముందు వెబ్‌సైట్: "www.ireps.gov.in"ను దర్శించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్), విజయవాడ.

ఇ-టెండరు ఆహ్వాన ప్రకటన (https://ireps.gov.in) PUB/0013

భారత రాష్ట్రపతి తరపున సిఎఒ (నిర్మాణము), ద.మ.రైల్వే, సికింద్రాబాద్ వారు దిగువ పని కొరకు ఇ-టెండరును ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.: 1, నిట్ నం: 01-సిఎఒ-సి-ఎస్‌సి-2023, తేది: 04.01.2023, **పని పేరు:** ఎస్‌సిఆర్ కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్- గుంతకల్ డివిజన్- గుంటూరు మరియు గుంతకల్ స్టేషన్ల మధ్య ప్రతిపాదిత ట్రాక్ డబ్లింగ్: పాన్యం (మినహా) మరియు కృష్ణమ్మకోన (సహా) మధ్య 6కు చేరువుగా, కి.మీ.272.000 నుండి కి.మీ.282.500 వరకు ఐఆర్ఎస్ జిఇ:0004 స్పెసిఫికేషన్స్, మైనర్ బ్రిడ్జిలు, ఎల్‌సిల కొరకు ఆర్‌యుబిలకు బ్లాంకెటింగ్‌తోనహా ఏర్పాటుచేయుటలో మట్టిపని, మరియు చిన్నపాటి వనులు., **వివరాలు: అంచనా ఖర్చు-** రూ.26,64,65,601.20, **ధరావత్తు:** రూ.14,82,300.00, **పూర్తిచేయు కాలవ్యవధి:** 18 (పద్దెనిమిది) నెలలు. **తెరుచు తేది:** 27.01.2023, 15:00గం.లు.

1) బిడ్ పత్రం మరియు ఇతర వివరాల కొరకు, దయచేసి వెబ్‌సైట్ https://ireps.gov.in కు లాగిన్ చేయగలరు.

2) టెండరుదారులు టెండరు దాఖలుచేయు కాలవ్యవధిలో ఏదైతే టెండరు ముగింపుకు పదిహేను రోజుల కాలవ్యవధిలోగా వారి ఆఫర్లను ఆన్‌లైన్ గా సమర్పించవలెను.

3) టెండరుదారులు టెండరుదారులు ఏవేని సవరణ (ఆన్‌లైన్ ద్వారా మాత్రమే జారీ అవుతాయి)ను టెండరు దాఖలుచేయు కాలవ్యవధి ప్రారంభ తేది వరకు వీక్షించండి.

చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్/కన్‌స్ట్రక్షన్/ సికింద్రాబాద్.

ఇ-టెండరు ఆహ్వాన ప్రకటన (http://ireps.gov.in) PUB/0015

భారత రాష్ట్రపతి తరపున చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ (కన్‌స్ట్రక్షన్), దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు దిగువ పనుల కొరకు సింగిల్ ప్యాకెట్ విధానంలో టెండరింగ్ కొరకు ఇ-టెండరును ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.: 1, నిట్ నం: ఇ(జిఎన్)/సిఎన్/2022-2023 తేది: 02.01.2023, పని పేరు: టెండరు నం. 11-2022-23-ఇ-జిఎన్-సిఎన్, సికింద్రాబాద్ డివిజన్- కాజీపేట్-కొండపల్లి స్టేషన్ల (202.15 కి.మీలు) మధ్య ఎలక్ట్రిఫికేషన్‌తో కాజీపేట్-విజయవాడ మధ్య ప్రతిపాదిత కొత్త మూడవ లైన్- 1. నెక్కొండ-చింతల్‌పల్లి, 2. చింతల్‌పల్లి-వరంగల్ సెక్షన్ల వద్ద ప్రి ఎన్ఐ/ఎన్ఐ పనితో సంబంధించిన వసతుల గూమిటీస్, అరెంజిమెంట్స్, బ్రేక్ ఫాస్ట్/లంచ్/డిన్నర్ మొ॥వాటి ఏర్పాట్లు& అదనపు ఎలక్ట్రికల్ ఏర్పాట్లుతోసహా రైల్వే స్టేషన్ యార్డుల వద్ద లైటింగ్ ఏర్పాట్లు, ఎయిర్ కూలర్స్, ఫ్యాన్లు, షామియానాలు మరియు చైర్స్ మొ॥వాటితోసహా డిజి సెట్స్‌తో తాత్కాలిక అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాచేయుట.

వివరాలు: అంచనా ఖర్చు: రూ.1,29,10,716.00, ధరావత్తు: రూ.2,14,600.00, పత్రం ధర: నిల్, పూర్తిచేయు కాలవ్యవధి: 06 (నెలలు), ముగింపు తేది: 27.01.2023న 15.00గం.లకు.

1) బిడ్ పత్రం మరియు ఇతర వివరాల కొరకు, దయచేసి వెబ్‌సైట్ http://ireps.gov.in ను లాగిన్ చేయండి.

2) ధరావత్తు మరియు టెండరు పత్రం ధర చెల్లింపులను నెట్ బ్యాంకింగ్/ఐఆర్ఇపిఎస్ లో అందుబాటులోని గేట్‌వే చెల్లింపుల సదుపాయం ద్వారా మాత్రమే చెల్లించవలెను.

3) టెండరుదారులు వారి ఆఫర్లను టెండరు దాఖలుచేయు కాలవ్యవధి ఏదైతే టెండరు ముగింపుకు పదిహేను రోజుల కాలవ్యవధిలోగా ఆన్‌లైన్ ద్వారా సమర్పించవలెను.

4) టెండరుదారులు ఏవేని సవరణ (ఆన్‌లైన్ ద్వారా మాత్రమే జారీచేయబడుతాయి)ను టెండరు దాఖలుచేయు కాలవ్యవధి ప్రారంభ తేది వరకు వీక్షించండి.

చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ (కన్‌స్ట్రక్షన్), సికింద్రాబాద్.

A0019

తదుపరి టెండరు నిబంధనలు/ వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైటు http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించండి

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

సంప్రదించాల్సిన చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్సుల బిజినెస్ పార్క్, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ పారెల్, ముంబాయి 400013 సంప్రదించాల్సిన నం. (022) 66069383.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") యొక్క రూల్ 3తో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("యాక్ట్") యొక్క సెక్షన్ 13(2) క్రింద.

ఏదైతే టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (టిసిహెచ్‌ఎఫ్‌ఎల్) యొక్క ఆధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు చట్టం క్రింద మరియు రూల్స్ యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద అధికారాలను అధ్యయనం చేస్తూ రుణగ్రహీత(లు)/సహా-రుణగ్రహీతల(లు)/హామీదారు(లు) (ఒక్కరు లేదా "పత్రం రాసి ఇచ్చినవారిని పరిగణించే వారందరిని)/చట్టబద్ధవారసు(లు)/చట్టబద్ధప్రతినిధు(లు) జాబితా దిగువ ఇవ్వడమైనది, సంబంధిత డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం చెల్లించుటకు, సంబంధిత నోటీసు యొక్క తేది నుండి 60 రోజులలోగా, వివరాల ప్రకారం దిగువన ఇవ్వడమైనది. సదరు నోటీసుల కాపీలు రిజిష్టర్డ్ పోస్ట్ ఎ.డి. ద్వారా పంపించడం జరిగింది మరియు దిగువసంతకందారుడుతో అందుబాటులో ఉంటుంది మరియు సదరు బాండ్ రాసి ఇచ్చినవారసు(లు)/చట్టబద్ధవారసుడు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(లు), కాబట్టి వారి కోరిక మేరకు, సాధారణ కార్యాలయ వేళలో దిగువ సంతకందారుడి నుండి సంబంధిత కాపీని పొందవచ్చు.

పైదానికి అనుసందానంగా, ఇక్కడ నోటీసు ఇవ్వడమేమనగా, మరొక సారి, సదరు బాండ్ రాసి ఇచ్చినవారు(లు)/చట్టబద్ధవారసుడు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(లు) లోను అగ్రిమెంట్ మరియు ఇతర డాక్యుమెంట్‌లు/వ్రాతపూర్వాకాలు చదువుతూ, చెల్లింపులు మరియు/లేదా తెలుసుకున్న తేది నుండి దిగువ కాలమ్ (డి) లో పేర్కొన్న సంబంధిత తేది నుండి దిగువ వివరించిన వడ్డీతో కలుపుకొని సంబందిత పేర్లకు ఎదురుగా దిగువ గుర్తించిన మొత్తాన్ని సంబంధిత నోటీసు/లు తేది నుండి 60 రోజులలోగా టిసిహెచ్‌ఎఫ్‌ఎల్‌కు చెల్లించవలెను, ఒకవేళ, సదరు లోన్ అగ్రిమెంట్ మరియు ఇతర డాక్యుమెంట్లు రాసి ఇచ్చినవారు(లు) ద్వారా అమలు జరిగినట్లయితే. లోను తిరిగిచెల్లించుటకు బకాయిల కొరకు సెక్యూరిటీగా ఉంచబడింది, సదరు బాండ్ రాసి ఇచ్చినవారు(లు) చే టిసిహెచ్‌ఎఫ్‌ఎల్‌కు దిగువ సెక్యూర్డ్ ఆస్తు(లు) తాకట్టుపెట్టబడింది.

క్ర.సం.	లోన్ అకౌంట్ నం.	ఆబ్లిగేటర్(లు)/ చట్టబద్ధ వారసు(లు)/ చట్టబద్ధప్రతినిదు(లు)	దిగువ తేదీ ప్రకారం ఉన్న మొత్తం బకాయిలు	డిమాండ్ నోటీసు తేది మరియు ఎన్‌పిఎ తేది
2	10441068	శ్రీ. ఘట్టమనేని మల్లికార్జునరావు (రుణగ్రహీత) శ్రీమతి. ఘట్టమనేని కృష్ణవేణి (సహ రుణగ్రహీత)	19.12.2022 నాటికి రూ.33,25,458/- (ముప్పై మూడు లక్షల ఇరవై ఐదు వేల నాలుగు వందల యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే)	20.12.2022 & 04-12-2022

సెక్యూర్డ్ అసెట్/స్థిరాస్తి/తనఖా పెట్టిన ఆస్తి యొక్క వివరణ: డీడ్ నం.1836/2004 ప్రకారం: ఏ.పి., గుంటూరు జిల్లా, ఎస్‌ఆర్‌ఓ రేపల్లె-522265, రేపల్లె, ఎమ్ డబ్ల్యు 12, బ్లాక్ 17 వద్ద ఉన్న మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ పరిధిలో 485 1/3 చ.గజాలు. లేదా 408.3 చ.మీటర్లు. సర్వే నం.273/7 లో తూర్పు వైపు సైట్ తో నిర్మాణం అందులో డో.నం.12-17-75, (డో.నం.12-7-73, ఆర్ డబ్ల్యు9, కథేళా రోడ్డు, మూల్యాంకనం నం.10260079217. 12-17-1/70ఎ) మరియు హద్దులు: సరిహద్దులు: తూర్పు: విక్రేత ఆస్తి 84 అడుగులు., దక్షిణం: ఘట్టమనేని వెంకట రమణమ్మ ముందుగా ఇతరులకు అమ్మినది 52 అడుగులు., పడమర: విక్రేత ఇల్లు 84 అడుగులు., ఉత్తరం: మున్సిపల్ రోడ్డు 52 అడుగులు. పైన పేర్కొన్న వాటిలో 485 1/3 చ.గజాలు. విక్రేత ఇతరులకు అమ్మిన 393.70 చ.గజాలు. వైడ్ డాక్ నం.523/2005 మిగిలి ఉన్న పరిధి 91.96 చ.గజాలు. డీడ్ నం.3454/2005 ప్రకారం: ఏపి, గుంటూరు జిల్లా, ఎస్‌ఆర్‌ఓ రేపల్లె 522265, రేపల్లె, ఎమ్‌డబ్ల్యు12, బ్లాక్ 17 వద్ద ఉన్న మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ సర్వే నం.273/3లో తూర్పు వైపు పరిధిలో 88 చ.గజాలు. లేదా 73.92 చ.మీటర్లు., డో.నం.12-17-75, మరియు సరిహద్దులు: తూర్పు: విక్రేత రైస్ మిల్ 95 అడుగులు., దక్షిణం: ఘట్టమనేని వెంకట రమణమ్మ ముందుగా ఇతరులకు విక్రయించినది 8 1/4 అడుగులు., పడమర: విక్రేత సైట్ 95 అడుగులు., ఉత్తరం: మున్సిపల్ రోడ్డు 8 1/4 అడుగులు. పైన నుండి 1 మరియు 2 91.96+88=179.96 చ.గజాలు. రహదారి పొడిగింపు తర్వాత పైన పేర్కొన్న వాటిలో 19.41 చ.గజాలు. వచ్చిన ప్రణాళిక 100 చ.గజాలు. మరియు మిగిలిన 60.55 చ.గజాలు. ఖాళీ స్థలం.

*తదుపరి వడ్డీతో, అదనంగా వడ్డీ సంబంధిత డిమాండ్ నోటీసులో తెలిపిన మరింత ప్రత్యేకంగా వివరించిన రేటు వద్ద, అదనపు వ్యయాలు, ఖర్చులు, చార్జీలు వగైర చెల్లించవలసిన మరియు/లేదా తెలిసినమేర తేదివరకు అనుభవించినవి. ముందు చెప్పి టిసిహెచ్‌ఎఫ్‌ఎల్‌కు చెల్లించుటకు బాండ్ రాసి ఇచ్చినవారసు(లు) విఫలంచెందినట్లయితే, సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద పై సెక్యూర్డ్ అసెట్(లు)/స్థిరాస్తు(లు) ఎదురుగా టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ తదుపరి చర్యలు సిద్ధమవుతుంది మరియు ఖర్చులు మరియు తదుపరి పర్యావసనాలకు బాండ్ రాసి ఇచ్చినవారసు(లు)/చట్టబద్ధవారసు(లు)/చట్టబద్ధప్రతినిధు(లు) వర్తించే నియమాలకు మొత్తం బాధ్యత వహిస్తారు.

బాండ్ రాసి ఇచ్చినవారసు(లు)/చట్టబద్ధవారసు(లు)/చట్టబద్ధప్రతినిధు(లు) టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ వారి ముందస్తు అనుమతి లేకుండా ఏవిధంగాను అమ్ముట, విక్రయించుట లేదా ఇతర ఏ రకంగాను ముందు చెప్పిన సెక్యూర్డ్ అసెట్(లు)/స్థిరాస్తు(లు) బదిలీ చేయడం చట్టం క్రింద నిషేదించబడింది. చట్టం యొక్క నిబంధనలను లేదా దానిపై చేసిన నిబంధనలను ఉల్లంఘించే లేదా ప్రోత్సహించే ఏ వ్యక్తి అయినా చట్టం ప్రకారం అందించిన విధంగా జైలు శిక్ష మరియు/లేదా జరిమానా విధించబడతాయి.

తేది: 06.01.2023, ప్రదేశం: ఆంధ్రప్రదేశ్.

సం/- ఆధీకృత అధికారి, టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ కొరకు

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదు కార్యాలయం చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్సుల బిజినెస్ పార్క్, గనపత్‌రావు కదం మార్గ్, లోయర్ పారెల్, ముంబాయి-400013
శాఖ చిరునామా: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డో.నం: 54-15-4సి/1, 5వ అంతస్తు, అర్‌కె గల్లెరియా, శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీసు రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ భవనం, విజయవాడ-520008

స్థిరాస్తి యొక్క అమ్మకం కొరకు నోటీసు

(సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9(1)తో చదువుతూ రూల్ 8(6) క్రింద)

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) మరియు రూల్ 9(1) తో చదువుతూ సెక్యురిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయం నోటీసు

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (టిసిహెచ్‌ఎఫ్‌ఎల్)కి తనఖాగా ఉంచబడిన స్థిరాస్తిని క్రింద వివరించిన స్థిరాస్తిని గురించి సాధారణ ప్రజలుకు మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత మరియు సహా-రుణగ్రహీత లేదా వారి చట్టపరమైన వారసులు/ప్రతినిధులు (రుణగ్రహీతలు)లకు దీని ద్వారా నోటీసు ఇవ్వడింది. టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ యొక్క ఆధీకృత అధికారి తీసుకున్న స్వాధీనం 21.02.2023న దిగువ పేర్కొన్న రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతలు బకాయిలను రికవరీ చేయడానికి "ఎక్కడ ఉందో అలాగే ఉంది" మరియు "ఉన్నట్లే" మరియు "ఏదైనా ఉంది" ఆధారంగా. రిజర్వ్ ధర మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ దిగువన పేర్కొనబడ్డాయి. ఏదైనా వాయిదా/విక్రయాలు నిలిపివేయబడినప్పుడు, పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్/ఆస్తి దీని ద్వారా విక్రయించబడుతుందని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. ఇ -వేలం 21.02.2023న మ. 2గం.లకు . ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎండి యొక్క డిమాండ్ డ్రాఫ్ట్‌ను కలిగి ఉన్న సీల్డ్ ఎన్వలప్‌ను టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ ఆధీకృత అధికారికి బ్రాంచ్ అడ్రసు: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్, డోర్ నెం. 54.15.4సి/1, 5వ అంతస్తు, ఆర్.కె. గల్లెరియా శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్డు, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008 వద్ద 20.02.2023, సా.5గం.ల లోపు సమర్పించాలి. క్రింద వివరించిన క్లుప్త వివరాల ప్రకారం సురక్షి ఆస్తి/ స్థిరాస్తి విక్రయం "పరిస్థితి ఉన్న చోటనే" ఉంటుంది.

క్ర.సం	లోన్ ఎకౌంట్ నెం. మరియు శాఖ	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు) చట్టపరమైన వారసులు/ న్యాయ ప్రతినిధి/ తనఖాదారు(లు) పేర్లు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వ్ మొత్తం	బయానా
1.	10026119	శ్రీ. బండి వెంకట మహేష్, శ్రీమతి. బండి గంగారత్నం	రూ. 8,95,037/- (ఎనిమిది లక్షల తొంభై మూడు వేల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే)	రూ.6,60,000/- (ఆరు లక్షల అరవై వేల రూపాయలు మాత్రమే)	రూ. 66,000/- (అరవై ఆరు వేల రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి యొక్క వివరణ: పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు రెవెన్యూ డివిజన్, ద్వారకాతిరుమల మండలం, భీమడోలు ఎస్‌ఆర్‌ఓ, రాళ్లకుంట పంచాయతీ, సత్తెన్నగూడెం గ్రామం వద్ద ఉన్న ఆర్.ఎస్.నం.3/1లోని ఖాళీ రెసిడెన్షియల్ సైట్ విస్తీర్ణం 165 చ.గజాలు. లేదా 137.960 చ.మీటర్లు., సబ్ డివిజన్ ఆర్.ఎస్.నంబర్లు. 3/1ఎ, 3/1బి1ఎ2, 3/1బి2, 3/1బి1ఎ1, 3/1బి1బి, ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ ద్వారా ఆమోదించబడిన లే అవుట్ "ఎస్ఎమ్ఆర్ సప్తగిరి సిటీ" లో బేరింగ్ ప్లాట్ నం.171, గుంటూరు వైడ్‌టి.ఎల్.పి.నం.66/2016/ఆర్, మరియు హద్దులు: తూర్పు: 33-0 అడుగులు. వెడల్పు రోడ్డు 33-0' అడుగులు., దక్షిణం: ప్లాట్ నం.172, 45-0'., పడమర: ప్లాట్ నం.143, 33-0' అడుగులు., ఉత్తరం: ప్లాట్ నం.170, 45-0' అడుగులు. ఈ సరిహద్దుల పరిధిలో 165 చ.గజాలు. సైట్‌తో పాటు అన్నీ సౌలభ్య హక్కులు మొదలైనవి.

వేలం వద్ద, సాధారణ ప్రజలు వ్యక్తిగతంగా వారి బిడ్(లు) దాఖలు చేయుటకు ఆహ్వానించడమైనది

రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు) ఈ నోటీసు ప్రచురించిన 30 రోజులలోపు మొత్తం బకాయిలను తదుపరి వడ్డీతో చెల్లించడానికి ఇక్కడ చివరి అవకాశం ఇవ్వబడింది. లేని పక్షంలో స్థిరాస్తి షెడ్యూల్ ప్రకారం విక్రయించబడుతుంది. పైన పేర్కొన్న విధంగా చెల్లించాల్సిన మొత్తం, వడ్డీ మరియు ఖర్చులు (అమ్మకపు ఖర్చుతో సహా) పైన పేర్కొన్న మొత్తాన్ని 'ఆధీకృత అధికారికి టెండర్ చేస్తే ఇ వేలం నిలిపివేయబడుతుంది లేదా అటువంటి సురక్షితమైన రుణం, వడ్డీ మరియు ఖర్చులు చెల్లించినట్లు ఇ-వేలం తేదీకి ముందే అతని సంతృప్తికి రుజువు ఇచ్చినట్లయితే.

ఏ అధికారి లేదా ఇతర వ్యక్తి, ఈ అమ్మకానికి సంబంధించి ఏ విధమైన విధిని కలిగి ఉన్నా, అయితే, ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వేలం వేయాలి, అమ్మిన ప్రవచనంలో ఆసక్తిని సంపాదించడానికి కొనుగోలుదారుడు ప్రయత్నిస్తాడు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో సూచించిన షరతులకు లోబడి ఉండవలెను మరియు తదుపరి షరతులు అనుసరించవలెను: నోట్: ఇ-వేలం 21.02.2023న మ.2.00గం.ల నుండి 3.00గం.ల మధ్యన ప్రతి 10 నిమిషాల పొడగింపుతో పోర్టల్ https://bankauctions.in/ ద్వారా జరుగుతుంది.

నియమాలు మరియు నిబంధనలు :

1) దిగువ షెడ్యూల్‌లో ప్రత్యేకంగా పేర్కొన్నట్లుగా క్రింది సంతకందారునికి ఉన్నంత సమాచారం మేరకు సరైనవి, కాని క్రింది సంతకందారుడు ఈ ప్రొక్లేమేషన్‌లో ఏదేని పొరపాటు, మిస్‌స్టేట్‌మెంట్ లేదా లోపానికి సమాధానం ఇవ్వరు. మొత్తం బిడ్ లేదా బిడ్డరుదారుకు ఏదేని వివాదాలు తలెత్తితే, ఆ లాట్ మళ్లీ ఒకసారి వేలం కొరకు ఉంచబడును.

2) ఆస్తిని రిజర్వు ధర కంటే తక్కువ ధరకు విక్రయించబడదు.

3) బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/- (పది వేల రూపాయాలు)

4) ఆస్తి కొనుగోలు కోసం సమర్పించిన అన్ని బిడ్‌లు పైన పేర్కొన్న విధంగా ఎర్నెస్ట్ మనీతో పాటు "టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" కి అనుకూలంగా ఉండే డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా అందించబడతాయి. చెల్లించవలసిన శాఖ చిరునామా: ఎన్ఆఎఫ్‌టి/ ఆర్‌టిజిఎస్/ ఐఎమ్‌పిఎస్ ద్వారా ఇఎమ్‌డి కోసం, దయచేసి ఆధీకృత అధికారిని సంప్రదించండి. వేలం సఫలీకృతంకాని బిడ్డరుదారులకు డిమాండ్ డ్రాఫ్టులు తిరిగిఇవ్వబడును.

5) అధిక్యతగల బిడ్డరుదారు బిడ్‌కు చట్టపరంగా అర్హతపొందినగా అన్నివిధాలా కల్పించిన ఏదేని లాట్ కొనుగోలుదారుగా ప్రకటించబడతారు మరియు తదుపరిగా అతని ద్వారా బిడ్ మొత్తం రిజర్వు ధర కంటే తక్కువగా ఉండరాదు. ఆఫర్‌చేసిన ధర సరిగాలేనట్లుగా స్పష్టంగా కనిపిస్తే అత్యధిక బిడ్ యొక్క క్షీణత అనుమతించుట ఆధీకృత అధికారి యొక్క విచక్షణ మేరకు ఉంటుంది.

6) రికార్డు అయిన కారణాల కొరకు అమ్మకంను వాయిదా వేయుట/నిలుపివేయుట అనునది 'ఆధీకృత అధికారి' యొక్క విచక్షణ మేరకు ఉంటుంది.

7) ఆస్తి యొక్క తనిఖీ 13.02.2023న ఉ.11 గం.ల నుండి సా.5.00గం.ల మధ్యలో చేపట్టవచ్చును.

8) కొనుగోలుదారుగా ప్రకటించబడు వ్యక్తి, సదరు డిక్లేరేషన్ తరువాత వెంటనే, కొనుగోలుచేసిన మొత్తం/బిడ్‌లో ఇరవై ఐదు శాతంను 24 గం.లలోపు **'ఆధీకృత అధికారి'**కి డిపాజిట్ చేయవలెను మరియు సదరు డిపాజిట్ విషయంలో విఫలమైన యెడల, ఆస్తి వెంటనే ప్రైవేట్ ట్రీటి ద్వారా తాజా వేలం/అమ్మకానికి ఉంచబడుతుంది.

9) పై విధంగా చేసిన ప్రారంభ డిపాజిట్ విషయంలో, కొనుగోలు యొక్క మిగిలిన మొత్తంను ఆస్తి అమ్మకం నిర్ధారణ తేది నుండి 15వ రోజున లేదా ఆలోగా ఆధీకృత అధికారి కొనుగోలుదారు చెల్లించవలెను, లేదా ఒకవేళ 15వ రోజు ఆదివారం లేదా ఇతర సెలవు రోజువస్తే, 15వ రోజు తరువాత మొదటి రోజున చెల్లించవలెను.

10) పైన పేర్కొన్న సమయంలో ఏదైన విఫలం చెందితే, ప్రైవేట్ ట్రీటి ద్వారా ఆస్థిని తాజాగా వేలం/విక్రయం జరుపబడును. డిపాజిట్ టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ద్వారా ఇఎండి సహా వదులుకోవాల్సి ఉంటుంది మరియు విఫలమైన కొనుగోలుదారుడు ఆస్థి దావాలు కోల్పోవలసి ఉంటుంది.

11) ఆస్తికి సంబంధించిన **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి తెలిసినంత వరకు ఏదేని రుణాభారాలు వివరాలు: నిల్. ఆస్తికి పెట్టబడిన క్లెయిలు ఏవేని ఉన్నట్లయితే మరియు దీని స్వభావం మరియు విలువపై కలిగియున్న ఏదేని ఇతర తెలిసిన వివరాలు : లేవు. పైవి కాక ఇతరములు ఏవీలేవు.

12) ఏదైనా ఇతర వివరాల కోసం లేదా ఇ-వేలం పై ఆన్ లైన్ శిక్షణ కోసం కాబోయే బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ మెసెర్స్ 4క్లోజర్, బ్లాక్ నం.605 ఎ, 6వ అంతస్తు, మైత్రి వనం కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట, హైదరాబాద్-500038 ద్వారా దీని కార్డినేటర్స్ శ్రీ. యు. సుబ్బారావు, మొబైల్ నం: 8142000061, subbarao@bankauctions.in **లేదా మనిష్ బన్సాల్, ఇ మెయిల్ ఐడి:** Manish.bansal@tatacapital.com **ని సంప్రదించవచ్చు.** ఆధీకృత అధికారి ఫోన్ నెం. 8588983696, దయచేసి మీ ప్రశ్నను వాట్సప్ నెం. 9999078669 లో పంపండి.

13) 1% టిడిఎస్ వర్తింబడును మరియు గరిష్టంగా ప్రకటించిన బిడ్ మొత్తం మీద అత్యధిక బిడ్డర్ ద్వారా చెల్లించబడుతుంది. యజమాని/రుణగ్రహీత(లు) యొక్క పాన్‌లో అత్యధిక బిడ్డర్ ద్వారా పేమెంట్ చెల్లించాల్సిన అవసరం ఉంటుంది మరియు ఒక చలాన్ కాపీ మా కంపెనీకి దాఖలు చేయాల్సి ఉంటుంది.

14) పై వివరాలకు సెక్యూర్డ్ క్రెడిటార్'స్ వెబ్‌సైట్ https://bit.ly/3IgHv7nలో పొందుపరిచిన క్రింది లింక్‌ను చూడవచ్చు.

15. దయచేసి https://www.tatacapital.com/property-disposal.html లింక్‌ని కూడా సందర్శించండి.

దయచేసి గమనించండి- టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ ఈ ఆస్తి అమ్మకం/ వేలం కోసం పేర్కొన్న వేలం భాగస్వామితో పాటు ఏ బ్రోకర్/ఏజెంట్‌ను నిమగ్నం చేయలేదు. ఆసక్తి ఉన్న పార్టీలు ఈ విషయంలో అన్ని సందేహాలు మరియు విచారణల కోసం దిగువ సంతకం చేసిన ఆధీకృత అధికారిని మాత్రమే సంప్రదించాలి.

తేది: 06.01.2023, ప్రదేశం: విజయవాడ.

సం/- ఆధీకృత అధికారి, టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

'మీ తడాఖా' తేలుస్తా

- చంద్రబాబు

ప్రజాశక్తి - కుప్పం (చిత్తూరు జిల్లా)

'కుప్పం ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి, అధికారులను, పోలీసులను చేతిలో పెట్టుకుని పంచాయతీ ఎన్నికల్లో గెలిచారని, ఇకపై మీ తడాఖా తేలుస్తా' అని మంత్రి పెద్దిరెడ్డి తీరుపై మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆగ్రహావేశాలతో తనదైన శైలిలో విమర్శనాస్త్రాలను ఎక్కుపెట్టారు. చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా కుప్పం నియోజకవర్గంలో ఆయన మీడియాతో మాట్లాడారు. జిల్లాలో ఇసుక, మైనింగ్‌పై అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్నారని, మైనింగ్ నిర్వాహకులను బెదిరించి వారి నుంచి రూ.50 కోట్లు అడుగుతారా అని ప్రశ్నించారు. తాను రాజకీయ ముసుగులో ఉండే నేరస్థులతో పోరాటం చేస్తున్నానన్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుంటే వారు అసహ్యించుకుంటున్నారని తెలిపారు. తన పర్యటనను అడ్డుకోవడానికి మీకు ఎవరిచ్చారు అధికారం అని ప్రశ్నించారు. 35 ఏళ్లుగా కుప్పం నియోజకవర్గం నుండి ఏడుసార్లు గెలుపొందానని, ఎనిమిదో సారి తన గెలుపును చూస్తారన్నారు. రౌడీలను ప్రోత్సహిస్తే అదే చివరి రోజులుగా మిగులుతాయన్నారు. 'దోచుకోవడం ప్రజాస్వామ్యం అనుకుంటున్నావు, ఎక్కడి నుంచి వచ్చింది ఇన్ని డబ్బులు నీకు అని పెద్దిరెడ్డిని ప్రశ్నించారు.

చంద్రబాబువి పిచ్చి ప్రేలాపణలు

- పెద్దిరెడ్డి

ప్రజాశక్తి - సదుం (చిత్తూరు జిల్లా)

చంద్రబాబువి పిచ్చి ప్రేలాపణలని, రాజకీయ దిగజారుడు తనంతో మాట్లాడటం చంద్రబాబుకు అలవాటుగా మారిందని మంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. చిత్తూరు జిల్లా సదుం మండలం యర్రాతివారిపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ 'చంద్రబాబు కంటే తాను బలవంతుడినని' ఆయనే ఒప్పుకున్నా రన్నారు. చంద్రబాబే కాదు ఆయన తాతలు దిగి వచ్చినా తన కథ తేల్చడం వారి తరం కాదన్నారు. చంద్రబాబు సిఎంగా ఉన్నపుడూ చిత్తూరు జిల్లాలో తమదే హవా అని అన్నారు. పాల వ్యాపారంలో హెరిటేజ్ కంటే ఎక్కువే పాల ధర ఇస్తున్నానన్నారు. తమ డెయిరీలో కనిష్టంగా 29, గరిష్టంగా 34 ఇస్తున్నామని చెప్పారు. అక్రమ మైనింగ్‌పై చర్యలు తీసుకున్నా ఏడుపేనా? అని ప్రశ్నించారు. 2024 ఎన్నికల్లో ప్రజా తీర్పుతో దుస్తులు పూర్తిగా ఊడిపోయి పిచ్చాసుపత్రికలో చేరాల్సిన పరిస్థితి వస్తుందన్నారు.

ముదినేపల్లిలో వర్షం

- ధాన్యం రక్షించుకునేందుకు రైతుల అవస్థలు

ప్రజాశక్తి - ముదినేపల్లి

ఏలూరు జిల్లా ముదినేపల్లి మండలంలో గురువారం మోస్తరు వర్షం కురిసింది. దీంతో రైతులు ధాన్యాన్ని రక్షించుకునేందుకు ఉరుకు పరుగులు పెట్టారు. తెల్లవారుజామున మండలంలో చినపాలపర్రు, పెయ్యేరు గురజ, వడాలి, అన్నవరం ముదినేపల్లి తదితర గ్రామాల్లో ఈదురు గాలులతో వర్షం కురిసింది. దీంతో మాసూళ్లకు వెళ్లే కూలీలు వాన రాకతో నిలిచిపోయారు. మళ్లీ మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో మండలంలోని పెదపాలపర్రులో వర్షం కురిసింది. దీంతో రైతులు ఖాళీ స్థలాల్లో, కల్లాల్లో, రోడ్ల వెంబడి తేమ శాతం తగ్గించేందుకు అరబెట్టుకున్న ధాన్యాన్ని రాశులుగా చేసి వాటిపై పరదాలు కప్పి ధాన్యం కాపాడుకునేందుకు నానాఅవస్థలు పడ్డారు. అదేవిధంగా కుప్పలు తడిసి ధాన్యం పాయ వచ్చే అవకాశం ఉన్నందున రైతులు కుప్పలపై కూడా పరదాలు కప్పి ధాన్యం తడిసిపోకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ముదినేపల్లి - గుడివాడ రహదారి వెంబడి మార్జిన్‌లో అరబెట్టిన ధాన్యం రైతులు సంచుల్లో ఎత్తి రక్షించుకునేందుకు నానాతంటాలు పడ్డారు. కల్వపూడిసత్రం వద్ద పెదపాలపర్రుకు చెందిన రైతు కృష్ణ అరబెట్టిన ధాన్యం వర్షానికి తడిసిపోవడంతో నానా తంటాలు పడ్డాడు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం తెచ్చిన కొత్త విధానం కారణంగా పంట కోసి, నూర్పిళ్లు చేసి నెల రోజులు కావొచ్చినా నేటికి ధాన్యం కొనే నాధుడు లేకుండా పోయడంటూ కౌలు రైతు శేషుబాబు అవేదన వ్యక్తం చేశాడు. మండల వ్యవసాయశాఖ అధికారి బొర్రా వేణుమాధవ్ ప్రజాశక్తితో మాట్లాడుతూ మండలంలో నూరు శాతం వ్యవసాయ పనులు పూర్తయ్యాయన్నారు. రైతులు పంటను చాల గ్రామాల్లో కుప్పలుగా వేశారన్నారు. పలుచోట్ల రైతులు తేమశాతం తగ్గించేందుకు అరబెట్టిన ధాన్యం వర్షానికి తడిసిపోకుండా రైతులు పరదాలు కప్పి రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.

మావోయిస్టు ప్రభావిత జిల్లాగా మన్యం

ప్రజాశక్తి - మక్కువ (పార్వతీపురం మన్యం జిల్లా)

ఎఒబి ప్రాంతానికి ఆనుకొని ఉన్న ప్రాంతాల్లో మావోయిస్టులు కదలికపై అప్రమత్తంగా ఉండాలని డిఎస్‌పి సుభాష్ సిఆర్‌పిఎఫ్ సిబ్బందికి సూచించారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, రికార్డులను పరిశీలించారు. అనంతరం మావోయిస్టు ప్రాబల్యం గల 5 జిల్లాల జాబితాలో పార్వతీపురం మన్యం జిల్లా ఉండడంతో స్థానిక సిఆర్పిఎఫ్ 198 బెటాలియన్ బృందానికి డిఎస్‌పి తగు సూచనలు చేశారు. సివిల్ పోలీసుల సహాయ సహకారాలు కూడా తీసుకుని ముందుకెళ్లాలన్నారు. మన్యం జిల్లాను మావోయిస్టు లక్ష్యం చేసుకోడానికి గల కారణాలను కూడా ఆయన ఈ సందర్భంగా వివరించారు. ఆంధ్రా - ఒడిశా రాష్ట్రాల మధ్య కుటియా గ్రామాల తగవులతో ఉందని, అలాగే అధిక శాతం గిరిజనులే ఉండడం మావోయిస్టులు తమకు అనుకూలంగా మలచుకొనే ఆస్కారాలు ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే ఉప ముఖ్యమంత్రి కూడా ఈ జిల్లాలోనే ఉండడం, వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని నిత్యం అప్రమత్తంగా ఉండాలన్నారు

తెలుగు నేర్చుకుంటే మేలు..

సిఆర్‌పిఎఫ్ సిబ్బంది తెలుగు భాష నేర్చుకోవడం వల్ల ఎంతో ఉపయోగం ఉందని డిఎస్‌పి వారికి సూచించారు. స్థానిక ప్రజానీకంతో మమేకమయ్యేందుకు ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు. సిఆర్‌పిఎఫ్ డ్రెస్ కోడ్‌కు ఎంతో గౌరవం ఉందన్నారు. కార్యక్రమంలో సాలూరు సిఐ ధనుంజయరావు, స్థానిక ఎస్ఐ పైడిరాజు, సిఆర్పిఎఫ్ కమాండెంట్, సిబ్బంది పాల్గొన్నారు.

జాతర ఏర్పాట్లపై డిఎస్‌పి ఆకస్మిక సందర్శన

శంబర పోలమాంబ జాతర ఏర్పాట్లను పార్వతీపురం డిఎస్‌పి సుభాష్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన చదురుపూడి, వనం గుడి పరిసరాలను పరిశీలించారు. చదురుగుడి వద్ద క్యూలైన్లు ఏర్పాట్లు, తదితర అంశాలపై ట్రస్ట్ బోర్డు చైర్మన్ పూడి దాలినాయుడు, సభ్యులతో కలిసి చర్చించారు. శాంతి, భద్రతలకు సంబంధించిన అంశాలను సిఐ ధనుంజయరావు, ఎస్సై పైడిరాజుకు పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా జాతర కార్యక్రమాలకు ఏ విధమైన ఆటంకాలు లేకుండా ఇప్పటికే 28 మందిపై బైండోవర్ కేసులు పెట్టామని వారు డిఎస్‌పికి తెలిపారు. ఈనెల 10న జరగనున్న సమీక్ష సమావేశంలో లోతుగా చర్చిద్దామన్నారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ సిబ్బంది మురళీకృష్ణ, ఉప సర్పంచ్ వెంకటరమణ పాల్గొన్నారు.

వైసిపి మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వరుదు కళ్యాణి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వైఎస్సార్ కాంగ్రెస్ మహిళా విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎమ్మెల్సీ వరుదు కళ్యాణిని నియమించారు. అలాగే వైసిపి పార్టీ రాష్ట్ర ప్రచార విభాగం అధ్యక్షులుగా ఇద్దరిని నియమించారు. ఆర్ ధనుంజయరెడ్డి, బసిరెడ్డి సిద్దారెడ్డిలను ప్రచారవిభాగం అధ్యక్షులుగా నియమించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి కేంద్రకార్యాలయం ఈ మేరకు గురువారం ఒక ప్రకటనలో తెలిపింది.

పార్టీకే సమన్వయకర్తలు పరిమితం

తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పార్టీ వ్యవహారాలను సమన్వయం చేయడానికే అదనపు సమన్వయకర్తలు ఉంటారని, తాను మాత్రం ప్రభుత్వ పరంగా చేసే కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతానని గుంటూరు జిల్లా తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి అన్నారు. గుంటూరులోని తన కార్యాలయంలో గురువారం ఆమె మీడియాతో మాట్లాడారు. ప్రజల చేత ఎన్నుకోబడిన తనకు రాజ్యాంగం ప్రకారం నియోజకవర్గంపై సంపూర్ణ హక్కులు ఉంటాయన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం స్థానిక ఎమ్మెల్యేగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేయాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. తాడికొండ అదనపు సమన్వయకర్త కత్తెర సురేష్‌ను అధికారులు కలవడంపై ఆమె స్పందిస్తూ తన అధికారాలకు ఇప్పటి వరకు ఎటువంటి ఇబ్బంది లేదన్నారు. తాడికొండలో వైసిపికి చెందిన కొంత మంది బ్లాక్ మెయిలర్స్, అసమ్మతి వాదులు అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఈ విషయం పార్టీ చూసుకుంటుందని పేర్కొన్నారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

దళితులపై దాడిచేస్తే కేసులు పెట్టరా..?

కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అంద్ర మాల్యాద్రి

ప్రజాశక్తి-దగదర్తి (నెల్లూరు)

"దళితుడిపై దాడులు చేసి, హత్యాయత్నం చేస్తే కనీసం కేసు పెట్టరా ? అని పోలీసు అధికారులను కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అంద్ర మాల్యాద్రి ప్రశ్నించారు. ఉచితంగా పెట్రోలు పోయలేదని దళిత యువకుడు తేజపై వైసిపి నేత, ఎంపిటిసి మహేష్ దాడి చేశాడు. తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న యువకుడిని మాల్యాద్రి పరామర్శించి, వివరాలు సేకరించారు. అనంతరం కెవిపిఎస్ బృందం దగదర్తిలోని జక్కా వెంకయ్య విజ్ఞాన కేంద్రంలో స్థానికులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ.. నెల్లూరు జిల్లా దగదర్తి మండలంలోని ఉలవపాళ్ల దగ్గర ఉన్న ఐఒసి పెట్రోల్ బంకులో పనిచేస్తున్న తేజపై బాడిగుడిపాడు వైసిపి ఎంపిటిసి మహేష్ నాయుడు తన డ్రైవర్ మస్తాన్‌తో కలిసి విచక్షణారహితంగా దాడి చేయడం దారుణమన్నారు. దాడి చేసిన వ్యక్తి పై పోలీసులు తూతూ మంత్రంగా కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుని 307కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ.. గతంలో ఉప్పలపాడు గ్రామంలో వేరే వాళ్ల పొలాన్ని తలారి రవి కౌలుకు తీసుకొని సాగు చేస్తుండగా..అదే గ్రామానికి చెందిన వ్యక్తులు పొలాన్ని దున్నేసి, కులం పేరుతో దూషించినా పోలీసులు ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. అనంతరం జక్కా వెంకయ్య విజ్ఞాన కేంద్రం నుంచి స్థానిక తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. నినాదాలు చేయకుండా ర్యాలీ నిర్వహించుకోవాలని పోలీసులు సూచించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్, సిపిఎం, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

పేపర్లు కొనలేని స్థితి !

- నిధుల మళ్లింపుతో పట్టణాభివృద్ధిశాఖలో ఇబ్బందులు
- జిరాక్స్‌లకూ డబ్బులేక అవస్థలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో తొలిసారిగా పట్టణాభివృద్ధిశాఖ దివాళా దిశగా నడుస్తోంది. నిర్వహణా ఖర్చులూ లేక సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. నోటు పుస్తకాలు కాదుకదా, జిరాక్స్ కాపీలు కొనే డబ్బులూ లేక ఇండెంట్ కూడా పెట్టలేదని తెలుస్తోంది. దీనిపై ఉద్యోగులు తీవ్ర అసహనంతో ఉన్నారు. నిర్వహణా ఖర్చుల కోసం నిధులు కేటాయించినా అవి అయిపోయాయి. స్థానిక సంస్థల్లోనూ ఇదే పరిస్థితి ఉన్నప్పటికీ అక్కడ స్థానికంగా ఉన్న లాబీయింగ్‌తో సిబ్బంది నెట్టుకొస్తున్నారు. వడ్డేశ్వరంలోని పట్టణాభివృద్ధిశాఖ డైరెక్టర్ కార్యాలయంలో అయితే పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. డైరెక్టర్ పేషీలోనే జిరాక్స్ తీసుకునేందుకు పేపర్లు కొనలేని పరిస్థితి ఏర్పడింది. చివరకు ఏ4 షీట్లు రెండువైపులా వినియోగించుకోవాల్సిందేనని మౌఖిక ఆదేశాలూ ఇచ్చారు. దీంతో సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవలకాలంలో సంక్షేమ పథకాల అమలు పేరుతో కార్పొరేషన్‌కు సంబంధించిన నిధులనూ, రోజువారీ వస్తున్న ఆదాయాలను ప్రభుత్వ ఖాతాల్లో జమచేస్తున్నట్లు తెలిసింది. అయితే దీనివల్ల రోజువారీ ఇబ్బందులు ఉండకపోయినా నిర్వమణా ఖర్చులకు సంబంధించిన నిధులూ లేవని, ఎ4 షీట్లు కొనేందుకు కూడా రూపాయి లేని పరిస్థితి ఏర్పడిందని కిందిస్థాయి సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు నివేదికలు ప్రింటు తీసి ఇవ్వాలని ఆదేశించినా తీసేందుకు పేపర్లు ఉండటం లేదని చెబుతున్నారు.

31 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ఇద్దరు మోస్ట్ వాంటెండ్ స్మగ్లర్లు అరెస్టు

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం)

వివిధ జిల్లాల్లో దాదాపు 89 కేసులు ఉన్న వాంటెండ్ స్మగ్లర్లను అరెస్టు చేసినట్లు టాస్క్ ఫోర్సు ఎస్‌పి చక్రవర్తి తెలిపారు. వీరి నుంచి 31ఎర్రచందనం దుంగలు, ఆరు సెల్ ఫోన్లు, కారు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ వీరిద్దరూ కడప జిల్లా చాపాడు మండలానికి చెందిన షేక్ చెంపతిలాల్ బాషా (36), షేక్ చంపతి జాకీయర్ (27)లుగా గుర్తించినట్లు తెలిపారు. వీరిద్దరూ సోదరులని, వీరు గత కొన్ని సంవత్సరాలుగా ఎర్రచందనం స్మగ్లింగ్‌కు పాల్పడుతున్నారని తెలిపారు. డిఐజి సెంథిల్ కుమార్ ఆదేశాల మేరకు ఎస్‌పి చక్రవర్తి ఆధ్వర్యంలో సిఐ రామకృష్ణ, ఆర్ఎస్ఐ చిరంజీవులు టీమ్‌గా ఏర్పేడు సమీపంలోని కృష్ణాపురం, మల్లెమడుగు, కరకంబాడి ప్రాంతాల్లో కూంబింగ్ చేపట్టారు. కరకంబాడి ఫారెస్ట్ బీట్ అమర్ రాజా ఫ్యాక్టరీ విన్జియో కంపెనీ వద్ద కారుతో నిలబడి ఉండటాన్ని గమనించారు. వీరిని సమీపించడంతో పారిపోవడానికి ప్రయత్నించారు. ఆర్ఎస్ఐ రాఘవేంద్ర మరికొంత మంది పోలీసులు చుట్టుముట్టి పట్టుకోగలిగారు. వీరిని అంతర్రాష్ట్ర స్మగ్లర్లుగా గుర్తించారు. వీరి నుంచి 31ఎర్రచందనం దుంగలు, కారు స్వాధీనం చేసుకున్నారు. కారులో పోలీసు యూనిఫాంను కూడా కనుగొన్నారు. వీరు పోలీసు యూనిఫాం వేసుకుని స్మగ్లింగ్ కు పాల్పడుతున్నట్లు ఎస్‌పి తెలిపారు. ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్న వాహనాలను హైజాక్ చేసి, ఇతర రాష్ట్రాలకు అమ్మేవారని తెలిపారు. 31ఎర్రచందనం దుంగలు విలువ రూ.20లక్షలు ఉంటుందని తెలిపారు. సమావేశంలో ఆర్ఎస్ఐ సురేష్ కుమార్ రెడ్డి, సీఐలు చంద్రశేఖర్, బాలకష్ణ, రామకృష్ణ, ఎఫ్ఆర్ఒలు, ఎస్ఐ పాల్గొన్నారు.

'ఉండి'వైసిపిలో గ్రూపు విభేధాలు

ప్రజాశక్తి - పాలకోడేరు (తూర్పుగోదావరి)

ఉండి నియోజకవర్గ వైసిపిలో గ్రూపు విభేధాలు మరోసారి తెరపైకి వచ్చాయి. వైసిపి అధికారం చేపట్టిన నాటి నుంచి ఏదో రూపంలో ఈ గ్రూపు విభేధాలు తరచూ బయటపడుతూనే ఉన్నాయి. మరొకసారి ఈ విబేధాలు తెరపైకి రావడానికి కోరుకొల్లు గ్రామంలో పెన్షన్ పంపిణీ వేదికైంది. ఇటీవల నూతనంగా మంజూరైన పెన్షన్ల పంపిణీని గ్రామంలో గురువారం ఏర్పాటు చేశారు. అయితే ఈ కార్యక్రమానికి విచ్చేసిన డిసిసిబి ఛైర్మన్, ఉండి నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి పివిఎల్.నరసింహరాజును రాష్ట్ర అటవీశాఖ అభివృద్ధి డైరెక్టర్, జిల్లా యూత్ విభాగ అధ్యక్షులు మంతెన యోగేంద్రకుమార్(బాబు), గ్రామ వైసిపి నాయకులు అడ్డుకున్నారు. పెన్షన్ల పంపిణీ సమాచారం తమకు లేదంటూ పంపిణీ చేయడం వీలు లేదంటూ పంచాయతీ ఆవరణలో పివిఎల్‌ను అడ్డుకున్నారు. పివిఎల్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. ఈ నేపథ్యంలో అక్కడ ఘర్షణ వాతావరణం ఏర్పడింది. ఇరు గ్రూపులు బాహాబాహీకి దిగాయి. నువ్వు ఎంత అంటే నువ్వు ఎంతనే స్థాయిలో విమర్శలు చేసుకున్నారు. దీంతో స్థానికంగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో అక్కడ ఉన్న పోలీసులు ఇరుగ్రూపులను సముదాయించారు. అయినా ఒక గ్రూపు పెన్షన్ల పంపిణీ కుదరదని గో బ్యాక్ గో బ్యాక్ పిపివిఎల్ అంటూ నినాదాలు చేశారు. దీంతో భారీస్థాయిలో మాటల యుద్ధం జరిగింది. దీంతో పివిఎల్.నరసింహారాజు పెన్షన్లు పంపిణీ చేయకుండానే అక్కడి నుంచి వెనుతిరిగారు. అనంతరం గ్రామ సర్పంచి మంతెన భారతి, పంచాయతీ పాలకవర్గ సభ్యులు కలిసి నూతనంగా మంజూరైన 14 పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు.

జిఒ నం.1ని వెనక్కు తీసుకోవాలి

- డిజిపికి టిడిపి నేత వర్ల లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జిఒ నం.1ని వెంటనే వెనక్కు తీసుకోవాలని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు డిజిపికి గురువారం లేఖ రాశారు. కందుకూరు, గుంటూరు తొక్కిసలాట ఘటనలు చూపి జిఒ నం.1 విడుదల చేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమన్నారు. ఆర్టికల్-19 ద్వారా రాజ్యాంగం ప్రసాదించిన స్వేచ్ఛగా సంచరించే హక్కుకు భంగం కలిగిస్తోందన్నారు. కందుకూరు, గుంటూరులో జరిగిన తొక్కిసలాటకు ప్రధాన కారణం అధికార పార్టీ స్లీపర్ సెల్స్ అని అనుమానిస్తుంటే ఎందుకు విచారణ చేయరని ఆయన ప్రశ్నించారు. కాగా అధికారం చేజారుతుందన్న భయంతోనే జగన్ అరాచకపర్వానికి తెరలేపారని మరో ప్రకటనలో వర్ల విమర్శించారు. ప్రజావ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకు తప్పుడు కేసులు నమోదు చేశారని ఆరోపించారు. కుప్పంలో బుధవారం పోలీసుల ప్రవర్తన రాజ్యాంగ విరుద్ధమని విమర్శించారు. పోలీసుల లాఠీచార్జీలో 20 మంది టిడిపి కార్యకర్తలు, మహిళలకు గాయలయ్యాయని తెలిపారు.

ఇళ్లకు సొమ్ముపై కదలిక

రూ. 358 కోట్లపై గృహనిర్మాణశాఖ మరో లేఖ
కోర్టు జోక్యంతో అధికారుల్లో హడావుడి

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఏళ్ల తరబడి లబ్దిదారులకు చెల్లించాల్సిన ఇళ్ల నిర్మాణ బకాయిలపై అధికారుల్లో మరోసారి కదలిక వచ్చింది. బకాయిల చెల్లింపుల్లో జాప్యంపై మంగళవారమే హైకోర్టు సీరియస్‌కాగా బుధవారమే ఆ నిధుల కోసం గృహ నిర్మాణశాఖ తమ ఉన్నతాధికారులకు లేఖ రాయడం గమనార్హం. మొత్తం రూ.358 కోట్లు విడుదల చేసేందుకు ఆర్థికశాఖను సంప్రదించాలని గృహనిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి ఆ శాఖ ఎండి లేఖ రాసారు. ఇదే అంశంపై ఆర్థిక శాఖతో కూడా సంప్రదించాలని కోరడం గమనార్హం.2016-17 నుంచి 2019-20 వరకు ఎన్టీఆర్ హౌసింగ్ పథకం కింద ఇళ్లు నిర్మించుకున్న వారికి బకాయిలు చెల్లించలేదంటూ సంబంధిత లబ్దిదారులు న్యాయస్థానాన్ని ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఇదే అంశంపై హైకోర్టు తీవ్రంగా స్పందించింది. ప్రస్తుతం వైఎస్ఆర్ గ్రామీణ ఇళ్ల పథకంగా పేరు మారినప్పటికీ పాత లబ్దిదారులకు నిధులు ఇవ్వకపో వడంపై ప్రశ్నించింది. దీనిపై ఈ నెల 18వ తేదీన మరోసారి విచారణ జరగనుంది. దీంతో అధికారులు ఉరుకులు పరుగులపై మరోసారి ప్రతిపాదనలు సిద్ధం చేయడం గమనార్హం. వాస్తవానికి ఈ నిధులపై 2020 సంవత్సరం నుంచే గృహ నిర్మాణశాఖ నుంచి ప్రతిపాదనలు వెళ్తున్నాయి. చివరిగా కోర్టులో కేసు ఉన్న నేపథ్యంలో వారం రోజుల క్రితం (డిసెంబర్ 27న) మరోసారి నిధుల కోసం లేఖ రాసారు. ఇదే అంశాన్ని న్యాయస్థానానికి కూడా తెలిపారు. అప్పట్లో ఇళ్ల నిర్మాణం ప్రారంభించి పూర్తిచేసుకున్న వారికి 2019 ఏప్రిల్ నుంచి నిధులు ఇవ్వలేదని అధికారులు అంగీకరిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కొంతమంది లబ్దిదారులు కోర్టు మెట్లు ఎక్కగా, వారికోసం రాష్ట్ర ప్రభుత్వం కేవలం 19 లక్షలు విడుదల చేసింది. ఆ తరువాత కూడా మరికొంతమంది కోర్టును ఆశ్రయిం చారు. వారికి 22 లక్షల వరకు చెల్లించాల్సి ఉంది. అయితే మొత్తం కథ కోర్టుకు చేరేసరికి చెల్లించాల్సిన మొత్తం 358 కోట్ల వరకు ఉన్నట్లు లెక్క తేలింది. ఈ బిల్లులన్నీ కూడా ప్రస్తుతం ఆర్థికశాఖ వద్దనే పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం.

ఆప్ ప్రభుత్వానికి, ఎల్‌జికి మధ్య మరో వివాదం

న్యూఢిల్లీ : ఢిల్లీ మేయర్ ఎన్నికలకు ముందు ఆప్ ప్రభుత్వానికి, లెఫ్టినెంట్ గవర్నర్ వి.కె. సక్సేనాలకు మధ్య గురువారం మరో వివాదం రాజుకుంది. కొత్తగా ఎన్నికైన మునిసిపల్ కార్పోరేషన్ ఆఫ్ ఢిల్లీ (ఎంసిఎస్)కి పది మంది సభ్యులను నామినేట్ చేసిన అనంతరం బిజెపి కౌన్సిలర్‌ను తాత్కాలిక స్పీకర్‌గా సక్సేనా ప్రకటించారు. ఆప్ సిఫారసును పట్టించుకోకుండా శుక్రవారం జరగనున్న మేయర్ ఎన్నికకు అధ్యక్షత వహించడానికి ముఖేష్ గోయల్‌కి బదులుగా బిజెపి కౌన్సిలర్ సత్య శర్మను ఎల్‌జి తాత్కాలిక స్పీకర్‌గా ఎన్నుకోవడంతో వివాదం రాజుకుంది.

సత్య శర్మ గతంలో తూర్పు ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్‌గా వ్యవహరించారు. ఈ చర్యపై ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ చర్య రాజ్యాంగ విరుద్ధమని మండిపడ్డారు. సక్సేనా ఎన్నికలను ప్రభావితం చేయడానికి ప్రయత్నించడం, ఉద్దేశపూర్వకంగా సభ్యులను ఎన్నుకోవడంతో పురపాలక సంఘం బిజెపికి అనుకూలంగా ఉందని చూపేందుకు యత్నిస్తున్నారని ట్వీట్ చేశారు.

సౌకర్యాలు కల్పిస్తాం.. ఖాళీ చేయండి..

- పూల వ్యాపారులతో మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజ
- రోడ్డుపై పూలేసి వ్యాపారుల నిరసన

ప్రజాశక్తి-హిందూపురం

పురపాలక సంఘం ఆధ్వర్యంలో హిందూపురం పట్టణంలో నూతనంగా నిర్మించిన వాణిజ్య భవన సముదాయంలో సౌకర్యాలు కల్పిస్తామని, వెంటనే ఖాళీ చేయాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజ సూచించారు. గురువారం పట్టణంలోని పశువర్ధక శాఖ డిడి కార్యాలయ ఆవరణలో పూలవ్యాపారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మార్కెట్ నిర్మాణం పూర్తయి ప్రారంభమైనప్పటికీ వ్యాపారులు దుకాణాలను మార్చలేదన్నారు. వెంటనే ఖాళీ చేయాలని, లేనిపక్షంలో శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. దీంతో వ్యాపారులు పూలను రోడ్డుపై పడేసి ఆందోళన చేశారు. అనంతరం ఎమ్మెల్సీ నివాస గృహానికి వెళ్లారు. ఆయన అందుబాటులో లేకపోవడంతో మున్సిపల్ కార్యాలయానికి వచ్చి, మున్సిపల్ ఛైర్‌పర్సన్‌తోపాటు వైస్ ఛైర్మన్ జబీవుల్లాలను కలిసి సమస్యను వివరించారు. తమకు కేటాయించిన స్థలంలో కనీస సౌకర్యాలు లేకపోవడంతోనే ఇప్పటి వరకు మార్కెట్‌లో లావాదేవీలు చేసుకోలేకపోతున్నామనానరు. సౌకర్యాలు కల్పిస్తే వెంటనే మార్కెట్‌లో వ్యాపారాలు చేస్తామని వివరించారు. ఇందుకు ఛైర్‌పర్సన్, వైస్‌ఛైర్మన్ మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన మార్కెట్‌లో పూల వ్యాపారులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, వెంటనే ఖాళీ చేయాలని సూచించారు. అయితే పశువర్ధక శాఖ అధికారులతో చర్చించి మరో రెండు నెలలు గడువు ఇప్పించాలని వ్యాపారులు కోరగా ఇప్పటికే చాలాసార్లు వారితో గడువు ఇప్పించామని, రూ.కోట్లు ఖర్చు చేసి మార్కెట్ నిర్మిస్తే వ్యాపారులు చేసుకోకపోతే ఎలా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

'కందుకూరు' ఘటనలో టిడిపి నాయకులు అరెస్టు

ఇంటూరి నాగేశ్వరరావు,

ఇంటూరిరాజేష్

ప్రజాశక్తి - కందుకూరు (నెల్లూరు)

ఇటీవల నెల్లూరు జిల్లా కందుకూరులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వహించిన సభలో జరిగిన తొక్కిసలాటలో ఎనిమిది మంది మృతికి కందుకూరు తెలుగు దేశం పార్టీ ఇన్‌ఛార్జి నాగేశ్వర రావు, నెల్లూరు పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ కారణమని భావిస్తూ పోలీసులు వారిని హైదరా బాద్‌లో అరెస్టు చేశారు. చంద్రబాబు సభకు నాగేశ్వరరావు, రాజేష్ ఇద్దరూ భారీ ఏర్పాట్లు చేశారు. సభ నిర్వహణకు వీరిద్దరూ కారకులుగా భావించి పోలీసులు అరెస్టు చేశారు.

ఎసిబి పునర్వ్యవస్థీకరణ

రేంజ్‌లకు జిల్లాల కేటాయింపు • ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

జిల్లాల విభజన నేపథ్యంలో అవినీతి నిరోధకశాఖను కూడా పునర్వ్యవస్థీకరిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం 13 జిల్లాల్లో ఉన్న రేంజ్ కార్యాలయాలను కొత్త జిల్లాలకు కూడా విస్తరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీకాకుళం, ప్రకాశం, నెల్లూరు జిల్లాలను మాత్రం ఒకే రేంజ్‌గా గుర్తించగా, మరో మూడు రేంజ్‌లకు మూడేసి జిల్లాలను అనుసంధానం చేశారు. విజయవాడ ఎసిబి ప్రధాన కార్యాలయంగా ఉంటుందని అందులో పేర్కొన్నారు.

తాజా నిర్ణయం మేరకు ఇప్పటివరకు శ్రీకాకుళాన్ని శ్రీకాకుళం రేంజ్‌గానే గుర్తించగా, విజయనగరం రేంజ్‌లోకి విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాను చేర్చగా, విశాఖపట్నంలోకి విశాఖ, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలను, రాజమహేంద్రవరంలోకి తూర్పు గోదావరి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ జిల్లాలను, ఏలోరులోకి పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాలను, విజయవాడ రేంజ్ పరిధిలోకి కృష్ణా, ఎన్టీయార్ జిల్లాలను చేర్చారు. అలాగే గుంటూరు పరిధిలోకి గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలను, ఒంగోలులోకి ప్రకాశం జిల్లాను నెల్లూరులోకి నెల్లూరును, తిరుపతి పరిధిలోకి చిత్తూరు, తిరుపతి జిల్లాలను, కడప పరిధిలోకి వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాలను, కర్నూలు పరిధిలోకి కర్నూలు, నంధ్యాల, అనంతపురం జిల్లాలోకి అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలను చేర్చారు.

ఇంకా జీతాల్లేవు

ఇఎంఐలకోసం అప్పుల తిప్పలు
ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

నెల్లో నాలుగు రోజులు గడిచిపోయినా ఇంకా చాలామందికి జీతాలు పడలేదు. దాదాపు రెండు వేల కోట్ల వరకు జీతాలకు బకాయిలు ఉన్నట్లు సమాచారం. వరుసగా ఓవర్‌డ్రాఫ్ట్‌కు వెళ్తున్నప్పటికీ నిధులు చాలడం లేదని అధికారులు అంటున్నారు. జనవరిలూ ఐదో రోజు వచ్చినప్పటికీ ఇంకా సచివాలయం, ఇతర కీలక శాఖల్లో కొంతమందికి జీతాలు వచ్చినప్పటికీ చిన్న ఉద్యోగులకు జీతాలు పడలేదని తెలుస్తోంది. ప్రధానంగా పింఛనుదారులకు చాలామందికి పింఛను అందలేదు. దీంతో కొత్త సంవత్సరంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారంతా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా ప్రతి నెలా ఐదో తేదీన చెల్లించేందుకు ఇఎంఐల ద్వారా వస్తువులు కొనుగోలు చేసిన వారంతా తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు.

ఓవర్‌డ్రాఫ్ట్‌లోనే

మూడో త్రైమాసికం గత నెల 31వ తేదీన ఓడిలో ముగియగా, జనవరిలో అదే ఓడి కొనసాగుతోంది. ఒకటో తేదీ నుంచి మూడో తేదీవరకు ఓవర్‌డ్రాఫ్ట్‌లోనే ఉండడం గమనార్హం. తాజాగా మంగళవారం రెండు వేల కోట్లకుపైగా ఓడిలో ఉండడంతో వచ్చిన ఆదాయం వచ్చినట్లుగా రిజర్వ్‌బ్యాంకు జమ చేసుకుంటోంది.

సమానత్వ సంకల్పం

- తిరువనంతపురంలో హోరెత్తుతున్న మహిళా నినాదాలు
- నేటి నుండి ఐద్వా అఖిల భారత మహాసభ

తిరువనంతపురం : అన్ని రంగాల్లో సమానత్వ సాధనే లక్ష్యంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 13వ జాతీయ మహాసభకు రంగం సిద్ధమైంది. కేరళ రాష్ట్ర రాజధాని తిరువనంతపురంలో నేటి నుండి సోమవారం వరకు జరగనున్న మహాసభకు విస్తృతంగా ఏర్పాట్లు చేశారు. నగరమంతా ఐద్వా జెండాలు కనిపిస్తున్నాయి. దేశ వ్యాప్తంగా ఉవ్వెత్తున సాగిన మహిళా పోరాటాలను, ఆ పోరాట యోధుల చిత్రాలను గోడలపై చిత్రీకరించారు. వీటిని చూడటానికి, వారి స్ఫూర్తిని నింపుకోవడానికి ప్రజానీకం పెద్ద ఎత్తున తరలివస్తుండటంతో గురువారం సాయంత్రానికే మహాసభ ప్రాంగణం మల్లు స్వరాజ్యం నగర్ (పుత్తారికందమ్ మైదాన్), ప్రతినిధుల సభ జరిగే ఎం.సి జోసెఫైన్ నగర్ (ఠాగూర్ హాలు) వద్ద సందడి వాతావరణం నెలకొంది. 25 రాష్ట్రాల నుండి మహాసభకు ఎన్నికైన 850 మంది ప్రతినిధులు గురువారం సాయంత్రానికి తిరువనంతపురం చేరుకున్నారు. వీరికి స్థానిక మహిళాసంఘం కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా 'ఐక్యపోరాటాలతో సమానత్వం సాధిస్తాం' అన్న మహాసభ నినాదం హోరెత్తింది.

మూడు ప్రదర్శనలు...

మహాసభ ప్రారంభ సన్నాహాల్లో భాగంగా గురువారం మూడు ప్రదర్శనలు నిర్వహించారు. వీటిలో వందలాది మంది మహిళలు పాల్గొన్నారు. కరమానలోని ఎస్. శారదమ్మ స్మారక చిహ్నం నుండి ప్రారంభమైన జెండా ప్రదర్శనను ఐద్వా కేంద్ర కమిటీ సభ్యురాలు, కేరళ వైద్యశాఖ మాజీ మంత్రి కెకె శైలజ ప్రారంభించారు. వాజముట్టంలోని కామ్రేడ్ అమ్ము స్మారక చిహ్నం వద్ద అమరవీరుల జ్యోతి ప్రదర్శనను ఐద్వా సంయుక్త కార్యదర్శి పి. సతీదేవి ప్రారంభించారు. కామ్రేడ్ దేవకీ స్మృతి చిహ్నం నుండి ప్రారంభమైన మరో ప్రదర్శనను ఐద్వా కేరళ రాష్ట్ర అధ్యక్షురాలు సుసాన్ కోడి ప్రారంభించారు. ఈ మూడు ప్రదర్శనలు మల్లు స్వరాజ్యం నగర్‌లో కలిశాయి. ఐద్వా ఉపాధ్యక్షురాలు, మహాసభ నిర్వహణ కమిటీ అధ్యక్షురాలు పి.కె శ్రీమతి ఈ ప్రదర్శనలకు స్వాగతం పలికారు. ఐద్వా పతాకాన్ని ఆవిష్కరించారు.

12 జ్యోతులు...

ఇప్పటి వరకు జరిగిన 12 జాతీయ మహాసభలకు చిహ్నంగా ఆయా ప్రాంతాల నుండి తీసుకువచ్చిన 12 జ్యోతులు కూడా గురువారం మల్లు స్వరాజ్యం నగర్‌కు చేరుకున్నాయి. విశాఖపట్నంలో జరిగిన మహాసభకు చిహ్నంగా విశాఖ జ్యోతిని రాష్ట్ర ప్రతినిధులు తీసుకువెళ్లారు.

ఆరు అంశాలపై చర్చలు

మహాసభలో స్వాతంత్రం పోరాటం– మహిళా ఉద్యమం, నూతన విద్యావిధానం మహిళలపై ప్రభావం, వాతావరణ మార్పులు – మహిళలపై ప్రభావం, బాలికా శిశువుల హక్కులు, ఉద్యోగాలు– మహిళలు, మహిళల హక్కులు–సమానత్వ సాధన అనే ఆరు అంశాలపై చర్చలు జరగనున్నాయి. వీటికి సంబంధించిన పత్రాలను కమిషన్లు సిద్ధం చేశాయి. మహాసభను కేరళ కళామండలం పబ్లిక్ డీమ్డ్ యూనివర్శిటీ ఛాన్సలర్ మల్లికా సారాభాయ్ ప్రారంభించనున్నారు. మహాసభ ప్రారంభం సందర్భంగా వివిధ రాష్ట్రాలకు చెందిన పోరాటయోధులను సన్మానించనున్నారు. మహాసభకు ప్రత్యేక ఆహ్వానితులుగా తీస్తా సెతల్వాద్, మధురా స్వామినాథన్, ఇందు అగ్నిహోత్రి, కీర్తిసింగ్, అర్చనా ప్రసాద్, మరియం ధావలే తదితరులు హాజరుకానున్నారు.

కర్ణాటకలో జీపు బోల్తా

ఆరుగురు యాత్రికుల మృతి

బెళగావి : కర్ణాటకలోని బెళగావి జిల్లాలో గురువారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురు యాత్రికులు ప్రాణాలు కోల్పోయారు. మరో 16 మంది తీవ్రంగా గాయపడ్డారు. హనుమవ్వ (25), దీప (31), సవిత (17), సుప్రీత (11), ఇందిరవ్వ (24), మారుతి (42) మరణించినట్లుగా పోలీసులు గుర్తించారు. ప్రమాదంలో గాయపడిన వారిని స్థానికుల సాయంతో సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. హులంద గ్రామంలోని పుణ్యక్షేత్రం సౌందత్తి యల్లమ్మ దేవాలయానికి వెళ్తున్నారు. బొలెరో గూడ్స్ వాహనంలో మొత్తం 23 మంది యాత్రికులు ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలోనే మూల మలుపు వద్ద వాహనంపై డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో మర్రి చెట్టును ఢీకొట్టి బోల్తా పడింది. దీంతో ఆరుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.

అణు విద్యుత్ ప్లాంట్ల నిర్మాణంలో పిఎస్‌యులు

- కేంద్ర మంత్రి

నాగ్‌పూర్: అణు విద్యుత్ ప్లాంట్ల నిర్మాణంలో ప్రభుత్వ రంగ సంస్థలు (పిఎస్‌యు) పెద్ద ఎత్తున పాలు పంచుకోనున్నట్లు కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. పవర్ ప్లాంట్ల నిర్మాణానికి అవసరమైన ఆర్థిక వనరుల సమీకరణ కోసం పిఎస్‌యులతో జాయింట్ వెంచర్లను ఏర్పాటు చేసుకునేలా న్యూక్లియర్ రంగ నిబంధనలను ప్రభుత్వం సరళీకరించినట్లు ఆయన పేర్కొన్నారు. 108వ భారతీయ సైన్స్ కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఈ విషయాలు వివరించారు. అణు విద్యుత్ ప్రాజెక్టులను నిర్మించే దిశగా న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐఎల్), ప్రభుత్వ రంగ సంస్థల మధ్య జాయింట్ వెంచర్లకు వెసులుబాటు కల్పిస్తూ 2015లో అటామిక్ ఎనర్జీ చట్టాన్ని ప్రభుత్వం సవరించిందని ఆయన పేర్కొన్నారు. దేశీయంగా దాదాపు అన్ని అణు విద్యుత్ ప్లాంట్లను నిర్వహించే ఎన్‌పిసిఐఎల్ మరింతగా కార్యకలాపాలు విస్తరించేలా నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్, ఇండియన్ ఆయిల్ న్యూక్లియర్ ఎనర్జీ, నాల్కో పవర్ కంపెనీ మొదలైన వాటితో జెవిలు ఏర్పాటు చేసినట్లు మంత్రి చెప్పారు. ప్రస్తుతం భారత్‌లో అణు విద్యుత్ స్థాపిత సామర్థ్యం 6,780 మెగావాట్లుగా ఉంది. మరో 21 యూనిట్ల ఏర్పాటుతో 2031 నాటికి దీన్ని 15,700 మెగావాట్లకు చేర్చాలని ప్రభుత్వం నిర్దేశించుకుంది

1,25,000 భారతీయ విద్యార్థులకు అమెరికా వీసాలు

వాషింగ్టన్ : 2022 ఆర్థిక సంవత్సరంలో సుమారు 1,25,000 మంది భారతీయ విద్యార్థులకు విద్యార్థి వీసాలు జారీ చేసినట్లు అమెరికా తెలిపింది. అమెరికా విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి నెడ్ ప్రైస్ మాట్లాడుతూ భారతీయుల వీసా సమస్యలను పరిష్కరించేందుకు, ఇంటర్వ్యూ అపాయింట్‌మెంట్ వెయిటింగ్ సమయాన్ని వీలైనంత వరకు తగ్గించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. గత కొన్నేళ్లతో పోలిస్తే 2022లో భారత విద్యార్థులకు అత్యధికంగా వీసాలు జారీ చేసినట్లు తెలిపారు. అమెరికా వెళ్లే అంతర్జాతీయ విద్యార్థుల్లో భారత్ విద్యార్థుల వాటా 20 శాతం ఉన్నట్లు నివేదికలు పేర్కొన్నాయి.

ద్రవ్యోల్బణాన్ని తగ్గిస్తా... ఆర్థికాభివృద్ధి సాధిస్తా

- ఐదు హామీలిచ్చిన బ్రిటన్ ప్రధాని రిషి సునాక్

లండన్ : రెండంకెలకు చేరిన ద్రవ్యోల్బణాన్ని సగానికి తగ్గిస్తామని, ఆర్థిక వ్యవస్థ ప్రగతి పథాన సాగేలా చర్యలు తీసుకుంటామని బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ హామీ ఇచ్చారు. తూర్పు లండన్ క్వీన్ ఎలిజబెత్ ఒలింపిక్ పార్కులోని ప్లెక్సల్‌లో గురువారం ఆయన దేశ ప్రజలనుద్దేశించి తొలిసారి ప్రసంగించారు. ప్రజలకు ఐదు హామీలు ఇస్తున్నామని చెప్పారు. అవి – ద్రవ్యోల్బణం సగానికి తగ్గించడం, ఆర్థిక వ్యవస్థ పుంజుకునేలా చేయడం, రుణ భారాన్ని తగ్గించడం, వైద్యం కోసం వేచి వుండే సమయాలను తగ్గించడం, ఇంగ్లీషు చానెల్ దాటి దేశంలోకి అక్రమంగా ప్రవేశిస్తున్న శరణార్థులపై చర్యలు తీసుకుంటామని సునాక్ ప్రకటించారు. తన లక్ష్యాల సాధనకు తానే జవాబుదారీగా వుంటానని అన్నారు. ఈ లక్ష్యాల సాధనకు ఆయన నిర్దిష్ట కాలపరిమితిని విధించలేదు. యూనియన్ల కార్యకలాపాలకు తానెంతో విలువిస్తానని, సమ్మె చేయడమనేది వారి హక్కని అన్నారు. అదే సమయంలో ప్రజలకు వారి జీవితాలను సాగించే హక్కు కూడా వుంటుందని, దానితో ఇది సమతుల్యం కావాలని అన్నారు.

13.3 శాతానికి పెరిగిన బ్రిటన్ ఆహార ద్రవ్యోల్బణం

సునాక్ ప్రసంగానికి కొద్ది గంటలు ముందుగా బ్రిటీష్ రిటైల్ కన్సార్టియం ఆహార ద్రవ్యోల్బణంపై ఒక ప్రకటన చేసింది. డిసెంబరు మాసంలో రికార్డు స్థాయిలో 13.3 శాతానికి పెరిగిందని తెలిపింది. మొత్తమ్మీద ద్రవ్యోల్బణం కొద్దిగా క్షీణిస్తున్నట్లు సంకేతాలు కనిపిస్తున్నా, జీవన వ్యయం ఇప్పటికే ప్రజలను తీవ్రంగా ప్రభావితం చేసింది.

భారత్ వచ్చిన ప్రయాణికుల్లో 11 ఒమిక్రాన్ సబ్ వేరియంట్లు

న్యూఢిల్లీ : వివిధ దేశాల నుంచి మనదేశంలోకి వచ్చిన ప్రయాణికుల్లో గుర్తించిన కరోనా వేరియంట్లు ఇప్పటికే మనదేశంలో ఉన్నాయని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. విమానాశ్రయాలు, ఓడరేవుల వద్ద డిసెంబర్ 24 నుంచి ఈ నెల 3 మధ్య అంతర్జాతీయ ప్రయాణికులకు నిర్వహించిన కరోనా టెస్టుల్లో 11 రకాల కరోనా వైరస్ వేరియంట్లు బయటపడినట్లు పేర్కొన్నాయి. ఇవన్నీ ఒమిక్రాన్ సబ్ వేరియట్లేనని వివరించాయి. ఇందులో కొత్త వేరియంట్లేమీ లేవని.. ఇవన్నీ గతంలో దేశంలో నమోదైనవేనని తెలిపాయి. 19,227 మంది అంతర్జాతీయ ప్రయాణికులకు కోవిడ్ పరీక్షలు చేయగా, 124 మందికి పాజిటివ్‌గా తేలినట్లు పేర్కొన్నాయి. ఈ 124 మందిలో 40 మంది నమూనాల జీనోమ్ సీక్వెన్స్ ఫలితాలు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఇందులో 14 నమూనాల్లో.. ఎక్స్‌బిబి, ఒక శాంపిల్‌లో బిఎఫ్ 7.4.1 వేరియంట్ గుర్తించారు.

గత 24 గంటల్లో 188 కొత్త కేసులు

కేంద్ర వైద్యారోగ్యశాఖ వెల్లడించిన వివరాల ప్రకారం గడిచిన 24 గంటల్లో 188 కొత్త కేసులు వెలుగు చూశాయి. ప్రస్తుతం యాక్టివ్ కేసులు 2,554గా ఉన్నాయి. రికవరీ రేటు 98.8 శాతంగా ఉంది.

మీ నుంచి స్ఫూర్తి పొందుతున్నాం

- బ్రిటన్ నర్సులకు పోర్చుగల్ నర్సుల సంఘీభావం

లండన్ : డిసెంబరు 15నుండి 20వరకు బ్రిటన్‌వ్యాప్తంగా నర్సులు చేసిన సమ్మెకు దేశంలోనే కాదు, దేశం వెలుపలి నుండి కూడా సంఘీభావం వ్యక్తమైంది. పోర్చుగల్ నర్సులు వారికి మద్దతు తెలియజేస్తూ బహిరంగంగా లేఖ రాశారు. బ్రిటన్ నేషనల్ హెల్త్ సర్వీస్ ఎదుర్కొంటున్న సమస్యల్లో చాలా సమస్యలు తాము కూడా ఎదుర్కొంటున్నామని చెప్పారు. ఈ నేపథ్యంలో బ్రిటన్ నర్సులు చేస్తున్న సమ్మెతో తామెంతో స్ఫూర్తి పొందామని స్పెషలిస్ట్ నర్సు మారియో ఆండ్రె మాసిడె ఆ లేఖలో పేర్కొన్నారు.

'మోర్ డాక్టర్స్' పునరుద్ధరణ

- వైద్య ఆరోగ్యంపై బ్రెజిల్ ప్రభుత్వ ప్రత్యేక శ్రద్ధ

బ్రసీలియా : బ్రెజిల్‌లో మాజీ అధ్యక్షుడు బొల్సనారో హయాంలో తీవ్రంగా దెబ్బతిన్న వైద్య ఆరోగ్య రంగాన్ని మెరుగుపరిచేందుకు ఇటీవల అధికారంలోకి వచ్చిన లూలా డసిల్వా ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటోంది. 'మోర్ డాక్టర్స్' కార్యక్రమాన్ని పున: ప్రారంభించనున్నట్లు బ్రెజిల్ ప్రభుత్వం పేర్కొంది. దేశంలోని అన్ని మునిసిపాలిటీలలోనూ తక్షణమే వైద్యులను నియమించాలనుకుంటున్నామని ఆరోగ్య శాఖకు చెందిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కార్యదర్శి నెసియో ఫెర్నాండెజ్ పేర్కొన్నారు. ఇటీవల ఎన్నికల్లో ఓటమిపాలైన మాజీ అధ్యక్షుడు బోల్సోనారో హయాంలో రద్దు చేయబడిన మోర్ డాక్టర్స్ కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించనున్నట్లు నెసియో స్థానిక మీడియాకు తెలిపారు. బ్రెజిలియన్‌లకు తొలుత ప్రాధాన్యతనిస్తామని, ప్రాంతీయ కౌన్సిల్‌లో రిజిస్టర్ చేయబడిన, విదేశాల్లో శిక్షణ తీసుకున్న బ్రెజీలియన్‌లతో ఖాళీలను భర్తీ చేస్తామని అన్నారు. ఆ తర్వాత ఇతర స్థానాల్లో విదేశీయులను నియమిస్తామని ప్రకటించారు. బ్రెజిల్ అధ్యక్షురాలిగా దిల్మా రౌసెఫ్ పరిపాలనా సమయంలో 2013లో మోర్ డాక్టర్స్ కార్యక్రమం ప్రారంభమైంది. దేశంలోని పలు నగరాల్లోని ప్రజలకు సంరక్షణ అందించడానికి, నిపుణుల సంఖ్యను పెంచడానికి ఈ మోర్ డాక్టర్స్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. క్యూబా సహా 12కు పైగా దేశాల నుండి వైద్యులు బ్రెజిల్‌కు వచ్చారు. 2019లో మోర్ డాక్టర్స్ కార్యక్రమాన్ని డాక్టర్స్ ఫర్ బ్రెజిల్ పేరుతో భర్తీ చేశారు. అప్పటి బోల్సెనారో అవమానకరమైన ప్రకటనలతో వైద్య నిపుణులు వెళ్లిపోయారు. ఆ ఖాళీలు ఇప్పటికీ భర్తీ కాలేదని నెసియో తెలిపారు.

నివాస భవనంపై ఉక్రెయిన్ దాడి

- ఆరుగురు మృతి, 37మందికి గాయాలు

మాస్కో : రష్యాలో ఇటీవల విలీనమైన జపోర్‌జియా రీజియన్‌లోని వాసిలెవ్‌కా నగరంలోని నివాస భవనంపై ఉక్రెయిన్ బలగాలు దాడులు జరిపాయని ఆ ప్రాంత తాత్కాలిక గవర్నర్ బుధవారం తెలిపారు. ఈ దాడిలో ఆరుగురు మృతి చెందగా, 37మంది గాయపడ్డారు. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా వుందని పేర్కొన్నారు. "ప్రస్తుతం వాసిలెవ్‌కా నగరంలో పరిస్థితి ఉద్రిక్తంగా వుంది. దాడులు ఆగలేదు. ప్రజలకు సాయం చేసేందుకు అన్ని అత్యవసర సర్వీసులు పనిచేస్తున్నాయి." అని గవర్నర్ తన టెలిగ్రామ్ చానల్‌లో తెలిపారు. నగర వీధుల్లో ధ్వంసమైన వాహనాలు, భవనాల ఫోటోలను ఆయన షేర్ చేశారు. ఈ దాడి జరపడానికి అమెరికా సరఫరా చేసిన ఎం142 హిమ్రాస్ బహుళ రాకెట్ లాంచర్‌ను కీవ్ వాడిందని సీనియర్ ప్రాంతీయాధికారి తెలిపారు. వీధుల్లో ఎవరూ తిరగవవద్దని, అందరూ రక్షిత ప్రాంతాల్లో ఆశ్రయం పొందాలని వాసిలెవ్‌కా మేయర్ కోరారు.

అధికారులు విచారణకు హాజరుకావాల్సిందే

ప్రజాశక్తి–అమరావతి

కోర్టు ఉత్తర్వులను అమలు చేయనప్పుడు సింగిల్ జడ్జి ఎదుట హాజరుకావాలని ఉత్తర్వులు వెలువడితే అమలు చేయకుండా డివిజన్ బెంచ్ వద్ద అధికారులు అప్పీల్ దాఖలు చేయడాన్ని సిజె బెంచ్ తప్పుపట్టింది. కోర్టు ముందు వ్యక్తిగతంగా హాజరు కావడానికి ఇబ్బంది ఏమిటని అధికారులను నిలదీసింది. ఈ విషయం పత్రికల్లో వస్తే పరువు పోతుందని భావిస్తున్నారా అని ప్రశ్నించింది. ఒక కేసులో విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి, సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (సిపిడిసిఎల్) ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, చీమకుర్తి సిపిడిసిఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఇతరులు వ్యక్తిగతంగా హాజరుకావాలని సింగిల్ జడ్జి ఉత్తర్వులు జారీ చేశారు. దీనిని సవాల్ చేస్తూ వారంతా అప్పీల్ పిటిషన్ దాఖలు చేశారు. వీటిపై చీఫ్ జస్టిస్ పికె మిశ్రా, జస్టిస్ సోమయాజుల ధర్మాసనం గురువారం పై వ్యాఖ్యలు చేసింది. చీమకుర్తి సిపిడిసిఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్, ఇతరుల తరపు విఆర్‌రెడ్డి వాదిస్తూ, గణపతి గ్రానైట్స్ సంస్థ దాదాపు రూ.48 లక్షల వరకు విద్యుత్ బిల్లుల బకాయి ఉన్నందునే విద్యుత్ సరఫరా ఆపేశామన్నారు. డిసెంబర్ 16న విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు సింగిల్ జడ్జి ఉత్తర్వులు ఇచ్చారని, ఈ ఆదేశాల అమలుకు గడువు ఉందని చెప్పారు. ఇందులో ముఖ్య కార్యదర్శికి సంబంధం లేకపోయినా సింగిల్‌జడ్జి ఆయనను కూడా హాజరుకావాలని ఆదేశించారని తెలిపారు. సింగిల్ జడ్జి ఆదేశాలపై అధికారుల అప్పీళ్లను కొట్టేసింది.

పునరావాసం తరువాతే ఖాళీ చేయించండి

(మొదటి పేజీ తరువాయి)

నిరసన కార్యక్రమాలను చేపడుతున్నారు. వీరికి వివిధ రాజకీయ పార్టీలు మద్దతు పలికాయి. హైకోర్టు తీర్పుపై దాఖలైన అప్పీలును గురువారం సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా ధర్మాసనం విచారించింది. ఏడు రోజుల్లో 50 వేల మందిని ఖాళీ చేయించరాదని పేర్కొంది. హైకోర్టు తీర్పు అమలును నిలిపేసింది. మొత్తం భూమి రైల్వే శాఖదేనా? ప్రభుత్వానికి ఏమైనా స్థలం ఉందా? అన్న విషయాలపై స్పష్టత ఉండాలని తెలిపింది. ఆ భూముల్లో కొత్తగా ఎటువంటి నిర్మాణాలను చేపట్టరాదని ఆదేశించింది. ఈ కేసులో చాలా అంశాలున్నాయని జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ అన్నారు. అక్కడి ప్రజలు అనేక సంవత్సరాలుగా నివసిస్తున్నారని పేర్కొన్నారు. ఇక్కడ ఎస్టాబ్లిష్‌మెంట్స్ కూడా ఉన్నాయని, ఏడు రోజుల్లో వీటన్నిటినీ తొలగించాలని ఎలా చెబుతారని ప్రశ్నించారు.

రాష్ట్రాభివృద్ధి కోసం రైల్వే భూముల్లోని ఆక్రమణలను తొలగించడం చాలా ముఖ్యమని అడిషినల్ సొలిసిటర్ జనరల్ (ఎఎస్‌జి) ఐశ్వర్య భాటి వాదించారు. దీనిపై జస్టిస్ కౌల్ స్పందిస్తూ రైల్వేల అవసరాలను గుర్తిస్తూనే, ఈ భూమిలో ఉన్నవారిలో ఎవరు అర్హులు? ఎవరు అర్హులు కాదు? ఇప్పటికే ఉన్న పునరావాస పథకాలు ఏమిటి? వంటివాటిపై ఆచరణ సాధ్యమైన ఏర్పాట్లు అవసరమని చెప్పారు. పిటిషనర్ల తరపు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదనలు వినిపిస్తూ అవి కోవిడ్ కాలంలో జారీ చేయబడిన ఎక్స్–పార్టీ ఉత్తర్వులని పేర్కొన్నారు.

కొంతమంది పిటిషనర్ల తరపు సీనియర్ న్యాయవాది కోలిన్ గోన్సాల్వేస్ వాదనలు వినిపిస్తూ, స్వాతంత్ర్యానికి పూర్వం నుంచి ఈ భూమి పిటిషనర్ల కుటుంబాల వద్ద ఉందని, వారికి అనుకూలంగా అమలు చేయబడిన ప్రభుత్వ లీజులు తమ ఆధీనంలో ఉన్నాయని పేర్కొన్నారు. నాజుల్ భూముల్లో చాలా ఆస్తులు ఉన్నాయని సీనియర్ న్యాయవాది సల్మాన్ ఖుర్షీద్ పేర్కొన్నారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, "ఆచరణాత్మక పరిష్కారం" కనుగొనవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం, రైల్వే శాఖను కోరారు. దీనిపై ఉత్తరాఖండ్ ప్రభుత్వం, రైల్వేశాఖకు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను ఫిబ్రవరి 7కి వాయిదా వేసింది.

భారాలు ఆపకపోతే మరో విద్యుత్ ఉద్యమం

(మొదటి పేజీ తరువాయి)

చెప్పి జగన్ మాట తప్పారని 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ ఇస్తామన్న హామీని నిలబెట్టుకోకపోగా దానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. గతేడాది విద్యుత్ ఛార్జీలు పెంచి రూ.1400 కోట్ల భారం మోపారని, 2014 నుండి 2019 వరకూ ట్రూఅప్ పేరుతో రూ.2,900 కోట్లు 36 నెలలపాటు వసూలు చేస్తున్నారని తెలిపారు. 2019 తరువాత మూడు నెలలకోసారి పెంచే దిశగా ప్రతిపాదనలు పెట్టారని పేర్కొన్నారు. అదనపులోడు డిపాజిట్ల పేరుతో భారాలు వేశారని పేర్కొన్నారు. ఎస్‌సి, ఎస్‌టి వర్గాలకు ఉచిత విద్యుత్ కోత పెట్టారని విమర్శించారు. ఉచితం పేరుతో వ్యవసాయ విద్యుత్‌కు ఎసరు పెట్టారన్నారు. ఫెర్రో ఎల్లాయిస్‌పై రూ.790 కోట్ల భారం వేశామని చెబుతూ మిగిలిన అంశాలను వివరించలేదని, ఇప్పటికే రూ.13 వేల కోట్ల లోటు చూపించారని, దీన్ని ఎలా పూడ్చుకుంటారో స్పష్టం చేయలేదని తెలిపారు. దొడ్డిదారిన ప్రజల నుండే వసూలు చేస్తారనే అనుమానాలు కలుగుతున్నాయని తెలిపారు. విద్యుత్ సంస్కరణలు పూర్తిగా విఫలం అయ్యాయని, వాటినే అమలు చేయాలని బిజెపి చెబుతుంటే వైసిపి తూచ తప్పకుండా అడుగు ముందుకేసి వేగంగా అమల్లో పెట్టిందని మండిపడ్డారు. విద్యుత్ రంగంలో కార్పొరేట్ అవినీతికి జరుగుతోందని, 7000 మెగావాట్ల కోసం అదానీ కంపెనీలో సెకీ ద్వారా అడ్డగోలు ఒప్పందం చేసుకుందని తెలిపారు.

బ్రిటీష్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

రాష్ట్రంలో ఊరేగింపులు, రోడ్‌షోల మీద బ్రిటీష్ చట్టం ప్రకారం నిషేధం విధించిన ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను హరించిందని శ్రీనివాసరావు అన్నారు. దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిఘటన వచ్చిందని పేర్కొన్నారు. నల్లచట్టాన్ని ఉపసంహరించుకోకపోతే మరింత వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రజల నుండి ప్రతిఘటన వచ్చే కొద్దీ దాన్ని అణచివేయడానికి ప్రజలపై మరిన్ని ఆంక్షలు విధిస్తున్నారని పేర్కొన్నారు. జిఓ నెంబరు ఒకటిని 1861 పోలీసు చట్టం ప్రకారం తీసుకొచ్చినట్లు పేర్కొన్నారని, అది చెల్లదని గతంలోనే సుప్రీం కోర్టు స్పష్టం చేసిందని వివరించారు. 2006లో మోడల్ పోలీసు యాక్టును తీసుకొచ్చారని, అనేక రాష్ట్రాలు దీన్ని అమలు చేస్తున్నాయని, మన రాష్ట్రంలో ఇంకా పాత చట్టాన్ని అమలు చేయడం సరికాదని తెలిపారు. బ్రిటీషుకాలం నాటి రౌలత్ చట్టాన్ని అమలు చేస్తామంటే మరో స్వాతంత్ర్య పోరాట తరహా ఉద్యమం చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. జిఓ నం.1ని ఉపసంహరించుకునే వరకూ ఉద్యమిస్తామని హెచ్చరించారు.

దాడులపై ప్రధాని పెదవిప్పరేం?

- మేఘాలయ క్రైస్తవ సంఘాల ఆందోళన

న్యూఢిల్లీ : దేశంలో క్రైస్తవులను లక్ష్యంగా చేసుకుని దాడులు రోజురోజుకూ పెరుగుతున్నా, ప్రధాని స్పందించకపోవడంపై మేఘాలయకి చెందిన ప్రముఖ క్రైస్తవ సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ప్రధాని నరేంద్ర మోడీ ఇప్పటికైనా మూగనోము వీడాలని డిమాండ్ చేశాయి. చత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్ జిల్లాలో ఈ నెల 2న చర్చిని ధ్వంసం చేశారని పేర్కొన్నాయి. ఈ దాడిలో జిల్లా ఎస్‌పితో సహా పలువురు గాయపడ్డారు. స్థానిక బిజెపి నేతతో సహా ఐదుగురిని ఆ మరుసటి రోజు అరెస్టు చేశారు. చర్చిల సంఖ్య, మత మార్పిడులకు సంబంధించిన సమాచారంతో సహా మొత్తంగా ఏడు అంశాలకు సంబంధించిన సమాచారాన్ని సంపాదించాల్సిందిగా పోలీసు అధికారులు అస్సాంలోని జిల్లాలకు డిసెంబరు 16న లేఖ జారీ చేయడంపై ఆ సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. షిల్లాంగ్‌కి చెందిన ఖాసి జైంటియా క్రిస్టియన్ లీడర్స్ ఫోరమ్ (కెజెసిఎల్ఎఫ్) ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో క్రైస్తవులపై, చర్చిలపై సుదీర్ఘకాలంగా దాడులు పెరుగుతున్నా ప్రధాని మోడీ వాటిని పట్టించుకోకపోవడం గమనార్హమని ఆ ప్రకటన పేర్కొంది. అస్సాం పోలీసులు జారీ చేసిన లేఖ ఆందోళనకరంగా వుందని షిల్లాంగ్ కేథలిక్ అసోసియేషన్ తెలిపింది. పోలీస్ డిపార్ట్‌మెంట్ కోరిన వివరాలు క్రైస్తవులను బెదిరించేలా ఉన్నాయని పేర్కొంది. క్రిస్టియన్ల లక్ష్యంగా జరుగుతున్న దాడులను ఆపాలని, మత సామరస్యాన్ని కాపాడాలని ప్రధానికి విజ్ఞప్తి చేసింది.

బైక్‌ను ఢీకొట్టి లాక్కెళ్లిన ట్రక్కు.. ఎంబిబిఎస్ విద్యార్థిని మృతి

- మరో విద్యార్థికి తీవ్రగాయాలు

భోపాల్ : ఢిల్లీలో యువతిని కిలోమీటర్లు ఈడ్చుకెళ్లిన దారుణ ఘటన మరువక మునుపే అలాంటి తరహా మరొక ఘటన చోటు చేసుకుంది. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో జరిగిన ఈ ఘటనలో ఎంబిబిఎస్ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ప్రాణాలు కోల్పోయింది.. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం... మధ్యప్రదేశ్‌లోని షాదోల్ నివాసి రూబీ ఠాకూర్ జబల్‌పూర్‌లోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ మెడికల్ కాలేజ్‌లో ఎంబిబిఎస్ చదువుతోంది. తన క్లాస్‌మేట్ సౌరవ్ ఓజాతో కలసి జబల్‌పూర్‌కి 35 కిలోమీటర్ల దూరంలో ఉన్న భేదాఘాట్ జలపాతాన్ని చూసేందుకు వెళ్లింది. తిరుగు ప్రయాణంలో ఒక పెద్ద ట్రక్కు వారిని దారుణంగా ఢీ కొట్టింది. బైక్ నడుపుతున్న సౌరవ్ 20 మీటర్ల దూరంలో పడిపోగా, వెనక కూర్చున్న రూబీ శరీరం ట్రక్‌లో చిక్కుకుపోవడంతో.. సుమారు 100 మీటర్లు ఈడ్చుకుని పోయింది. దీంతో శరీరం నుజ్జునుజ్జయినట్లు పోలీసులు తెలిపారు. గాయపడిన సౌరవ్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని, ఆయన పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. దర్యాప్తులో హెవీలోడ్ ట్రక్కు వారి బైక్‌ని వెనుక నుంచి ఢీ కొట్టినట్లు తేలిందని, ఆ ట్రక్కుని కూడా గుర్తించామని చెప్పారు. నిందితుడి కోసం తీవ్రంగా గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వైఎస్ వివేకా హత్యకేసులో నిందితుడు ఎర్ర గంగిరెడ్డి బెయిల్ రద్దుపై తీర్పు రిజర్వు

ప్రజాశక్తి–న్యూఢిల్లీ బ్యూరో

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసు నిందితుడు ఎర్ర గంగిరెడ్డి బెయిలు రద్దు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై తీర్పును సుప్రీంకోర్టు రిజర్వు చేసింది. హైకోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ సిబిఐ దాఖలు చేసిన పిటిషన్‌ను గురువారం జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ సిటి రవి కుమార్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. సిబిఐ తరపున అదనపు సొలిసిటర్ జనరల్ నటరాజన్ వాదనలు వినిపిస్తూ మెరిట్స్ ఆధారంగా కాకుండా బెయిలును రద్దు చేయగలిగే అంశాలను మాత్రమే పరిగణించాలని అభిప్రాయపడ్డారు.

40ఏళ్ల నిర్బంధం తర్వాత పాలస్తీనా ఖైదీ విడుదల

ఆక్రమిత జెరూసలేం : ఇజ్రాయిల్ జైళ్లలో సుదీర్ఘకాలం నిర్బంధించబడిన పాలస్తీనా ఖైదీ కరీం యూనిస్ ఎట్టకేలకు జైలు నుంచి విడుదలయ్యారు. 40ఏళ్ల పాటు జైలు శిక్షను అనుభవించిన కరీం యూనిస్ (66)ను గురువారం ఉదయం టెల్‌అవీవ్‌లోని హదరిమ్ జైలు నుండి విడుదల చేసినట్లు ఇజ్రాయిల్ జైలు అధికారులు తెలిపారు. 1983లో కరీంను అరెస్టు చేశారు. అంతకు మూడేళ్ల ముందు ఆక్రమిత సిరియన్ గోలన్ హైట్స్‌లో ఇజ్రాయిల్ సైనికుడిని హతమార్చాడంటూ కరీంపై అభియోగాలు మోపారు. పాలస్తీనా గ్రామం అరాకికి చెందిన కరీం విడుదల కాగానే బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో అభినందనలు తెలిపారు. వేర్వేరు పోలీసు కార్లలో అనేక ప్రాంతాలు తిప్పుతూ, ఎట్టకేలకు టెల్ అవీవ్‌కు ఉత్తరంగా గల పట్టణంలోని ఒక బస్ స్టేషన్‌లో తనను వదిలిపెట్టారని కరీం చెప్పారు. ఇజ్రాయిల్ ఆక్రమణలను ప్రతిఘటించినందుకే కరీంను అరెస్టు చేశారని పాలస్తీనా పేర్కొంది.

పాల్ రిట్‌పై జరగని విచారణ

ప్రజాశక్తి–అమరావతి

రాష్ట్రంలో రోడ్‌షోలు, బహిరంగ సభలపై నిషేధం విధించాలని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కెఎ పాల్ వేసిన రిట్ పిటిషన్‌పై హైకోర్టు రిజిస్ట్రీ అభ్యంతరం చెప్పింది. ఇది పిల్ వేయాల్సిన అంశమని, పిల్ వేయకుండా రిట్ వేయడంపై స్పష్టత కోసం కేసు జస్టిస్ రావు రఘునందన్‌రావుకు నివేదించారు. పిల్ రూపంలో దాఖలు చేయాలని, రిట్‌ను విచారణ చేయబోనని చెప్పారు. పాల్ కేసులను గతంలో న్యాయవాదిగా చేసినప్పుడు వాదించానని, ఈ కేసును తాను విచారణ చేయబోనని స్పష్టం చేశారు. రిట్‌ను ఏ న్యాయమూర్తి విచారణ చేయాలో చీఫ్ జస్టిస్ నిర్ణయించాల్సివుంది.

సలహాదారులపై విచారణ : హైకోర్టు

ప్రజాశక్తి–అమరావతి

రాష్ట్ర ప్రభుత్వ శాఖలకు సలహాదారులను నియమించడంపై విచారణ చేస్తామని హైకోర్టు ప్రకటించింది. ప్రభుత్వ శాఖలకు సలహాదారులను నియమించే అధికారం ఉందో లేదో తేల్చుతామని చీఫ్ జస్టిస్ పికె మిశ్రా, జస్టిస్ సోమయాజులుతో కూడిన డివిజన్ బెంచ్ ప్రకటించింది. దేవాదాయ శాఖ సలహాదారుగా జ్వాలాపురపు శ్రీకాంత్‌ను నియమించడంపై గతంలో విధించిన స్టే ఉత్తర్వులను బెంచ్ సవరించింది. స్టేను తొలగించి, తాము వెలువరించే తీర్పుకు లోబడి ఆ నియామకం ఉంటుందని షరతు విధించింది. శ్రీకాంత్ నియామక జీవో 630ని సవాల్ చేస్తూ ఎపి బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధికార ప్రతినిధి హెచ్‌కె రాజశేఖరరావు వేసిన పిల్‌ను గురువారం బెంచ్ విచారించింది. సిఎం, మంత్రులకు సలహాదారులు అంటే అర్థం ఉంటుందని, అంతులేకుండా సలహాదారులను నియమించడం సరికాదని వ్యాఖ్యానించింది. ఉద్యోగ వ్యవహారాల సలహాదారుగా చంద్రశేఖర్‌రెడ్డిని నియమించడాన్ని సవాల్ చేసిన రిట్‌ను గతంలో శ్రీకాంత్ నియామకంపై దాఖలైన రిట్‌తో జత చేయాలని రిజిస్ట్రీని ఆదేశించింది. రెండింటినీ కలిపి ఈ నెల 19న విచారణ చేస్తామని చెప్పింది.

సర్పంచ్‌ల పరిధిలోకి సచివాలయాలు

(మొదటి పేజీ తరువాయి)

పంచాయతీలే ఇవ్వాలనడం సరైందికాదన్నారు. అలాగే మైనర్ పంచాయతీలలో వీధిలైట్లకు , మంచినీటి పథకాలకు సంబంధించిన విద్యుత్‌బిల్లులను ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కింద రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రూ20లక్షలను పంచాయతీలే చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే సర్పంచ్‌ల గౌరవవేతనంను రూ 3వేల నుండి రూ 15వేలకు పెంచాలని, ప్రమాధవశాత్తు మరణిస్తే రూ 20లక్షల భీమాను కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీలను సిఎఫ్‌ఎంఎస్ పద్దునుండి తొలగించాలని కోరారు. రాజ్యాంగపరంగా గ్రామపంచాయతీలకు వున్న హక్కులను పరిరక్షించుకోవాలని అన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రంలోని 13400మంది సర్పంచులు ఏకతాటిపైకి రావాలని కోరారు.

మీకోసం

పెరుగు పచ్చడిలో తాలింపు వేసేటప్పుడు నూనెలో ఒక చెంచా నెయ్యి వేస్తే చాలా రుచిగా ఉంటుంది.

జీవన సౌరభం

ఓటమిని అంగీకరించేవాడు ఎప్పటికైనా విజయానికి దగ్గరవుతాడు.

ఐక్యమత్యం

కృష్ణాపురం ఊరి పొలిమేర వద్ద ఒక మర్రి చెట్టు ఉంది. దాని పైన అనేక పక్షులు గూళ్లు కట్టుకుని ఉండేవి. పక్షులు రోజూ ఆహారం కోసం అటూ ఇటూ ఎగురుతుండేవి. ఒకరోజు నలుగురు మనుషులు మాట మాట పెరిగి కర్రలతో తలలు పగిలేలా కొట్టుకున్నారు. అది పక్షులు చూశాయి.

పక్షులన్నీ సాయంత్రం పూట నేల పైన వాలి ముచ్చట్లు పెట్టుకుంటాయి. 'కాలం చాలా మారిపోతోంది. మనుషుల్లో మానవత్వం, ఆప్యాయత లోపిస్తోంది. ఇప్పటివరకు మనం బాగానే ఉన్నాము. ముందు ముందు మన పక్షుల్లో కూడా ఐకమత్యం లోపించకుండా, ఎలాంటి గొడవలు రాకుండా ఉండాలంటే ఏం చేయాలో సలహాలుంటే చెప్పండి. ఆచరిద్దాము' అంది చిలుక.

'మనం గూళ్లలో పెట్టిన గుడ్లను అన్నిటినీ ఒక ప్రదేశంలో మెత్తని పానుపులా గడ్డితో చేసిన చోటుకు చేర్చి గుడ్లను అటూ ఇటూ మార్చి పొదుగుదాము' అంది పిచ్చుక. 'అర్థమయ్యింది అవి పొదగబడిన పక్షుల పిల్లలు వాటినే అమ్మానాన్న అనుకుంటాయి' అంది పావురం.

అన్ని పక్షులూ దానికి సరేనన్నాయి. ఇలా చేస్తే భవిష్యత్తులో మన పిల్లలు కలిసి మెలిసి జీవిస్తాయి. ఒకరిపై మరొకరు గొడవ పడే తత్వం ఉండదు అనుకున్నాయి.

అలాగే గుడ్లను పొదిగాయి. కొన్ని రోజులకు గుడ్లలోని పిల్లలు బయటకు వచ్చాయి. తల్లి పక్షుల స్పర్శ వల్ల కళ్లు తెరచి, రెక్కలు వచ్చే వరకు ఇతర పక్షి పిల్లలతో కలిసి పెరిగాయి. ఎలాంటి స్వార్థం లేకుండా ఐక్యమత్యంతో ఒకే చెట్టు నీడలో జీవించసాగాయి.

- యు. విజయశేఖర రెడ్డి

నేను గీసిన బొమ్మ



కె. ప్రణవ్, 3వ తరగతి,
అరవింద హై స్కూలు,
కుంచనపల్లి,
గుంటూరు జిల్లా.

తేడాలు గుర్తించండి

పిల్లలూ! ఈ చిత్రంలో ఆరు తేడాలు ఉన్నాయి. అవి ఏంటో గుర్తించండి.



పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

రుతుక్రమంపై అనన్య ప్రచారం



పీరియడ్స్ అంటే ఏంటి? ఎందుకు వస్తాయో ఆ తల్లిదండ్రులకు తెలియదు. తెలిసిన టీచర్లు ఆ విషయంపై క్లాసులో మాట్లాడరు. అవగాహన కల్పించాల్సిన వారే ఆ విషయాన్ని దాటవేస్తూ పాఠం ముగిస్తారు. అందరి ముందూ పీరియడ్స్ గురించి మాట్లాడడమంటే అదేదో సిగ్గుపడే విషయంగా భావిస్తారు. ఇటువంటి వాతావరణంలో రుతుక్రమం, పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు నడుం బిగించింది 15 ఏళ్ల అనన్య మాల్దే.

రుతుక్రమం వెనుక ఉన్న శాస్త్రీయత పాఠాల్లో నేర్చుకున్న అనన్య దానిచుట్టూ కమ్మేసిన మూఢనమ్మకాల గురించి తెలిసి ఆశ్చర్యపోయింది. బెంగళూరులో ఉండే అనన్యకు ఓ స్వచ్ఛంద సంస్థ చేసిన సర్వే విషయాలు ఈ బృహత్తర కార్యక్రమానికి బీజం వేసేలా చేశాయి. శానిటరీ ప్యాడ్ల లభ్యత, రుతుక్రమం గురించి సరైన సమాచారం లేకపోవడం, పరిశుభ్రత, నిర్వహణ లోపాల వల్ల దేశంలో ఏటా రెండు కోట్ల 30 లక్షల మంది తన వయసు పిల్లలు బడి మానేస్తున్నారని 2019లో ఆ సంస్థ సర్వేలో తేలింది.

'రుతుక్రమ ఆరోగ్యం అత్యంత ముఖ్యమైన ఆరోగ్యం, సున్నితమైన సమస్య. కానీ దీన్ని బహిరంగంగా చర్చించేందుకు, వివరించేందుకు ఎవరూ ముందుకు రారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో దీని గురించి చాలా తక్కువగా మాట్లాడతారు. నిర్లక్ష్యం చేస్తారు' అన్న విషయాలు అనన్య మనసులో బలంగా నాటుకుపోయాయి. అప్పుడే సాధారణ జీవక్రియల్లో భాగంగా మహిళల్లో వచ్చే రుతుక్రమంపై అవగాహన కల్పించాలని నిర్ణయించుకుంది. తన వయస్సు, అంతకంటే పెద్ద వారిని భాగస్వామ్యులుగా చేసుకుని ఈ సమస్యపై పోరాడాలని సంకల్పించుకుంది.

అప్పుడే బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న 'ఒన్ మిలియన్ ఫర్ ఒన్ బిలియన్' స్వచ్ఛంద సంస్థ చేపట్టిన 'భవిష్యత్తు నాయకులు' ప్రోగ్రామ్ గురించి అనన్యకు తెలిసింది. ఇక ఆలస్యం చేయకుండా అందులో సభ్యురాలై తన లక్ష్యం వైపు అడుగులు వేసింది. సంస్థ ప్రోద్బలంతో 'ప్రగతి' పేరుతో ఓ అవగాహనా కార్యక్రమాన్ని ప్రారంభించింది. సమస్య మూలాలు తెలుసుకునే క్రమంలో రుతుక్రమం చుట్టూ అల్లుకున్న అనేక సమస్యలు ఆమె దృష్టికి వచ్చాయి. దీంతో రుతుక్రమ సమయంలో పాటించవలసిన కనీస పరిశుభ్రతా నియమాలు కూడా తెలియని గ్రామీణ ప్రాంతాల్లోనే తన కార్యాచరణ మొదలుపెట్టింది. స్వయంగా స్కూళ్లకు వెళ్లింది. ఆయా గ్రామాల సర్పంచులతో మాట్లాడింది. అయినా ఏదో వెలితి.. సోషల్‌మీడియా వేదికగా దేశ నలుమూలలకు అవగాహన కార్యక్రమాలు వెళ్లేలా ప్రణాళికలు వేసుకుంది. మొదట గుజరాత్ నుంచి తన పని ప్రారంభించింది. గ్రామీణ ప్రాంతాల్లో సోషల్‌మీడియా అందుబాటులో ఉన్న అతి కొద్ది మంది ద్వారా ప్రారంభమైన ఈ విస్తృత కార్యక్రమానికి మొదట్లోనే అడ్డంకులు ఎదురయ్యాయి. సోషల్ మీడియా వేదికగా ఆ ప్రాంతాల మహిళలు, బాలికలతో మాట్లాడుతున్న ఆమెకు భాష పెద్ద అడ్డంకిగా మారింది. రుతుక్రమ వివరాలు హిందీ, ఇంగ్లీషు భాషల్లో తప్ప ప్రాంతీయ భాషలో లేవు. ఈ సమస్యను అధిగమించేందుకు ప్రాంతీయ భాషలో రుతుక్రమ విషయాలు పొందుపరుస్తూ ఓ అభ్యసనం తయారుచేసింది.

'ప్రగతి' పేరుతో అనన్య ఇప్పటివరకు దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లోని 1,020 మంది బాలికలతో మాట్లాడింది. నిధుల సేకరించి దాదాపు 30 వేల శానిటరీ ప్యాడ్లు ఇచ్చింది. తక్కువ ఆదాయాలు గల కుటుంబాలతో దఫదఫాలుగా సమావేశాలు నిర్వహిస్తోంది. రుతుక్రమంపై అవగాహన కల్పించడమే తన దినచర్యలో భాగంగా చేసుకున్న అనన్య గురించి తెలిసినవారంతా పిట్ట కొంచెం.. కూత ఘనం అంటున్నారు.

అతడొక పక్షి ప్రేమికుడు

మనుషులకు, జంతువులకు దెబ్బతగిలితే చుట్టూ ఉన్న వారు స్పందిస్తారు. వెంటనే అంబులెన్సులు వస్తాయి. డాక్టర్లు వైద్యం అందిస్తారు. మరి పక్షులకు గాయాలైతే?.. చనిపోతే? పట్టించుకునే పరిస్థితి లేదు. ఇదే యువరాజు మెహ్రాను కలిచివేసింది. అందుకే తన సైకిల్‌ని పక్షుల కోసం అంబులెన్సుగా మార్చారు. ప్రతిరోజూ సైకిల్ తొక్కుతూ వీధుల వెంట తిరుగుతారు. కనిపించిన పక్షి కళేబరాలను పూడ్చుతాడు. గాయపడిన వాటికి వైద్యం అందించి రక్షిస్తున్నాడు.

ప్రస్తుతం పెరిగిన రేడియేషన్, పట్టణీకరణ ప్రభావం వల్ల పక్షుల జీవనం కష్టతరమవుతోంది. అడవులు, చెట్లు తరిగిపోవడం వాటి మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. ఈ నేపథ్యంలో పక్షుల సంరక్షణ కోసం ఆలోచించడం మొదలుపెట్టారు పక్షుల ప్రేమికులు. యువరాజు మెహ్రా కూడా ఆ కోవకే చెందుతారు. చత్తీస్‌గఢ్, ఫిరోజ్‌పూర్‌కు చెందిన ఆయనకు పన్నెండేళ్ల క్రితం ఎదురైన అనుభవం తన జీవితం మీద ఎంతో ప్రభావం చూపింది. ఆయన నివాసం ఉన్న ఇంటి దగ్గర్లో కరెంట్‌షాక్ వల్ల రెండు పావురాలు చనిపోయాయి. అక్కడివారు వాటిని చెత్తబుట్టలో పారేశారు. ఆ దృశ్యం అతన్ని కలిచివేసింది. వెంటనే వాటిని బయటకు తీసి, గుంటతీసి పాతిపెట్టాడు. ఇంటికి వచ్చాకా బాగా ఆలోచించాడు. పక్షుల కోసం ఏదైనా చేయాలని నిర్ణయించుకున్నాడు. వాడకుండా మూలన పెట్టిన సైకిల్‌ను బయటకు తీసి బాగుచేయించాడు. ఉదయాన్నే లేచి వీధుల వెంట తిరుగుతూ గాయపడిన పక్షులకు కట్లు కట్టి, ప్రథమ చికిత్స అందించటం మొదలు పెట్టాడు. కోలుకునే దశలో ఉన్నప్పుడు ఇంటికి తీసుకెళ్లి వాటికి ధాన్యం, నీరు అందిస్తూ పెంచుతాడు. పరిస్థితి విషమంగా ఉంటే పశుసంవర్ధక ఆసుపత్రికి తీసుకెళ్లి అవసరమైన చికిత్స చేయిస్తాడు. వీధుల్లో దొరికే పక్షుల కళేబరాలనూ గుర్తించి, జాగ్రత్తగా పూడ్చిపెడతాడు. తరువాత చుట్టూ ఉన్న జనానికి అవగాహన కల్పిస్తాడు.

ఇప్పటి వరకూ 1,150 పక్షులకు చికిత్స అందించి రక్షించాడు. ఇంటర్ చదువుతున్న ఆయన కూతురు, ఆర్కిటెక్చర్‌లో డిప్లొమా చేసిన కొడుకు కూడా అప్పుడప్పుడు సైక్లింగ్‌లో పాల్గొంటారు. తండ్రికి సహాయపడతారు.

మెహ్రాకు ఇప్పుడు 'బర్డ్‌మ్యాన్'గా గుర్తింపు వచ్చింది. ఒక జాతీయ బ్యాంకు అతనికి ఇ-బైక్‌ను అందించి ప్రోత్సహించింది. పర్యావరణాన్ని కాపాడాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ సైకిల్‌పై నినాదాలు కూడా రాశారు. గతంలో సైన్‌బోర్డ్ పెయింటర్‌గా పనిచేసిన మెహ్రా ఇప్పుడు పర్యావరణ పరిరక్షణకై కృషి చేయడం చాలా తృప్తిగా ఉందని చెబుతున్నాడు.

రంగవల్లి

13 చుక్కలు 5 వరుసలు
5 వచ్చేవరకు

బి పుష్ప,
కమ్మవారిపాలెం,
కందుకూరు
మండలం,
నెల్లూరుజిల్లా.

'వీరసింహారెడ్డి' ప్రీ రిలీజ్ ఈవెంట్ వేదిక మార్పు

ప్రజాశక్తి - ఒంగోలు క్రైం

త్వరలో విడుదలవుతున్న బాలకృష్ణ చిత్రం 'వీరసింహారెడ్డి'. దర్శకుడు గోపీచంద్ మలినేని రాయలసీమలో కొన్ని వాస్తవ సంఘటనల నేపథ్యంలో ఈ చిత్రం తెరకెక్కించారు. కాగా ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ జనవరి 6న ఒంగోలులోని ఏబీఎం గ్రౌండ్స్‌లో ఫిక్స్ చేసిన విషయం తెలిసిందే. అయితే తాజాగా ఈవెంట్ వేదిక మారింది. కొన్ని అనివార్య కారణాల వల్ల ఈవెంట్‌ను ప్రత్యామ్నాయ ప్రదేశంలో ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు మేకర్స్‌ను కోరారు. దాంతో ఈవెంట్‌ను ఒంగోలులోని అర్జున్ ఇన్‌ఫ్రా గ్రౌండ్‌కు మార్చారు. ఇదే విషయాన్ని మేకర్స్ ప్రకటిస్తూ స్పెషల్ పోస్టర్ ద్వారా అందరికి తెలియజేశారు. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో శృతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ధునియా విజయ్, వరలక్ష్మి శరత్‌కుమార్, హనీ రోజ్, చంద్రికా రవి, పీ రవిశంకర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

టాప్ 10లో ఎన్టీఆర్

ఆర్‌ఆర్‌ఆర్ సినిమాలోని తన నటనతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కించుకున్నారు ఎన్‌టిఆర్. ఆస్కార్ బరిలో పోటీపడుతున్న ఆర్‌ఆర్‌ఆర్ చిత్రానికి సంబంధించిన అవార్డుల నామినేషన్లను త్వరలో ప్రకటించబోతున్నారు. ఈ నామినేషన్స్‌లో ఎవరు ఉంటారు.. ఏ సినిమాలు ఉంటాయి.. అన్న ఊహాగానాలతో కథనాలు వస్తున్నాయి. 'వెరైటీ' అనే ఓ ప్రముఖ అంతర్జాతీయ మీడియా సంస్థ ఉత్తమ నటులుగా ఎవరు ఆస్కార్ నామినేషన్స్‌లో నిలుస్తారో అంటూ పది మందితో కూడిన ఒక జాబితా సిద్ధం చేసింది. అందులో ఎన్టీఆర్ పేరు కూడా చేర్చింది. 2023 ఆస్కార్ అవార్డుకు పోటీ పడబోతున్న స్టార్స్ అంటూ మెహదీ బజెస్తానీ.. ఆస్టిన్ బట్లర్.. ఏడిన్ డాంబ్రైన్.. కోలిన్ ఫారెల్.. బ్రెండన్ ఫ్రెజర్... హ్యూ జాక్మన్.. బిల్ నైఘీ.. కుపర్ రైఫ్ ఇంకా విల్ స్మిత్ ల పేర్లతో పాటు ఎన్‌టిఆర్ పేరును కూడా ఆ మీడియా సంస్థ పేర్కొంది. దీంతో ఎన్టీఆర్ అభిమానులు ఆనందంలో మునిగితేలుతున్నారు.

'ప్రాజెక్ట్ కే' దీపిక

ప్రభాస్ నటిస్తున్న 'ప్రాజెక్ట్ కే' చిత్రం నుంచి కొత్త సంవత్సరం కానుకగా ఓ స్క్రాచ్ వీడియో విడుదల చేశారు. దీంతో పాటు సినిమాలో పాత్రలకి సంబంధించిన కొన్ని ప్రీ లుక్ పోస్టర్స్‌ని వరుసగా విడుదల చేస్తున్నారు. తాజాగా హీరోయిన్ దీపికా పదుకొనె పుట్టినరోజు సందర్భంగా ఓ ఇంట్రెస్టింగ్ పోస్టర్‌ని విడుదల చేస్తూ ఆమెకి బర్త్ డే విషెష్ చెప్పారు. నాగశ్విన్ తెరకెక్కిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్‌లో అమితాబ్ కూడా నటిస్తున్నారు. వైజయంతి మూవీస్ భారీ బడ్జెట్‌తో ఈ సినిమాని నిర్మిస్తోంది.



కళ్యాణ్ రామ్ కొత్త రూపం

హీరో నందమూరి కళ్యాణ్‌రామ్ న్యూ ఇయర్ సందర్భంగా కొత్త చిత్రం అమిగోస్ టైటిల్ పోస్టర్ లాంచ్ చేసి అందరికీ సర్ ప్రైజ్ ఇచ్చాడు. ఆ తర్వాత మళ్లీ రెండు షేడ్స్ ఉన్న పాత్రలతో కూడిన మరో లుక్ కూడా అందరితో పంచుకున్నాడు. ఈ సారి కూడా సర్‌ప్రైజ్ ఇస్తూ మరో స్టన్నింగ్ లుక్ షేర్ చేసుకున్నాడు. ఈ సారి చేతిలో గన్ పట్టుకుని స్టైలిష్ లుక్‌లో అదరగొట్టేస్తున్నాడు. అమిగోస్ టీజర్ జనవరి 8న లాంచ్ చేయనున్నట్టు తెలిపారు. ఇప్పటివరకు వచ్చిన అప్‌డేట్స్ చూస్తుంటే ఇందులో కళ్యాణ్ రామ్ మూడు షేడ్స్ ఉన్న పాత్రల్లో కనిపించబోతున్నట్టు అర్థమవుతుంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ మూవీ ఫిబ్రవరి 10న అమిగోస్ థియేటర్లలో సందడి చేయనుంది.

'కళ్యాణం కమనీయం' ట్రైలర్ విడుదల

సంతోష్ శోభన్, ప్రియా భవానీ శంకర్ హీరోహీరోయిన్లుగా తెరకెక్కుతున్న చిత్రం 'కళ్యాణం కమనీయం'. యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్‌పై అనిల్ కుమార్ దర్శకత్వంవహిస్తున్న చిత్ర ట్రైలర్‌ను హీరోయిన్ అనుష్కాశెట్టి లాంచ్ చేసింది. ఉద్యోగం లేని భర్త పెళ్లి చేసుకుంటే... భర్తకు ఉద్యోగం లేదని తెలుసుకున్న భార్య.. వారి మధ్య జరిగే వివాదాలు, తర్వాత మలుపులు అన్నీ ఇప్పటి యువతరం ఆలోచనలను స్పష్టం చేస్తున్నాయి. జనవరి 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలకు ముస్తాబవుతోంది. ఇప్పటికే సంతోష్ శోభన్ టీం ప్రమోషన్స్ లో ఫుల్ బిజీగా ఉంది.

భారీ ఛేదనలో తడబడ్డ భారత్

భారత బౌలర్లు రికార్డు నోబాల్స్ • త్రిపాఠి అరంగేట్రం • రెండో టి20లో శ్రీలంక చేతిలో 16పరుగుల తేడాతో ఓటమి

పూణే: భారత బౌలర్ల వైఫల్యం.. తొలి టి20 హీరో శివమ్ మావి 24బంతుల్లో 53పరుగులు సమర్పించుకోవడం.. ఐపిఎల్ స్టార్ బౌలర్ అర్షదీప్ సింగ్ 5నోబాల్స్‌కి తోడు.. స్పీడ్ స్టార్ ఉమ్రన్ మాలిక్ 3వికెట్లు తీసినా 48పరుగులు సమర్పణ.. తొలుత బ్యాటర్లకు అనుకూలిస్తుందని విశ్లేషకుల అంచనాలను పెడచెవినపెట్టి బౌలింగ్ ఎంచుకోవడం.. ఇవన్నీ రెండో టి20లో టీమిండియా ఓటమికి కారణాలు. శ్రీలంక నిర్దేశించిన 207పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో టీమిండియా 190పరుగులు చేసి 16పరుగుల తేడాతో ఓటమిపాలైంది. టాస్ ఓడి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక జట్టు 20 ఓవర్లలో 6వికెట్లు నష్టపోయి 206పరుగుల భారీస్కోర్ చేసింది. ఛేదనలో భాగంగా టీమిండియా ఓ దశలో 57పరుగులకే 5వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని దూరంగా నిలిచినా.. అక్షర్ పటేల్(65; 31బంతుల్లో 3ఫోర్లు, 6 సిక్సర్లు), సూర్యకుమార్ యాదవ్(51; 36బంతుల్లో 3ఫోర్లు, 3సిక్సర్లు) విధ్వంస ఇన్నింగ్ ఆడి ఆశలు రేకెత్తించారు. టీమిండియా లక్ష్యాన్నికి చేరువగా వెళ్తున్న దశలో సూర్యకుమార్ ఔటైనా.. శివమ్ మావి(26; 15బంతుల్లో 2ఫోర్లు, 2 సిక్సర్లు) మెరవడంతో చివరి ఓవర్లో ఉత్కంఠ నెలకొంది. విజయానికి చివరి 6బంతుల్లో 21పరుగులు చేయాల్సిన దశలో టీమిండియా 4పరుగులు మాత్రమే చేసి 2వికెట్లు కోల్పోవడంతో శ్రీలంకకు విజయం ఖాయమైంది. తొలుత శ్రీలంక జట్టు 15ఓవర్లు పూర్తయ్యేసరికి 4వికెట్లు కోల్పోయి 129పరుగులే చేసినా.. చివరి 30బంతుల్లో 78పరుగులు చేయడంతో భారీస్కోర్ చేయగల్గింది. కుశాల్ మెండీస్ (52; 31బంతుల్లో 3ఫోర్లు, 4 సిక్సర్లు), కెప్టెన్ శనక(56; 22బంతుల్లో 2ఫోర్లు, 6 సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరేగారు. మూడో, చివరి టి20 శనివారం జరగనుం డగా... ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ శనకకు లభించింది.

శనక కెప్టెన్సీ ఇన్నింగ్స్..

భారత బౌలర్లను శ్రీలంక కెప్టెన్ దుశంత్ శనక చీల్చి చెండాడు. కేవలం 22బంతుల్లో 2ఫోర్లు, 6 సిక్సర్ల సాయంతో ఏకంగా 56పరుగులు చేశాడు. దీంతో టి20 ఫార్మాట్‌లో భారత్‌పై తక్కువ బంతుల్లో వేగంగా అర్ధసెంచరీని పూర్తిచేసుకున్న ఆటగాళ్లలో మూడో బ్యాటర్‌గా నిలిచాడు. ఈ రికార్డు ఇంతకుముందు కెమెరూన్ గ్రీన్(ఆస్ట్రేలియా-19బంతులు), ఉండగా.. ఆ తర్వాల ఛార్లెస్ (వెస్టిండీస్-20బంతులు) ఉంది. తాజాగా శనక కూడా 20బంతుల్లోనే అర్ధసెంచరీని పూర్తి చేసి ఛార్లెస్ సరసన చేరాడు. అలాగే భారత్‌పై శ్రీలంక తరపున తక్కువ బంతుల్లో అర్ధసెంచరీని కొట్టిన ఆటగానిగా రికార్డు నెలకొల్పాడు. ఇంతకుముందు ఈ రికార్డు సంగక్కర(21బంతులు)ను అధిగమించాడు.

భారత బౌలర్లు రికార్డు నోబాల్స్..

శ్రీలంకతో జరిగిన రెండో టి20లో భారత బౌలర్లు రికార్డు నోబాల్స్ వేశారు. టి20 ఫార్మాట్‌లో భారత బౌలర్లందరూ కలిపి 7నోబాల్స్ వేశారు. అర్షదీప్ ఏకంగా 5నోబాల్స్ వేశాడు. ఈ రికార్డు ఇంతవరకు వెస్టిండీస్ పేర (6నోబాల్స్)గా ఉండేది. 2020లో న్యూజిలాండ్‌పై విండీస్ జట్టు 6నోబాల్స్ వేయగా.. తాజాగా ఆ చెత్త రికార్డును భారత బౌలర్లు అధిగమించి లంకజట్టు భారీస్కోర్‌కు దోహదపడ్డారు. న్యూజిలాండ్‌పై కీమో పాల్ ఒక్కడే 5నోబాల్స్ వేశాడు.

స్కోర్‌బోర్డు..

శ్రీలంక ఇన్నింగ్స్: నిస్సంక (సి)త్రిపాఠి (బి)అక్షర్ 33, కుశాల్ మెండీస్ (ఎల్‌బి)చాహల్ 52, రాజపక్సె (బి)ఉమ్రన్ మాలిక్ 2, అసలంక (సి)శుభ్‌మన్ (బి)ఉమ్రన్ మాలిక్ 37, ధనుంజయ (సి)దీపక్ హుడా (బి)అక్షర్ 3, శనక (నాటౌట్) 56, హసరంగ (బి)ఉమ్రన్ మాలిక్ 0, కురుణరత్నే (నాటౌట్) 11, అదనం 12. (20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి) 206పరుగులు. **వికెట్ల పతనం:** 1/80, 2/83, 3//96, 4/110, 5/138, 6/138 **బౌలింగ్:** హార్దిక్ పాండ్యా 2-0-13-0, అర్షదీప్ 2-0-37-0, శివమ్ మావి 4-0-53-0, అక్షర్ 4-0-24-2, చాహల్ 4-0-30-1, ఉమ్రన్ మాలిక్ 4-0-48-3.

భారత్ ఇన్నింగ్స్: ఇషాన్ కిషన్ (బి)రజిత 2, శుభ్‌మన్ (సి)తీక్షణ (బి)రజిత 5, త్రిపాఠి (సి)కుశాల్ మెండీస్ (బి)మధుశనక 5, సూర్యకుమార్ (సి)హసరంగ (బి)మధుశనక 51, హార్దిక్ (సి)కుశాల్ మెండీస్ (బి)కరుణరత్నే 12, దీపక్ హుడా (సి)ధనుంజయ (బి)హసరంగ 9, అక్షర్ పటేల్ (సి)కరుణరత్నే (బి)శనక 65, శివమ్ మావి (సి)తీక్షణ (బి)శనక 26, ఉమ్రన్ మాలిక (నాటౌట్) 1, అదనం 14. (20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి) 190పరుగులు. **వికెట్ల పతనం:** 1/12, 2/21, 3/21, 4/34, 5/57, 6/148, 7/189, 8/190 **బౌలింగ్:** మధుశనక 4-0-45-2, రజిత 4-0-22-2, కరుణరత్నే 4-0-41-1, హసరంగ 3-0-41-1, తీక్షణ 4-0-33-0, శనక 1-0-4-2.

కరణ్, బుయ్ సెంచరీలు

ఆంధ్ర రెండో ఇన్నింగ్స్ 462 పరుగులు
హైదరాబాద్ లక్ష్యం 400, ప్రస్తుతం 72/2

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విజయనగరంలోని చింతల వలస పివిజి రాజు క్రికెట్ మైదానంలో జరుగుతున్న రంజీట్రోఫీ మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టు పట్టు బిగించింది. ఓవర్‌నైట్ స్కోర్ 3వికెట్ల నష్టానికి 230 పరుగులతో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఆంధ్ర జట్టు 462 పరుగులకు ఆలౌటైంది. తొలి ఇన్నింగ్స్‌లో ఆంధ్ర జట్టు 62పరుగులు వెనుకబడడంతో హైదరాబాద్ ముందు 401పరుగుల లక్ష్యాన్ని ఉంచగల్గింది. కె.కరణ్ సింధ్ 105పరుగులు, రిక్కీ బుయ్ 116 పరుగులు సెంచరీలతో కదం తొక్కారు. భారీ లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన హైదరాబాద్ జట్టు మూడో రోజు ఆట ముగిసే సమయానికి 2 వికెట్లు కోల్పోయి 75 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆంధ్రజట్టు 135 పరుగులు, హైదరాబాద్ 197 పరుగులు చేసిన విషయం తెలిసిందే.

డబుల్ సెంచరీకి చేరువలో ఖవాజా

సిడ్నీ: దక్షిణాఫ్రికాతో జరుగుతున్న మూడో టెస్ట్‌లో ఆస్ట్రేలియా ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా(195పరుగులు) డబుల్ సెంచరీకి చేరువలో నిలిచాడు. మిడిలార్డర్ బ్యాటర్ స్టీవ్ స్మిత్(104) కెరీర్‌లో 30వ సెంచరీని పూర్తి చేసుకోగా.. హెడ్(70) అర్ధసెంచరీలతో కదం తొక్కాడు. దీంతో ఆస్ట్రేలియా జట్టు రెండోరోజు ఆట ముగిసే సమయానికి 4వికెట్ల నష్టానికి 475పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది.

పాకిస్తాన్ లక్ష్యం 319పరుగులు

కరాచీ: న్యూజిలాండ్ జట్టు పాకిస్తాన్ ముందు 319పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. పాక్ జట్టు తొలి ఇన్నింగ్స్‌ను 408పరుగులకు పరిమితం చేసిన న్యూజిలాండ్ జట్టు నాల్గోరోజు రెండో ఇన్నింగ్స్‌ను 277పరుగుల వద్ద డిక్లేర్డ్ చేసింది. ఓపెనర్ లాథమ్(62), బ్లండెల్(74), బ్రాస్‌వెల్(74నాటౌట్) అర్ధసెంచరీలతో రాణించారు. దీంతో తొలి ఇన్నింగ్స్ ఆధిక్యత 41పరుగులతో కలిపి పాకిస్తాన్ ముందు 319లక్ష్యాన్ని ఉంచింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన పాకిస్తాన్ జట్టు గురువారం నాల్గోరోజు ఆట ముగిసే సమయానికి పరుగులేమీ చేయకుండా 2 వికెట్లు కోల్పోయింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68